




రహస్య గుహల్లో పాండవుల గుట్ట ఒకటి

నవతెలంగాణ-భూపాలపల్లి

వరంగల్ జిల్లాలోని వేయి స్తంభాల గుడి, వరంగల్ కోట, గొలుసుకట్టు చెరువులే కాకుండా రహస్య గుహలు కూడా ఉన్నాయి. భూపాలపల్లి జిల్లాలో పురావస్తు శాఖ వారు ఆలస్యంగా గుర్తించిన పాండవుల గుట్ట పర్యాటకులను ఆకర్షిస్తోంది. ఈ గుట్టలు ఒక దాని మీద ఒకటి పేర్చినట్టు ఉండడం విశేషం. ఇందులో ఎదురు పాండవులు,



తుపాకుల గుండు, యానాదుల గుహ, ముంగీస బండ, పోతురాజు చెలిమె, గొంతెమ్మ గుహ, పంచపాండవులు, మేకలబండ ప్రముఖమైనవి. ఇక్కడి గుహల్లో ప్రాచీన కాలం నాటి చిత్రాలు ఉన్నాయి. తెలంగాణ లోని రాతి చిత్రాల్లో ఇవి ప్రాచీనమైనవి. ఒక మ్యూజి యంలా వివిధ కాలాలకు సంబంధించిన చిత్రాలు ఒకే చోట ఉండడం సందర్శకులను మంత్ర ముగ్ధుల్ని చేస్తోంది. వీటిలో చేపలు, జింకలు, తాబేలు, పాము, చిలుక, నెమలి.. ఇలా రకరకాల జంతువుల చిత్రాలతో పాటు మనుషుల బొమ్మలు ఉండడం విశేషం. ఇక్కడి శిలాతోరణం ప్రకృతి వింతలో ఒకటిగా చెప్పొచ్చు. ఈ పాండవుల గుట్ట వరంగల్ నగరానికి 55కిలోమీటర్ల దూరంలో ఉంది. రేగొండ మండలం రావులపల్లెకు సమీపంలో ఈ ప్రాంతం ఉంది. హైదరాబాద్ నుంచి వరంగల్‌కు బస్‌లో వెళ్లి, అక్కడి నుంచి ఏదైనా వాహనంలో వెళితే ఈ అద్భుత పాండవుల గుట్టను తిలకించొచ్చు.











భూపాలపల్లి ప్రగతికి భారీగా నిధులు

అభివృద్ధికి రూ.1000 కోట్లకు పైగా నిధులు.. కేసీఆర్, కేటీఆర్ సహకారంతో ముందుకు..
సింగరేణి కార్మికులకు రూ. 200 కోట్లతో కొత్త క్వార్టర్లు
భూపాలపల్లి పట్టణంలో నాలుగు లైన్ల రోడ్లు.. సెంట్రల్ లైటింగ్ సిస్టం ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు..
. నవ తెలంగాణ' తో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా సేవ కార్యక్రమాలు.....

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజాసేవే ప్రధాన లక్ష్యమని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో భూపాలపల్లి దూసుకుపోతోందని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రత్యేక గౌరవ వల్ల భారీగా నిధులు మంజూరయ్యాయని వివరించారు. జిల్లా అభివృద్ధికి అధికారులు బాగా కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజ్‌తోపాటు నాలుగు లైన్ల రోడ్డు, వంద పడకల ఆసుపత్రి లో మౌలిక వసతులు, మెరుగైన విద్యకు ప్రత్యేక నిధులు మంజూరయ్యాయని, అదేవిధంగా, మూడోస్ నిరుద్యోగ యువతి, యువకులకు జీఎంఆర్ఎం ట్రస్టు ద్వారా ఉచిత శిక్షణ అంది స్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భూపాలపల్లి అభివృద్ధిని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నవతెలంగాణకు ప్రత్యేకంగా వివరించారు.

జిల్లాలో ప్రధాన రహదారుల్లో సెంట్రల్ లైటింగ్, ఇంక్షన్లలో హైమాస్ట్ లైట్లు, వీధుల్లో ఎల్ ఈడీ లైట్లను ఏర్పాటు చేశాం. మండల కేంద్రాల్లో రోడ్లు, పనులను పూర్తి చేశాం. హరితహారంలో 4 లక్షల మొక్కలు నాటించాం. రామా పూర్తి చేయించాం. 203 గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, సెగ్రిగేషన్ షెడ్స్,185 వంపింగ్ యార్డుల నిర్మాణాలు పూర్తి అయ్యాయి. అదేవిధంగా గుడుంబా రహితంగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. పునరావాస పథకం కింద తయారీదారులకు రూ.3 కోట్లు 38 లక్షలు నగరు అందించాం. నీతి ఆయోగ్ సహకారంతో విద్యా వైద్యం, పౌష్టికాహారం, మౌళిక వసతులు కల్పన, నైపుణ్య శిక్షణ, వ్యవసాయం, దాని అనుబంధ రంగాల అభివృద్ధి చర్యలు తీసుకున్నాం. గణప సముద్రం, బీమ్ ఘన్పూర్ చెరువులను పూర్తి కోట్లతో రహదారులు, వంతెనలు, భవన నిర్మాణాలు చేపట్టాం. చేనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. 38 రైతు వేదికలు, 616 కల్లాల నిర్మాణాలు పూర్తి చేయించాం. పట్టణ అభివృద్ధి కోసం రూ. 52.46 కోట్లు వెచ్చించాలి. ఉర్యూమర్.. షాదీఖానా నిర్మాణానికి రూ. 70 లక్షలు, 10 చర్చీల ప్రహారీ నిర్మాణాలకు రూ.80 లక్షలు మంజూరు అయ్యాయి. నియోజకవర్గంలో రూ. 281 కోట్లతో 80 అదనపు ట్రాన్స్ ఫార్మర్లకు మంజూరయ్యాయి. విద్యుత్ సమస్య లేదు. బస్ డిపో నిర్మాణంతో పాటు, పాలిటెక్నిక్, డిగ్రీ, జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయించాం. గత ఏడాది రైతు బంధు పథకం కింద రైతాంగానికి రూ. 111.08 కోట ఆర్థిక సాయం అందించాం. రైతు బీమా ద్వారా వాధిత కుటుంబాలకు రూ. 28.30 కోట్ల పరిహారం ఇప్పించాం. కళ్యాణ లక్ష్మి పథకం కింద జిల్లాలోని 7874. మంది లబ్దిదారులకు రూ. 64 కోట్లు 53 లక్షలు, షాదీ ముబారక్ పథకం కింద 335 మందికి రూ.2 కోట్ల 66 లక్షలు అందించాం. 29,779 మంది గర్భిణులకు కేసీఆర్ కిట్టితో పాటు, రూ. 5 కోటు 50లక్షల నగదును అందజేశాం. భూపంపిణీ కార్యక్రమం కింద 133 ఎస్సీ లబ్దిదారులకు రూ.18.90 కోట్లు విలువైన 387 ఎకరాల భూమిని పంపిణీ చేశాం. అసరా పథకంలో 51766 మంది వృద్ధులు, వితంతువులు, నేత, గీత, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు పింఛన్ అందుకుంటున్నారు. అర్హులైన లబ్దిదారులకు త్వరలోనే డబుల్ బెడ్రూమ్ ఇండ్లను పంపిణీ చేయనున్నాం. రూ. 10:15 కోట్లతో చేపలు పట్టు పరికరాలు, విక్రయ వాహనాలు ను మత్య కారులకు అందజేశాం. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ, పథకాల వల్ల ప్రగతి కాంతులు విరబూస్తున్నాయి" అని అన్నారు. ముఖ్యంగా పల్లె, పట్టణ ప్రగతితో బడేండ్లలోనే గ్రామాల రూపురేఖలు మారిపోయాయని గండ్ర వెంకటరమణారెడ్డి వివరించారు.



వైద్య రంగానికి అధిక

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్మించిన పండ పడకల దవాఖానలో కార్పొ రేట్ స్థాయి వైద్యం అందుతున్నది. ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ఎనిమిది నెలల్లో 807 ప్రసవాలు జరిగాయి. పుట్టిన పిల్లల కోసం ఫొటో థెరపీ యంత్రాలు, అత్యా మనిక ఐసీయూ యూనిట్ ఉంది. రూ.1.25 కోట్లతో నిర్మిస్తున్న కొత్త డయాగ్న స్టిక్ హబ్ త్వరలో పూర్తి కానుంది. రూ.16.60 లక్షలతో ఆర్ ఎన్ ఆర్ ల్యాబొరేట 5 రూ.54 లక్షలతో 20 పడకల పిల్లలు ప్రత్యేక సంరక్షణ విభాగం. రూ.3.65 లక్షలతో ఎస్పీడ్ క్లినిక్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయి.

సెంట్రల్ వెలుగులు....

భూపాలపల్లి పట్టణం రాత్రి వేళలో మిరుమిట్లు గొలిపే కాంతులతో వెలిగి పోనున్నది. ఇందుకోసం జిల్లాకేంద్రం నుంచి వెల్సూర్ వరకు రూ.75 కోట్లతో నాలుగు ద్రైవ రహదారితో పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు కానున్నది. అలాగే గణేశా చౌక్ రాజీవ్ విగ్రహం నుంచి సెగ్గంపల్లి వరకు రూ. 10 కోట్లతో డబుల్ రోడ్డు, జీఎం: చ లైటింగ్ సిస్టం అందుబాదులో కి అన్నిన్నది. "వీరి రక్కుతరుల కోసం సైతం ఓసీపీ-2 రోడ్డు సెంట్ర షెడ్లు అందుబాటులోకి రానున్నాయి.జిల్లాను అభివృద్ధి పరిచి నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచాం. జిల్లాలో రూ.412 ఇండోర్ స్టేడియం ఓపెన్ జిమ్‌లు, జిల్లా కేంద్రంలో ఉన్న సింగరేణికి చెందిన అంబేద్కర్ స్టేడియం, ఆచార్య ఆదుకుకర్ స్వారక పార్కు, ఎకో పారు. రూ.4.5 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం కానున్నాయి. వాటికి ప్రక్రియ దాదాపు పూర్తయిందని గండ్ర తెలిపారు.

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి...

సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కషి చేస్తున్నట్లు గండ్ర తెలిపారు. 1,175 మంది సింగరేణి కార్షికులకు పైసా ఖర్చు లేకుండా నివాసం ఉంటున్న భూములను ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చింది. అలాగే రూ.185 కోట్లతో అదనంగా మరో వెయ్యి క్వార్టర్సు నిర్మిస్తున్నాయి.

ఆయిల్ పామ్ సాగు లక్ష్యం...

రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి విశేష కషి చేస్తుందని, ఆయిల్ పామ్, సాగు ఎంతో లాభదాయకం గండ్ర అన్నారు. జిల్లాలో 20022-23 సంవత్సరానికి 6015 ఎకరాల్లో 3 లక్షల 96 వేల 900 మొక్కలు పెంచుట లక్ష్యం కాగా, ఇప్పటి వరకు దాదాపు 298 రైతులకు సంబందించిన 963 ఎకరాలలో మొక్కలు నాటడం జరిగింది. 453 ఎకరాలలో డ్రస్ జరిగేషన్ సిస్టం ఏర్పాటు చేశాం.

జీఎంఆర్ఎం ట్రస్ట్ సేవలతో సంతృప్తి....

నీరు పేద కుటుంబాలకు ప్రత్యేక్షంగా, పరోక్షంగా సేవలందించడం, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ఏర్పాటు చేసిన జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా ఎందరి కో సేవలందించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వ్యక్తంచేశారు. జింజర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా డైవింగ్ శిక్షణ పొందిన 500 మంది నిరుద్యోగ యువతకు సర్టిఫికెట్లు అందించడం జరిగిం రన్నారు. సీఎం కేసీఆర్ ఉద్యోగ ప్రకటన చేసిన క్రమంలో నియోజకవర్గ పరిధి లోని దాదాపు 1200 మంది విద్యార్థులకు ఉచితంగా ట్రస్ట్ ద్వారా బీట్, గ్రూప్స్, ఎస్సై కానిస్టేబుల్ ఇలా శిక్షణ తరగతులను ఏర్పాయి చేయడం జరిగిందన్నారు. ట్రస్ట్ ద్వారా విద్యను అభ్యసించిన నిరుద్యోగుల్లో 60శాతం ఉత్తీర్ణతతో విద్యార్థులు స్వీడం పట్ల చాలా సంతోషం కలిగిందన్నారు. జీఎంఆర్ ఎం ప్రస్తు జకవర్గ ప్రజలకు ఆపద్బాంధవునిగా 108 వాహనాన్ని భూపాలపల్లి మున్సిపాలి టీ పరిధికి వైకుంఠ రథాన్ని అందించడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని, ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో భూపాలపల్లి ఊహకందని రీతిలో అభివృద్ధి జరుగుతుందని అన్నా రు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధికి పాటుపడతానని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి తెలిపారు.

కోట్ల రూపాలయల నిధులు నీళ్ల పాలు

నాణ్యత నవ్వుల పాలు..

నాసిరకమైన పనులు.. ముక్కలైన చెక్ డ్యామ్‌లు









నవతెలంగాణ-మల్హర్ రావు

వరద పోటెత్తుతుంటే వర్షాల నీటిని ఒడిసిపెట్టె అనకట్టలు ఎక్కడికక్కడ ధ్వంసమై వరదల్లో ముక్కలు ముక్కలై కొట్టుకుపోతున్నాయి. భారీ వర్షాల ప్రభావంతో వాగులు, ఏల్ఎండి గేట్ల ఎత్తివేతతో నీటి ప్రవాహం పెరిగి మానేరుపై కోట్ల రూపాయలతో నిర్మాణం చేపట్టిన చెక్ డ్యామ్ లు ధ్వంసం మవుతున్నాయి. కారణం గుత్తేదారులు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో నాణ్యత నవ్వుల పాలై కోట్ల రూపాయల ప్రజాసొమ్ము నీళ్ల పాలవుతోంది. భూపాలపల్లి, పెద్దపల్లి జిల్లాల సరిహద్దుల్లో మానేరుపై నిర్మాణం చేపట్టిన చెక్ డ్యామ్‌లు వరద తాకిడికి ఇప్పటికే రెండు సార్లు ముక్కలయ్యాయి.

మల్హార్‌రావు మండలంలోని మల్లారం మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యామ్ మొదటిసారి రూ.8 కోట్ల పైనే ఖర్చు చేసి నిర్మాణం చేపట్టారు. తేలికపాటి వరదల్లో చెక్ డ్యామ్ తోపాటు ప్రక్కనున్న పొలాలు సైతం కోతకు గురైయ్యాయి. రెండవ సారి రూ.16.62 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వరదలకు మళ్ళీ చెక్ డ్యామ్ నాలుగు ముక్కలైన పరిస్థితి. అలాగే తాడిచెర్ల ఖమ్మంపల్లి మానేరుపై రూ.14.31 కోట్లతో, సోమన్ పల్లి, పివి నగర్ మానేరుపై నిర్మాణం చేపట్టిన చెక్ డ్యామ్ రూ.13.40 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టారు. భారీ వర్షాలతో చెక్ డ్యామ్‌లు ముక్కలుముక్కల య్యాయి.

అధికారుల పర్యవేక్షణ... పనుల్లో క్వాలిటీ లేదు..

చెక్ డ్యామ్‌లు తరచూ వరదల్లో కొట్టుకపోవడం పరిపాటిగా మారింది. చెక్ డ్యామ్ నిర్మాణ పనులపై సంబంధించిన ఇరిగేషన్ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో గుత్తేదారులు పనుల్లో క్వాలిటీ లేకనే తరచూ వరదల్లో కొట్టుకుపోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. మానేరుపై 500 మీటర్ల పొడవుతో నిర్మాణం చేయనున్న చెక్ డ్యామ్ ల పనుల్లో సైడ్ వాల్స్ అడుగు భాగంలో గుత్తేదార్లు బైండింగ్ మట్టి పోయకపోవడంతో, చెక్ డ్యామ్‌లకు ఇరువైపులా కరకట్టలు కట్టకపోవడంతో పొలాలు కోతకు గురైయ్యాయని రైతులు వాపోతున్నారు.

శాశ్వత పరిష్కారమేది

ఆయకట్టల నిర్మాణంలో భాగంగా ముందుగా వాగులో గట్టితనం వచ్చేవరకు ఇసుకను పూర్తిగా తోడి బెడ్ నిర్మిం చాల్సి ఉంటుంది .ఇందుకు భిన్నంగా ఇసుకపై పునాది వేయ డంతో చెక్ డ్యామ్ కింద నీటిని ఎత్తిపోసేందుకు నిర్మించిన అప్రాన్‌లు రిటైనింగ్ వాళ్స్, అబార్ట్ మేంట్ భాగాలు వరద ఉధతికి దెబ్బతింటున్నాయి.వరద ఉధతిని అంచనా వేసేం దుకు ప్రత్యేక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో లేకపోయింది. ఇసుక మేటలు పూర్తిగా తొలగించకుండానే చెక్ డ్యామ్ నిర్మాణం చేపట్టడంతో దెబ్బతింటున్నాయని పరి వాహక ప్రాంత రైతులు చెబుతున్నారు. అధికారులు మాత్రం వచ్చి క్షేత్రస్థాయిలో వచ్చి పరిశీలించి వెళుతున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని ఆరోపిస్తున్నారు.

అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే 'గండ్ర'



నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్-భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అందరికి సుపరిచితమే. నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమంలో ముందజలో ఉందంటే అది గండ్ర కృషి అని చెప్పక తప్పదు. నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తుండడం కలిసొచ్చే అంశం. ప్రజల్లోనూ ఎమ్మెల్యే గండ్ర అంటే సేవా తత్పురుడుగా పేరుంది. ఎప్పటికప్పుడు ప్రతిపక్ష పార్టీల కుట్రలు కుతంత్రాలను ఎదుర్కొంటూ అభివృద్దే లక్ష్యంగా దూసుకు పోతున్నాడు. గండ్ర వెంకటరమణారెడ్డి 1989లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. యూత్ కాంగ్రెస్ లో చేరి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకమయ్యారు. 1992లో జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యవర్గ సభ్యులుగా, 1996లో జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1996లో జిల్లా కాంగ్రెస్ కమిటీ కోశాధి కారిగా, 1997లో జిలా పెట్రోలియం డీలర్ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నిక, అదే ఏడాది రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకమయ్యారు. 2001 అక్టోబర్ నుంచి 2013 డిసెంబర్ వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా సేవలు అందించారు. 2007 నుంచి 2009 వరకు రెండేళ్ల పాటు ఎమ్మెల్సీగా సేవలందించారు. 2009 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి భూపాలపల్లి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. 2012లో ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో చీఫ్‌విప్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2014లో భూపాలపల్లి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి సిరికొండ మధుసూదనాచారి చేతిలో ఓటమి పాలయ్యారు. 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా భూపాలపల్లి నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్యేగా కొనసాగుతూ అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ జయశంకర్-భూపాలపల్లి జిల్లా అభివృద్ధి ప్రధాతగా ప్రఖ్యాతిపొందడం విశేషం.

గండ్ర వెంకటరమణారెడ్డి బయోడేటా

పేరు : గండ్ర వెంకటరమణారెడ్డి (ఎమ్మెల్యే, భూపాలపల్లి నియోజకవర్గం)

పుట్టిన తేదీ :05-05-1966

విద్యార్హత : పాలిటెక్నిక్ డిప్లొమా(ఎల్సీఈ)

తల్లిదండ్రులు : గండ్ర సుశీల- మోహన్ రెడ్డి

సతీమణి : గండ్ర జ్యోతి, జెడ్పీ చైర్‌పర్సన్(వరంగల్), భూపాలపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు

సంతానం: కుమారుడు గౌతమ్‌రెడ్డి, కుమార్తె, ప్రియాంకరెడ్డి

స్ఫూర్తి ప్రధాత : తండ్రి కీర్తి శేషులు గండ్ర మోహన్ రెడ్డి

ఇష్టమైన క్రీడ : బ్యాడ్మింటన్, స్విమ్మింగ్

ఇష్టమైన వంటకం : శాఖాహారం, చిట్టిగారెలు, ఆకు కూరలు





ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో కొయ్యూర్ గ్రామంలోని విశ్వదీప్తి, పెద్దతూండ్ల గ్రామంలోని బ్రిలియంట్, తాడిచెర్లలోని వాగ్దేవి ప్రయివేటు పాఠశాలల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారులు గోపిక, కృష్ణ వేశ ధారణలో సందడి చేశారు. పాఠశాల లో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్స్ ఎంకె సుదర్శన్, వాలా శశిధర్‌రావు, రాగం కుమార్, సిబ్బంది, చిన్నారులు పాల్గొన్నారు.



నిరంతరం పనులు ఉండేలా శిక్షణ..

వంద రోజులు పూర్తి చేసిన వారికి భరోసా

ఆసక్తి ఉన్న ఉపాధి రంగాల్లో శిక్షణకు కసరత్తు

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ ఉపాధిహామీ పథకంలో జాబుకార్డు ఉన్న కూలీలు ఇప్పటివరకు మట్టి పనులే చెసేవారు. అదికూడా వందరోజులు దాటితే లభించేది కాదు.అయితే వీరికి నిరంతరం పనులు ఉండేలా స్వయం ఉపాధి రంగాలపై శిక్షణ ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలని కేంద్రము ఆదేశాలు జారిచేసినట్లుగా తెలుస్తోంది.దీంతో అధికారులు కసరత్తు ప్రారంభించారు.ఆసక్తి ఉన్నవారి వివరాలను సేకరిస్తున్నారు.విడతల వారిగా ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్య శిక్షణ ఇచ్చి నిరంతరం ఉపాది లభించేలా చర్యలు చేపట్టనున్నారు.



పని లేకపోతే ఖాళీగానే....

మండలంలో మొత్తం 10,567 కూలీలు ఉన్నారు.ఇందులో 2018-19 నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు వంద రోజులు పూర్తి చేసుకున్న కూలీల సంఖ్య 50 కుటుంబాలు ఉంటాయని అధికారుల అంచనా.వీరందరూ వ్యవసాయ సీజన్లో కూలి పనులు చేస్తూ వేసవిలో ప్రభుత్వం సూచించిన పనులకు పరిమితం అవుతారు.అదిలేకపోతే ఖాళీగా ఉండాలసిందే.గ్రామీణ ప్రాంతాల్లో ఎలక్ట్రషన్,ప్లంబర్,మెస్త్రి,కంప్యూటర్,అప్పడాలు తయారీ, అల్లికలు,మొక్కల పెంపకం,పచ్చళ్ళు,పొడుల తయారీ ఇతర రంగాల్లో మెకానిక్ కొంతమంది ఆయా వృత్తులకు డిమాండ్ పెరిగిన నేపత్యాన ఉపాది కూలీలకు శిక్షణ ఇప్పిస్తే మెరుగైన ఉపాది పొందుతారని ప్రభుత్వం భావిస్తోంది.

మండలానికి 50 నుంచి 100 మంది....

ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలం నుంచి 50 నుంచి 100 మందికి తొలి విడత శిక్షణ కోసం ఆసక్తి గల ఉపాధి కూలీలను ఎంపిక చేస్తున్నారు.వంద రోజులు పూర్తి చేసిన కూలీల్లో కనీస విద్యార్హతలు ఉన్నవారిని సర్వేలు చేస్తున్నారు.తొలి విడతలో వారు ఎంచుకున్న రంగంలో శిక్షణ ఇప్పించి రుణసాయం అంధించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లుగా సమాచారం.


ప్రమాదంలో బొగ్గులవాగు బ్రిడ్జి ?

పట్టించుకోని ఆర్అండ్బి అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని నాగులమ్మ సమీపంలో ఉన్న బొగ్గులవాగు బ్రిడ్జి, కొయ్యుర్ గ్రామపరిధిలో ఉన్న రోడ్డం టోల్‌వెల్ కల్వర్టులు ప్రమాదకరంగా మారాయి. మంథని టు కాటారం వైపు ప్రధాన రహదారిపై నిత్యము వేలాది వాహనాలు,లక్షల్లో ప్రయా ణికులు వెల్లుతుంటారు. బ్రిడ్జి,కల్వర్టు ప్రమాదకరంగా మారడంతో ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. కల్వర్టుపై సిసి రోడ్డు పూర్తిగా కుంగిపోయి, పగుళ్ల ఏర్పడి భారీగా గంతలైయ్యాయి.అలాగే బొగ్గులవాగుపై ఉన్న బ్రిడ్జిని గతంలో లారీలు ఢీకొట్టడంతో సైడ్ వాల్ ఒకవైపు సగానికికంటే ఎక్కువ కూలిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో ప్రయాణించే ప్రయాణికులు ఏమాత్రం ఏమరుపాటుగా ప్రయాణించిన భారీగా ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే బ్రిడ్జి వద్ద వారానికోక ప్రమాదం జరగడం పరిపాటిగా మారింది. బ్రిడ్జి, కల్వర్టులు ప్రమాదకరంగా మారడంతో ప్రయాణికులు ఎప్పుడు ఏం జరుగుతుందోని భయాందోళనకు గురవుతున్నారు. కల్వర్టు,బ్రడ్జి ప్రమాదకరంగా ఉన్నాయని మరమ్మతులు చేయించాలని స్థానిక ప్రజలు ఆర్అండ్బి అధికారులు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించికోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన ఉన్నతాధికారులు పట్టించుకోని బ్రిడ్జీ, కల్వర్టులకు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.




సైబర్ జాగృతి దివస్ కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్



సైబర్ జాగృతి దివస్ లో భాగంగా బుధవారం మహాదేవపూర్ ఉమ్మడి మండలంలోని పలిమెల మండలం పంకెన గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలిక విధ్యాలయంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలిమెల ఎస్సై తమాషా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సైబర్ నేరాలపైన అవగాహన కల్పించారు. అతను విద్యార్థిలో గురుకులం లో చదువుకున్న రోజులని తలుచుకొని అప్పటి జ్ఞాపకాలని వారితో పంచుకున్నారు. అలాగే విద్యార్థి దశ నుండే ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని లక్ష్య సాధన కోసం ప్రణాళిక బద్దంగా కష్టపడి చదువుకోవాలని సూచించారు. మహిళల రక్షణ గురించి వారిపైన జరిగే నేరాల గురించి, షీ టీమ్ ప్రాముఖ్యత గురించి వివరించారు. విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్, తదితరులు పాల్గొన్నారు.



రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యంగా...

కదం తొక్కిన మహాదేవపూర్ మండల ప్రజలు



నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ రెవెన్యూ డివిజన్ సాధన సమితి గత 7 రోజులుగా మహదేపూర్ పాత తాలూకాను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు కోసం, కాటారం మండలం రెవెన్యూ డివిజన్ ప్రకటనపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ స్థానిక తాసిల్దార్‌తోపాటు జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. మండలానికి చెందిన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో, ఇతర కుల సంఘాలు సైతం మహాదేవపూర్ రెవెన్యూ డివిజన్ కోసం వినతి పత్రాలు అందించారు. రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష మొదటి మండలానికి చెందిన కుల సంఘాల అధ్యక్షులు గడ్డం స్వామి, రాజమౌళి, వెంకటయ్య, చేకుర్తి శంకరయ్య రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఇదే క్రమంలో మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు, సమీప గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద మొత్తంలో రిలే నిరాహార దీక్ష ప్రదేశానికి చేరుకొని సంఘీభావం తెలిపారు. దీక్షలో పాల్గొన్న కుల సంఘాలకు మద్దతుగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహదేవపూర్ మండలం రెవెన్యూ డివిజన్‌గా సాధించుకోవడంలో వెనుకడుగు వేసేదే లేదని వారు తేల్చి చెబుతున్నారు. దీక్షలో పాల్గొన్న ప్రజలను చూస్తే వారి ఆగ్రహ జ్వాలలు మండలానికి జరిగిన అన్యాయంపై కండ్లల్లో నీరు వచ్చేలా తమ మండలం తమకి కావాలని నినాదాలు చేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఈ సందర్భంగా పలు గ్రామాల ప్రజలు తాము కూడా నిరాహార దీక్షలో పాల్గొంటామని అలాగే తమ గ్రామాల్లో సైతం నిరసన కార్యక్రమాలు చేస్తూ తహసిల్దార్‌కు వినతి పత్రం అందిస్తామని తెలపడం విశేషం.

రెవెన్యూ డివిజన్‌తోపాటు కాళేశ్వరం మండలంగా ఏర్పాటు చేయాలి

70సంవత్సరాలుగా మాహాదేవపూర్‌పూర్ తాలూకాగా ఉండి పరిసర 5 మండలాలకు సదుపాయంగా ఉంది. అనేక ప్రభుత్వ కార్యాలయాలతో కూడిన మహదేవపూర్ పాత తాలూకా రెవెన్యూ డివిజన్ ప్రకటించకుండా పక్క మండలాన్ని రెవెన్యూ డివిజన్ ప్రకటించడంపై మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పక్షాన అభ్యంతరం తెలిపారు. మహదేవపూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నేతకారి రాజబాబు డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. ఇప్పటికే మహదేవపూర్ మండలానికి ప్రభుత్వం అన్యాయం చేసిందని, అనేక ప్రకృతి వనరులను దోచుకెళ్ళి ఖజానాను నింపుకుందని ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయల్లో నిధులు అందించిన మహదేవపూర్ మండలం ను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించకపోవడం విడ్డూరం.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల వైఖరి స్పష్టం చేయాలి : మండల సాధన సమితి



రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న కుల సంఘాలు, మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, ఎస్సీ సెల్ అధ్యక్షులు, పలు గ్రామాల ప్రజలకు సాధన సమితి కన్వీనర్ వెంకటేశ్వర్లు కోఆర్డినేటర్ మహేష్, సాధన సమితి క్రియశీలక సభ్యుడు మిన్ను భాయ్ కృతజ్ఞతలు తెలిపారు. మండలానికి సంబంధించిన కుల సంఘాలు అలాగే పార్టీ ప్రజా ప్రతినిధులు రెవెన్యూ డివిజన్ సాధన అయ్యే వరకు మద్దతు తెలపాలని కోరారు. అందరి సహాయ సహకారాలతో రెవెన్యూ డివిజన్ సాధించుకునే వరకు పోరాటం ఆగదని చెబుతున్నారు. ముందస్తు జరగబోయే పరిణామాలకు మండలంలోని ప్రధాన పార్టీలు తమ వైఖరిని తెలపాలని, మండల అభివృద్ధి కావాలా లేక వారి నాయకులు కావాలా అనేది పార్టీలు నిర్ణయించుకోవాలని తేల్చి చెబుతున్నారు.



కుల సంఘాలతో రిలే నిరాహార దీక్ష

మహాదేవపూర్ రెవెన్యూ డివిజన్ సాధన కోసం మండల ప్రజలతో పాటు ప్రత్యేకంగా పలు కుల సంఘాలు మాత్రం వెనుకడుగు వేయకుండా క్రియాశీలక పాత్రను పోషిస్తున్నాయి. గత 8 రోజుల నుండి ప్రత్యేకంగా కొన్ని కుల సంఘాల నాయకులు అలాగే సంఘాలకు చెందిన యువకుల కృషి కీలకంగా ఉంది. రజక సంఘం అధ్యక్షుడు వెంకన్న, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు గడ్డం స్వామి, యాదవ సంఘం అధ్యక్షుడు బాపు, నాయక పోడు సంఘం నాయకులు రాములు, ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు సురేష్, రవితేజ ,ధర్మయ్య, మేరా సంఘం నాయకులు నారాయణమూర్తి, యాదవ సంఘం నాయకులు కన్నెబోయిన ఐలయ్య, కొమురయ్య, తోపాటు మోతే సాంబయ్య తోపాటు ఆయా కుల సంఘాలకు చెందిన యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మొదటి రోజు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న కుల సంఘాల నాయకులు అలాగే సంఘాల పెద్దలు యువకులు రెవెన్యూ డివిజన్ సాధన కొరకు చురుకుగా పాల్గొంటున్నారు. కులవత్తిని నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న ఈ కుల సంఘాలు మండల ప్రజల శ్రేయస్సు కోసం నడుము బిగించడం చాకలి ఐలమ్మ దొడ్డి కొమరయ్య లాంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని తలపిస్తోంది. మండలంలోని ఇతర కుల సంఘాలు సైతం ఆయా కులాల వీరులను తలుచుకుంటూ నాడు వారు చేసిన బలిదానాలను ఒక పోరాట స్ఫూర్తితో నేడు దానికి నిదర్శనంగా రెవెన్యూ డివిజన్ సాధించుకొనడంలో కూడా వారు ప్రథమ పాత్ర పోషించే ప్రయత్నంలో ఉన్నారు.

దీక్షలకు సంపూర్ణ మద్దతు



మండల కేంద్రంలో సాధన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి రిలే నిరాహార దీక్ష లకు సంపూర్ణ మద్దతు లభిస్తోంది. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, అన్నారం ఎంపీటీసీ దుర్గయ్య సంపూర్ణ మద్దతు ప్రకటించారు. డెబ్బై సంవత్సరాల క్రితం ఐదు మండలాల సమతుల్యతతో సమితిగా ఏర్పాటు చేసి ఒక స్వచ్ఛమైన పరిపాలన అందించిన ఘనత మహాదేవపూర్ మండలానికి దక్కింది. నేడు వెనుకబడిన మండల అభివృద్ధికి రెవెన్యూ డివిజన్‌గా ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని లక్షల క్యూబిక్ మీటర్ల ఇసుకను తరలించి ప్రభుత్వ ఖజానా నింపడం జరిగిందని అలాంటి ప్రకతి వనరులను కలిగిన మహదేవపూర్ మండలాన్ని ప్రభుత్వం తక్షణమే రెవెన్యూ మండలం గా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు. రెవెన్యూ డివిజన్ సాధించుకునే వరకు ఉద్యమం కొనసాగుతుందని హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ సంపూర్ణ మద్దతు తెలుపుతోంది.

నిరంకుశ పాలనకు నిదర్శనం

అన్ని వసతులు భౌగోళికంగా సౌలభ్యంగా ఉన్నప్పటికీ పక్కా మండలాన్ని రెవెన్యూ డివిజన్ చేయడం రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనం. దక్షిణ కాశీగా యావత్ భారత దేశంలోని ప్రసిద్ధిగాంచిన కాళేశ్వరం గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలి. ప్రస్తుత 5 మండలాలతో పాటు నూతనంగా కాళేశ్వరం మండలం ఏర్పాటు చేసి మహదేవపూర్‌ను రెవెన్యూ డివిజన్ గా కొనసాగించాలి. దీంతో అన్ని మండలాల ప్రజలకు అన్ని విధాల సదు పాయాలు అందుబాటులోకి వస్తాయి. తూర్పు డివిజన్‌గా పేరు గాంచిన మహదేవపూర్ అభివృద్ధి జరిగి సమీప మండలాలు, ప్రజల అభివృద్ధికి దోహదపడుతుంది. ప్రభుత్వం వెంటనే మహదేవ్పూర్ మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి.




– కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నేతకారి రాజబాబు

రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యం :

మండలాన్ని తాకట్టుపెట్టి స్వార్థం కోసం నీచపు రాజకీయాలను చేస్తున్న పార్టీ లకు మండల ప్రజలు తప్పకుండా గుణ పాఠం చెప్తారు. ఉద్యమాన్ని అణచివేసే కుట్ర జరుగుతుంది. ప్రధాన రాజకీయ పార్టీలు ఫలానా పార్టీ వాళ్ల రిలే నిరాహార దీక్ష చేపిస్తున్నారని చర్చించుకోవడం సిగ్గు చేటు. తమ మండలాన్ని రెవెన్యూ డివిజన్ సాధన ఉద్యమంను నీరుగార్చే కుట్రలను ఉమ్మడి మండల ప్రజలు తిప్పికొట్టాలి. 8రోజులుగా దీక్ష కొనసాగుతున్నా.. ఒక్క ప్రజా ప్రతినిధి నోరు విప్పకుండా ఉండడం అన్యాయం. రెవెన్యూ డివిజన్ సాధన సమితి అభ్యర్థులకు భయభ్రాంతులకు గురి చేసేలా కేసులు పెట్టి ఇస్తామని పరోక్షంగా చెప్పుకోవడం తగదు. రెవెన్యూ డివిజన్ సాధనకు ప్రతి ఒక్కరు పోరాటంలో ముందుకు రావాలి.



–సాధన సమితి క్రియాశీలక సభ్యుడు, మిన్నుభాయి








8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

జయశంకర్-భూపాలపల్లి జిల్లా



అనుదినం... జనం స్వరం..గా

పురోగమనిస్తున్న నవ తెలంగాణ

నిజాయితీ,నిబద్ధతే పునాదులుగా

పయనం

ప్రజల దష్టితోనే వార్త విశ్లేషణలు,

వ్యాఖ్యానాలు.

ప్రజాస్వామ్యం, లౌకికవిలువలకు కట్టుబడే

వార్తా కథనాలు

ఆర్థికంగా అట్టడుగునున్న ప్రజల

గొంతుకగా నిలుస్తున్న వెలుగు దీపిక

సేన్సేషనలిజానికి స్పెస్ ఇవ్వకుండా

యథాతథంగా వార్తల ప్రచురణ

ప్రజాశక్తి, వారసత్వాన్ని పునికి పుచ్చుకొని

8 వంసంతాలు పూర్తి చేసుకున్న పత్రిక



నవతెలంగాణ-మల్హర్‌రావు

నేటి పరిస్థితుల్లో మీడియా కొంతపుంతలు తొక్కుతోంది. ఒకప్పుడు పత్రికలంటే జనగొంతును వినిపించి, పాలకుల మెడలు వంచి, ప్రజాస్వామ్య లౌకిక విలువలకు రక్షణ కౌచంగా నిలిచాయి. ఆ రోజుల నుంచి గోక్క తిప్పు కోలేనంతా వేగంగా, పాత్రికేయత కంటే పెట్టుబడే పైచేయిగా మారిన మీడియా రంగం కార్పొరేట్ల కబంధ హస్తాల్లోకి వెళ్ళిపోయింది. తమ బొక్కసాల్లో మూలుగుతున్న మూటలను, పలుకుబడిని రంగంలోకి దించి ఇతర మీడియా సంస్థలను దెబ్బకొట్టే ప్రక్రియ నుంచి ప్రజలను గ్లోబల్ ప్రచార మాధ్యమాల చట్రంలో ఇరికించేలా పాత్రికేయ నిబద్ధతను మగ్యం చేస్తున్న రోజులు తీసుకొచ్చారు. ఇలాంటి పరిస్థితుల్లోనే ,ప్రతి అక్షరం...ప్రజల పక్షం అన్న నినాదంతో 40 ఏళ్ళ పైబడి ప్రజల గొంతుకను వినిపించిన ,ప్రజాశక్తి, వారసత్వాన్ని పునికి పుచ్చుకుని అనుదినం జనస్వరం అంటూ స్వరాష్ట్రంలో నవ తెలంగాణగా బయలుదేరి జనం గొంతుకగా నిలుస్తోంది. ఆర్థికంగా అట్టడుగునున్న ప్రజల గొంతుకను వినిపిస్తూ నేడు 8 వసంతాలు పూర్తి చేసుకొంది.

పత్రిక రంగంలో బిస్మ పితామహులైన ఎం చలపతిరావు లాంటి వారు పత్రికలను గొలుసుకట్టు వ్యాపార సంస్థల కంబంధ హస్తాల నుంచి విముక్తి చేయాలని సూచించారు. అలా చేయకపోతే పత్రిక స్వేచ్ఛ బతికి బట్టకట్టజాలదని ఆందోళన వ్యక్తం చేస్తూ వచ్చారు. వారి మాటలు అక్షర సత్యాలు, వారి ఆశయాలకు భిన్నమైన పరిణామాలు చోటుచేసుకున్నాయి. పత్రిక ముఖంగా ప్రజలకు, దేశానికి సేవ చేయాలనే ఉదాత్త ఆశయాలకు సెలవు చిటి ఇచ్చిన బడాపరిశ్రమాదిపతులు జర్నలిజం ముసుగులో తమ ధనార్జనకు, పదవులు సంపాదనకు, ఇతర వ్యాపారాల లాభార్జనకు మీడియా సాధనాలను ఉపయోగించడం నేటి సంస్కతిగా మారింది. మరోవైపు మీడియా యాజమాన్యాలు తమ విధేయతలను రాత్రికి రాత్రి మార్చుకొంటున్న పరిస్థితులు నెలకొన్నాయి.ఇప్పుడున్న ఆర్థిక సంస్కరణల యుగంలో ఫైనాన్స్ పెట్టుబడులు, లాభాలను బట్టి తమ దిశను ఎప్పుడంటే అప్పుడు మార్చుకొంటున్న దారిలోనే మీడియా సంస్థలు నడుస్తున్నాయి.పర్యవసానంగా మీడియాలో వెలుబడే పరస్పర విరుద్ధ వార్తలు విశ్లేషణలు సామాన్య పాఠకులను గందరగోలానికి గురిచేస్తున్నాయి.

ప్రజల కోణంలోనే నవతెలంగాణ

ప్రయాణం...

కోట్లు కుమ్మరిస్తేగాని లభించని ఆధునిక టెక్నాలజీతో మూల మూలన ఉన్న పాఠకుడికి చేరుకోవాలనే వ్యూహంతో విస్తరిస్తున్న కార్పొరేట్ మీడియా సంస్థలు తమ ముద్రణ కేంద్రాల, పత్రికలను మూసుకెళ్లే వాహనాలు వాటికయ్యే ఖర్చు బారి పెట్టుబడులు ప్రజల గొంతుకను వినిపించాలనే సంస్థల పాలిట యమపాశలయ్యాయి.నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా న్యూస్ ప్రిన్త్రట్ దరలపైన పాలకులు టాక్సీలు పెంచారు.దీంతో పత్రికలు ముందరించడానికి అవసరమైన కాగితం ధర ఎప్పుడు పెరుగుతుందో తెలియని స్థితి ఏర్పడింది. ఇంతటి ప్రతికూల పరిస్థితుల్లో ప్రజలిచ్చే ఆర్థిక వనరులతోనే అనుదినం జన స్వరం అన్న ద్యేయంతో నవతెలంగాణ, పురోగమిస్తోంది. ఎలాంటి సెన్సేషనలిజానికి స్పేస్ ఇవ్వకుండా వార్తలను యధాతథంగా ప్రజల దష్టితో ప్రచురిస్తూ వార్తా విశ్లేషణలు,వ్యాఖ్యానాలు అందిస్తుంది. కేవలం ప్రజల, శ్రేయభిలాసుల మన్ననలు, వారి ఆర్థిక తోడ్పాటుతో నవ తెలంగాణ ప్రస్థానం సాగిస్తోంది. కరోనా సష్టించిన ఆర్థిక సంక్షోబాన్ని తట్టుకుని సంస్థ ఉద్యోగుల, సిబ్బంది త్యాగలకోర్చి ప్రజల గొంతుకను కాపాడేందుకు ఒక యజ్ఞమే చేసి తనకంటూ ఓ ప్రస్థానాన్ని చాటుకొంటూ వస్తోంది.

మహాదేవపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో227 అంగన్‌వాడీ కేంద్రాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 227 అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని సీడపీఓ రాధిక రెడ్డి నవతెలంగాణకు తెలిపారు. మహాదేవపూర్ ప్రాజెక్టు పరిధిలో కాటారం, మహ ముత్తారం, మలహార్ మహాదేవపూర్ పలిమెల మండలాలు ఉన్నాయని అన్నారు. ఇందులో మొత్తం 227కు గాను ఇందులో 13 మినీ అంగన్వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయని అన్నారు. 108 కేంద్రాలకు సొంత బిల్డింగులు కాగా 51 బిల్డింగులు వివిధ



దశలోర్మాణంలో ఉన్నాయనిమిగతా స్వచ్ఛందంగావారి వారి గ్రామాలలోస్వచ్ఛందంగా పనిచేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. ఉదయం 9 నుండి 4గంటల వరకు అంగన్వాడీ కేంద్రాలు సమయపాలన పారుస్తున్నాయని అన్నారు. ఇందులో పిల్లలకు ఆటపాటలతో ఎల్కేజీ యూకేజీవారికి సంబంధించిన వర్క్ బుక్కులు ఇవ్వడం జరిగిందని ఆమె తెలిపారు. 14 నుండి 18 సంవత్సరాలు లోపు కిషోర బాలికలకు పౌష్టికాహార కోసం బాలామృతం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆరోగ్య లక్ష్మి పథకం కింద ఆరు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకు గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం అందజేస్తున్నట్టు తెలిపారు. భోజనంతో పాటు కోడిగుడ్లు, పప్పు కూరగాయలతో వండిపెడతున్నామన్నారు. వీటితోపాటు 20 గ్రాముల మూలకాడలు ఇస్తున్నామని ఆమె పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ అందించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.




పర్యాటకులు, సందర్శకులకు

వినోదభరితంగా కాళేశ్వరం




నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి ఆలయం ప్రసిద్ధి గాంచింది. దట్టమైన అడవి మధ్యలో, చుట్టూ ప్రకృతి రమణీయతల మధ్యన, పవిత్ర గోదావరి నది ఒడ్డున ఈ క్షేత్రం వెలసింది. ఇక్కడ గోదావరి, ప్రాణహిత నదులతో పాటు అంతర్వాహినిగా సరస్వతీ నది ప్రవహించడం వల్ల త్రివేణి సంగమ తీరమైన దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందింది. తెలంగాణ,



ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి ఇక్కడికి భక్తులు తరలివస్తారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాళేశ్వరంలో ఒకే పానవట్టంపై లింగాకృతిలో యముడు, శివుడు విగ్రహాలు కలిసి ఉండడం విశేషం. దీంతోమ కాళేశ్వరంగా పేరు వచ్చిందని చెబుతారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రఖ్యాతి పొందింది. ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ-స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌గా పేరుపొందింది. దీనిని తిలకించేందుకు సందర్శకులు వస్తుంటారు.





నిబంధనలు పాటించని మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలి

డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్

నవతెలంగాణ - కాటారం



నిబంధనలు పాటించని మెడికల్ షాపులపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాటారం మండల కేంద్రంలో మెడికల్ షాపుల దందా ధనార్జన ధ్యేయంగా పేద ప్రజల అమాయకత్వాన్ని అలుసుగా చేసుకొని నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారన్నారు. అర్హత లేకపోయినా మెడికల్ షాపులు నడిపిస్తూ నేబిలైజర్లు అవసరమైతే బ్లడ్ టెస్ట్‌లు తదితర టెస్టులు చేస్తూ నిబంధనల్ని బేఖాతర్ చేస్తున్నారని అన్నారు. వారికి అనుభవం లేకపోయినా పేద ప్రజల అమాయకత్వాన్ని ధనార్చనగా మార్చుకోవడానికి అక్రమంగా సంపా దించుకునేందుకు యత్నిస్తున్నారని అన్నారు. అడిగే వారు లేక ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, వాటిపై సమగ్ర విచారణ జరిపి తక్షణమే సీజ్ చేయాలని పేర్కొన్నారు. లేదంటే డ్రగ్ ఇన్స్పెక్టర్ పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలని కోరారు. భవిష్యత్తులో పేద ప్రజలు నష్టపోతే డ్రగ్ ఇన్స్పెక్టర్, వైద్యశాఖ బాధ్యతా రాహిత్యం అవుతుందని అన్నారు. పర్యవేక్షణ సమగ్ర విచారణ లేకపోవడం వల్లనే మెడికల్ షాపులు దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. జిల్లాలో అసలు డ్రగ్ ఇన్స్పెక్టర్ మెడికల్ షాపులతో కుమ్మక్కయ్యారేమో అన్న సందేహాలు కలుగుతున్నాయని అన్నారు. డ్రగ్ ఇన్స్పెక్టర్ పై పూర్తిస్థాయి విచారణ చేసి వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో డీఎం హెచ్ఓకి విన్నవించామని కానీ, ఎటువంటి విచారణ గాని చర్యలు గాని తీసుకోలేదన్నారు. జిల్లా వైద్యశాఖ, డ్రగ్ ఇన్స్పెక్టర్ పూర్తిస్థాయి నిర్లక్ష్యాన్ని వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సదరు మెడికల్ షాపుల పై పూర్తిస్థాయి విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా నడిచే మెడికల్ షాపులను సీజ్ చేయాలన్నారు. లేదంటే ఆందోళనలకు పూనుకుంటామని, అవసరమైతే జిల్లా కలెక్టర్ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని శ్రీకాంత్ హెచ్చరించారు.

ఉమ్మడి వరంగల్‌లో భారీ వర్షాలు

అప్రమత్తమైన యంత్రాంగం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో రానున్న మూడ్రోజుల్లో భారీ వర్షాలు కురియనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరించింది. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ హెచ్చరికలను జారీ చేశారు. లోయర్ మానేరుకు ఎగువ ప్రాంతాల నుండి భారీ వరద వచ్చి చేరుతుండడంతో కాకతీయ కాలువకు 35 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. వరంగల్, హన్మకొండ జిల్లాల్లోనూ గత రెండురోజులుగా మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఈ వర్షాల నేపథ్యంలో కొంతఊరట కలిగింది. డ్రైస్పెల్స్‌తో పంటలు ఎండిపోయే దశకు రావడంతో మొన్నటి వరకు రైతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తాజాగా రెండు రోజుల నుండి వర్షాలు కురియడంతో రైతులు హర్షాతిరేకంలో వున్నారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్లు భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేశారు.

ఒకే రోజు వరుస దొంగతనాలతో కలకలం

నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఒకేరోజు ఆరు చోట్ల దొంగతనాల సంఘటన మంగళవారం కలకలంరేపిన సంఘటన విధితమే. ట్రై సిటీలో వరంగల్ డివిజన్ పరిధిలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్‌తోపాటు హనుమకొండ డివిజన్లో పరిధిలోని అపార్ట్‌మెంట్లను లక్ష్యంగా చేసుకున్న దొంగలు ఒకేరోజు వరుసగా దొంగతనాలు చేస్తూ విలువైన బంగారు అభరణాలు, నగదును పట్టపగలే దోచుకువెళ్లి పోలీసులకు సవాలువిసిరారు. మట్టెవాడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వద్దిరాజు అపార్ట్‌మెంట్లో 101ఫ్లాట్లో 39తులాల బంగారం, రూ.22 వేల నగదు అపహరించడంతోపాటు గాయత్రి అపార్ట్‌మెంట్లో 504 ఫ్లాట్లో 13తులాల బంగారం రూ.18వేల నగదు అపహరించారు. ఇదే సమయంలో హనుమకొండలో మరో నాలుగుచోట్ల వరుసగా దొంగతనాలు జరిగాయి. మంగళవారంనాటి దొంగతనాలను సీరియస్‌గా తీసుకున్న వరంగల్ సీపీ ఏవీ.రంగనాథ్ రెండుడివిజన్లలో ప్రత్యేక పోలీస్ బృందాలను రంగం లోకి దించారు. వరంగల్ ఏసీపి బోనాల కిషన్ పర్యవేక్షణలో సీఐ వెంకటేశ్వర్లుతో కూడిన పోలీసుల బృందం, సీసీఎస్ బృందంతో కలిసి గాలింపుచర్యలు చేపట్టగా ఇతర రాష్ట్రాలకు చెందిన రెండు ముఠా సభ్యులను బుధవారం పట్టుకుని విచారిస్తున్నట్లుగా విశ్వసనీయ సమాచారం.

కల్లోల కాంగ్రెస్....

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్‌పార్టీలో ఆధిపత్య పోరు కొనసాగుతూనే వుంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఇటీవల కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రవీంద్ర ఉత్తమ్ రావుదాళ్వీ శాసనసభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాలను నిర్వహించారు. ఈ సమావేశాల్లోనే పార్టీ టికెట్‌నాశిస్తున్న నేతలు బలప్రదర్శనకు దిగడం గమనార్హం. వరంగల్ తూర్పు, పరకాల, స్టేషన్‌ఘన్‌పూర్, వర్ధన్నపేట, పాలకుర్తి నియోజకవర్గాల పార్టీ సమావేశాల్లో పోటాపోటీ నినాదాలతో సమావేశాలను రసాభాస చేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ సమావేశాల పరిస్థితి ఇలా వుంటే కాంగ్రెస్ పార్టీ తొలి జాబితాను ఖరారు చేయడంలో హైదరబాద్‌లో పిసిసి ఎన్నికల కమిటీ, స్క్రీనింగ్ కమిటీలు సమావేశాలు నిర్వహించాయి.

కాంగ్రెస్‌పార్టీలో ఆయా నియోజకవర్గాల్లో పార్టీ టికెట్లను ఆశిస్తున్న నేతలు కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రవీంద్ర ఉత్తమ్‌రావు దాళ్వీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశాల్లో ఆధిపత్య పోరుకు దిగారు. దీంతో పలు నియోజకవర్గాల్లో పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు మొక్కుబడిగానే జరిగాయి. హడావుడిగా ప్రసంగించి సమావేశాలను ముగించి ఇన్‌ఛార్జి వెనుతిరగడం గమనార్హం. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో వున్న 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాలు గందరగోళంగా మారాయి. పలు నియోజకవర్గాల్లో సమావేశం అర్ధాంతరంగా ముగించి వెళ్లిన సందర్భాలు లేకపోలేదు.



నేతల మధ్య ఆధిపత్య పోరు

ఆశావహుల మధ్య ఆధిపత్య పోరు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పరకాల నియోజకవర్గ స మావేశంలో పార్టీ టికెట్‌నాశిస్తున్న కొండా మురళీధర్‌రావు మీసం మెలేస్తే, ఇనుగాల వెంకట్రాంరెడ్డి తొడకొట్టడం, రెండుగ్రూపులు పోటాపోటీ నినాదాలు చేసుకుంటుండడం తో అర్థాంతరంగా సమావేశాన్ని ముగించి ఇన్‌ఛార్జి రవీంద్ర ఉత్తమ్‌రావు దాళ్వీ వెళ్లిపోయారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోనూ టీపీసీసీ కోఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, కేఆర్.నాగరాజు గ్రూపుల మధ్య పోటాపోటీ నినాదాలు చేయడంతో సమావేశం రసాభాసగా మారింది. ఇటీవలె కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఐపిఎస్ అధికారి కేఆర్.నాగరాజును వేదిక మీద కు పిలవాలని నినాదాలు చేయడంతో ఆయన్ను వేదిక పైకి ఆహ్వానించారు. దీంతో 'నమిండ్ల' అనుచరులు వ్యతిరే కం గా నినాదాలు చేశారు.

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సింగపురం ఇందిర, దొమ్మాటి సాంబయ్య అనుచరుల మధ్య పోటాపోటీ నినాదాలు చేయడం సమావేశం గందరగోళంగా మారింది. పాలకుర్తి నియోజకవర్గ సమావేశంలో పార్టీ టికెట్‌నాశిస్తున్న ఎన్నారై హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డిల అనుచరులు పరస్పరం నినాదాలు చేయడం సమావేశంలో గందరగోళం నెలకొంది.

కాంగ్రెస్ తొలి జాబితా ...

కాంగ్రెస్ పార్టీ తొలిజాబితాను ప్రకటించడానికి రంగం సిద్ధం చేసుకుంటుంది. పార్టీ తొలి జాబితాలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు, భూపాలపల్లి, నర్సంపేట, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవరాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశమున్నట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. గత రెండ్రోజులుగా టిపిసిసి నాయకత్వం స్క్రీనింగ్ కమిటీ, ఎన్నికల కమిటీ సమావేశాలు వేగంగా నిర్వహిస్తూ జాబితాను కొలిక్కి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుంది. ఇక్కడ జాబితాకు తుది మెరుగులు దిద్ది ఎఐసిసి ఆమోదముద్రకు ఢిల్లీకి పంపనున్నారు. ఔ

ఏఐసీసీ నాయకత్వం ఆమోదముద్ర పడగానే తొలి జాబితాను విడుదల చేయడానికి టిపిసిసి నాయకత్వం సన్నద్ధమవుతుంది.

స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌కి ఘన స్వాగతం

నవతెలంగాణ-మట్టెవాడ



తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్‌సెక్రటరీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్,అర్బన్ డెవలప్ మెంట్ అండ్ డైరెక్టర్ అరవింద్ కుమార్‌కు వరంగల్ రైల్వేస్టేషన్‌లో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్యలు ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుండి వరంగల్‌కు రైల్లో ప్రయాణించిన ఆయన వరంగల్ రైల్వేస్టేషన్‌లో దిగగానే పుష్పగుచ్చం అందించి సాదరంగా స్వాగతం పలికారు. వరంగల్‌తూర్పు నియోజకవర్గంలో 4వేల కోట్లతో అభివృద్ధి జరుగుతుందని భారీవర్షాలు రాకముందే ముఖ్యమంత్రి కేసీఆర్ , మంత్రి కేటీఆర్ భద్రకాళి పక్కనున్న సంతోషిమాత పరిసర ప్రాంతాల్లో వరద ముంపుకు గురికాకుండా అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్‌నిర్మాణానికి రూ.158కోట్లు కేటాయించినందుకు సీఎంకేసీఆర్, మంత్రి కేటీఆర్, స్పెషల్ సెక్రటరీ అరవింద్ కుమార్‌లకు ఎమ్మెల్యే నరేందర్ కృతజ్ఞతలు తెలుపుకున్నారు. వరంగల్ తూర్పులో నూతన బస్‌స్టేషన్,రోడ్లు కల్చరల్ ఆడిటోరియం బ్రహ్మాండంగా ఏర్పటు చేసుకోబోతున్నామని రాబోవు రోజుల్లో వరంగల్ తూర్పులో కంపెనీల ఏర్పాటుకు కృషి చేయాలని చీఫ్‌సెక్రటరీ కోరారు. స్వాగతం పలికినవారిలో మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్‌బాషా, కార్పొరేటర్ చింతాకుల అనిల్,జెడ్ఆర్‌సిసి మెంబెర్ సునీల్, నియోజకవర్గ నాయకులు హాజరయ్యారు.

గిరిజన తండాలకు రహదారుల మంజూరు

జీవో నెం.242 ద్వారా రూ.39 కోట్ల నిధుల కేటాయింపు

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

నియోజకవర్గంలోని గిరిజన తండాలకు రహదారుల నిర్మాణానికి రూ.39 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. గురువారం క్యాంప్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. గిరిజన తండాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ నుంచి నియోజకవర్గంలో 6 మండలాలు 52కిలోమీటర్‌ల నిడివి కలిగిన 44 బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.39 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. గిరిజన తండాలకు, గూడాలనుంచి మండల కేంద్రాలకు రవాణ సౌకర్యం మెరుగుపడనుందన్నారు. నూతన గ్రామ పంచాయతీ కార్యాలయాల భవనాలు, అంతర్గత రోడ్లు, తాగునీరు వంటి మౌళిక సౌకర్యాలను మెరుపర్చాలనే సంకల్పం నెరవేరబోతుందన్నారు. ఇందుకు సహకరించిన సీఎం కేసీఆర్, మంత్రి సత్యవత్ రాథోడ్, కేటీఆర్‌కు ఎమ్మెల్యే కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామంనుంచి 30కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరారు. ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామినాయక్, సర్పంచ్ గొర్రె రవి తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలను రక్షించండి...చదివించండి

వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఆడపిల్లలను రక్షించండి ఆడపిల్లలకు చదువు చెప్పించండి అనే నినాదాన్ని ముందుకు తీసుకుపోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన బేటి బచావో-బేటి పడ్డావో కార్యక్రమాన్ని బుధవారం జిల్లా స్త్రీ,శిశు సంక్షేమశాఖ అధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమాన్ని దేశంలోనే బాలికల సంక్షేమం కోసం వారి చదువుల కోసం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకంఅని,ఈ పథకం 2015లో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారని అన్నారు.ఈ కార్యక్రమం వరంగల్ జిల్లాలో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందుకుగాను యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి శారద ను ఆదేశించారు.ఇందులో జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా వైద్యాధికారి, జిల్లా రూరల్ డెవల్మెంట్ ఆఫీసర్, జిల్లాయూత్ స్పోర్ట్స్ అధికారి, పోలీస్ డిపార్మెంట్ , మెప్మా, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి, జిల్లా పంచాయితీ రాజ్ అధికారి, జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి, జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి, జిల్లా ఎస్టీ డెవలప్‌మెంట్ అధికారి, జిల్లామైనారిటీ డెవలప్మెంట్ అధికారులు ఉన్నారని వారు బీటీ బచావో బీటీ పడావో నినా దాన్ని ప్రజలకు తెలిసేలా అవేర్నెస్ తీసుకు రావాలన్నారు. బాల,బాలికలు రేషియో 2011 జాతీ య జనాభా లెక్కలను చూసినట్లయితే ప్రతి1000 మంది అబ్బాయిలకి అమ్మాయిల సంఖ్య 932 గా ఉన్నదని, ఈ సంఖ్యను పెంచేలా ప్రజల్లో చైతన్యం తీసుకు రావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బీటీ బచావో - బీటీ పడావో పోస్టర్ ను రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ అశ్విని తానాజీ వాకాడే, డీఈవో వాసంతి, డీఎంహెచ్‌వో వెంకటరమణ, నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ అన్వేష్, డీవైఎస్ఓఅశోక్, సీడీపీఓలు, డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషాలి, డిహెచ్ఈడబ్ల్యూ, కో ఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ తెచ్చిందే కేసీఆర్ : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-సంగెం

తెలంగాణ ఇచ్చినం అని విర్రవీగే కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సవాల్ విసిరారు. స్వాతంత్య్రం ఇచ్చింది బ్రిటిష్ వాళ్ళని ఒప్పుకుంటే తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్‌వాళ్ళని మేము ఒప్పుకుంటాం... మీకు దమ్ము, ధైర్యం ఉందా? కేసీఆర్ అలుపెరుగని ఉద్యమంతో దేశం దిగివచ్చి తెలంగాణ ఇస్తే... దాన్ని మీ ఖాతాలో వేసుకుందాం అంటే ఎట్లా ? స్వాతంత్య్రం తెచ్చింది గాంధీజీ అంటారు.. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ అంటారు.. ఇదిఎక్కడిచోద్యం? తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్‌అయితే స్వాతంత్య్రం ఇచ్చింది బ్రిటిష్ వాళ్లని మీరు ఒప్పుకుంటారా? అని కాంగ్రెస్ వాళ్లకు సవాల్‌విసిరారు. బుధవారం మండలంలోని గుంటూరుపల్లి, కాపులకనపర్తి, గవిచర్ల గ్రామాల్లో పలు అభివృద్ధి పనులప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగెం మండలానికి నాకు విడదీయరాని బంధం ఏర్పడిందని, ఎల్లవేళలా గుర్తుపెట్టుకుని అభివృద్ధి చేయడానికి చల్లా ధర్మారెడ్డికి తోడుగా ఉంటానన్నారు. గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు ఎంతో అవమానం జరిగిందని, తెలంగాణ వచ్చినంక వాళ్లను గౌరవిస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తూ గౌరవంగా జీవన విధానానికి నాంది పలికామన్నారు. బీఆర్ఎస్ అనేక సంక్షేమ పథకాలతో రైతును రాజును చేశామని అన్నారు. కారుకూతలు కూసే కాంగ్రెస్ నాయకులారా ప్రజల బాగోగులు చూడకుండా 60 ఏళ్ల పాలనలో ఒకరుజుట్టు పట్టుకొని ఒకరు తన్నుకున్నారే తప్ప రాష్ట్ర అభివృద్ధిని భ్రష్టు పట్టించారని అన్నారు.ఇప్పుడొచ్చి ఇదిచేస్తాం అదిచేస్తామని కల్లబొల్లి మాటలు చెప్తూ మోసం చేయడానికి వస్తున్నారని తస్మాత్ జాగ్రత్త అని ప్రజలను హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెలే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ మంత్రి దయన్న సహకారంతో మండలంలోని గ్రామాలకు రోడ్లు వేసుకోవడం వల్ల భూముల ధరలు ఆకాశాన్ని తాకాయని అన్నారు. కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ గ్రామాలలో పం చాయితీ కార్యాలయాల నిర్మాణాన్ని చూస్తే అబ్బుర వ దేవిధంగా ఉన్నాయని కితాబిచ్చారు.సంక్షేమ పథకా లు ప్రజలకు చేరవేయడం మాబాధ్యతన్నారు. పర్యట నలో భాగంగా గుంటూరుపల్లిలో రూ.3.10 కోట్లతో సీసీరోడ్లు,మహిళాభవనం, వైకుంఠధామం, డంపింగ్ యార్డ్, పల్లెప్రకృతివనం, క్రీడా ప్రాంగణం ప్రారంభించి పంటనష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. కాపులకనపర్తిలో గ్రామపంచాయతీ నూతన భవన ప్రారంభోత్సవం, రైతువేదిక, స్మశానవాటిక, పల్లె ప్రకృతి వనం, గ్రామంలోని అంతర్గత సిసి రోడ్లు,బిటి రోడ్లు ప్రారంభోత్సవం చేశారు. గవిచర్ల గ్రామంలో రూ.14కోట్లతో అభివృద్ధిపనుల శంకుస్థాపన లో భాగంగా సబ్‌స్టేషన్,సిసి రోడ్లు,గవిచర్ల నుండి కొత్తగూడెం వరకు రోడ్డుశంకుస్థాపన చేశారు. గ్రామపంచాయతీ భవనాన్నిమహిళా భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్‌చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు, స్థానిక సర్పంచులు మోతే శ్రీను రాజేశ్వరి, ఎర్రబెల్లి గోపాలరావు,దొనికెల రమా శ్రీని వాస్, ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, జడ్పిటిసి గూడ సుదర్శన్‌రెడ్డి, డిఆర్డిఓ సంపత్‌రావు, జిల్లా, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పూలుగు సాగర్‌రెడ్డి, బాబు, ఎంపీటీసీలు సుతారి బాలకృష్ణ, గూడ సంపత్‌రెడ్డి,తహసీల్దార్ రాజ్‌కుమార్,ఎంపీడీఓ వెంకటేశ్వరరావు,సర్పంచులు, ఎంపీటీసీలు జి ల్లా అధికారులు, మార్కెట్, సొసైటీ చైర్మన్లు, రైతుబంధు కన్వీనర్లు, యూత్ నాయకులు,రైతులు పాల్గొన్నారు.



కూరగాయల మార్కెట్లో దోపిడీని అరికట్టాలి

తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ నగరంలోని లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ మార్కెట్లో రైతులను నిలువుదోపిడీ చేస్తున్న వ్యాపారులపై చర్య తీసుకోవాలని బుధవారం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శ్రీవాత్సవకు వినతిపత్రాన్ని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం ఉమ్మడి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు సోమిరెడ్డి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడిఎండనక వాననక పంటలు పండిస్తూ దేశ ప్రజలకు ఆహారాన్ని అందిస్తున్న రైతులు పండించిన పంటలను అమ్ముకోవడానికి మార్కెట్‌కు తీసుకెళ్లినప్పుడు వ్యాపారులు ఇష్టారాజ్యంగా తక్కువధరలకు కొనుగోలుచేస్తూ మార్కెట్‌బైలాకు విరుద్ధంగా వ్యాపారస్తులు సొంతఖర్చులకు ఏదో ఒక సందర్భంలో టెండర్ విధానాన్ని వారికి వారే ప్రకటించుకుని ఆరోజు రైతులు తీసుకొచ్చిన కూరగాయల పంటలను గత రోజున పలికిన ధర కంటే 50శాతం తక్కువ ధరకు కొనుగోలు చేస్తూ అది ఏమిటి అని ప్రశ్నించే రైతులపై దురు సుగా ప్రవర్తిస్తూ రైతులను భయాందోళనలకు గురిచేస్తూ బెదిరిస్తూ సరుకులను తక్కువ ధరకు అమ్ముకునే విధంగా ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఈ విషయాన్ని మార్కెట్ అధికారులకు జిల్లా కలెక్టర్ కు తెలియజేశామన్నారు. మార్కెట్లో జరుగుతున్న దోపిడీ చేస్తున్న కమిషన్ ఏజెంట్ల లైసెన్సులు వెంటనే రద్దు చేయాలని తెలంగాణ రైతు సంఘం పక్షాన కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాకమిటీ సభ్యులు జండా అంబయ్య పుచ్చకాయల బుచ్చిరెడ్డి, తిప్పారపు రాజు, సిర్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

పరిహారం పంపిణీలో అర్హులకు దక్కని అవకాశం

బినామీలకు, అనర్హులకు పరిహారం చెక్కులు

నవతెలంగాణ-నెక్కొండ



పంటల నష్టపరిహారంలో అనర్హులకే పరిహారం చెక్కులు మంజూరయ్యాయని అర్హులకు అవకాశం దక్కలేదంటూ మండలంలోని ఆయా గ్రామాల రైతుల వ్యవసాయ కార్యాలయాన్ని బుదవారం ముట్టడించారు. వివరాల్లోకి వెళితే ఈ ఏడాది మార్చ్ మాసంలో కురిసిన అకాల వర్షాలకు మొక్క జొన్న తదితర పంటలు తీవ్రంగా నష్టపోయిన సంగతి తెలిసిందే. రైతులను ఆదు కోవాలనే సదుద్దేశంతో ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో సర్వే చేయించింది. ఈ నేపథ్యంలో తమకు ఎంతో కొంత నష్టపరిహారం వస్తుందని ఆశతో ఎదురుచూ స్తున్న రైతులకు నిరాశే ఎదురైంది. భూమిలేని వారికి నష్టపరి హారం చెక్కులు ఎలామంజూరైతావని అంటూ వ్యవసాయ అధికారి నాగరాజు, విస్తరణ అధికా రులను నిలదీశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో పంటలకు అర్హులైన రైతు నష్టపోయిన రైతులకు కాకుండా వేరే వాళ్ళకి చెక్కులు వచ్చాయన్నారు. కొందరు వ్యక్తులు అధికారులతో కుమ్మకై ఇష్టమొచ్చినట్టుగా చెక్కులు రాయించుకున్నారని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. రైతులు పంట నష్టపోయినప్పటికీ వారికి నష్టపరి హారంలిస్ట్‌లో పేరు లేకపోవడంఆశ్చర్యానికి లోనియ్యారు. భూమిలేని, మొక్క జొన్న పంటవేయని వారి పేరు లిస్టులో ఉండడంతో నష్టపోయిన రైతులు ఇదేం పద్ధతని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోకి వచ్చి క్షేత్రస్థాయిలో చేసిన సర్వే రిపోర్ట్ మార్చి కొందరు ఇష్టమొచ్చినట్టు భూమి లేని వారి పేర్లు చేర్చారని రైతులు ఆరోపించారు. పంట నష్టం చెక్కులు వచ్చిన వ్యక్తులపై ఎంత భూమి ఉందో విచారణ చెయ్యాలని ఏవో ను కోరారు.

అర్హులైన రైతులకు న్యాయం చేయాలి

అధికారులు తక్షణమే విచారణ చేసి నష్టపరిహారం అర్హులైన నష్టపోయిన రైతులకే చెల్లించేలాన్యాయం జరుగలనారు. అప్పటివరకు చెక్కులను నిలిపివేయాలన్నారు. పంట నష్టపరిహారం లబ్దిదారుల ఎంపికల్లో నిజమైన రైతులకు తీవ్రఅన్యాయం జరిగిందని, భూమిలేని వారిపేర్లు ఉండటంతో భారీ అవకతవకలు జరిగినట్టు తెలుస్తోందన్నారు. తక్షణమే అధికారులు నిజమైన అర్హులకు న్యాయం చేయాలన్నారు. ఆందోళన వద్దకు చేరుకున్న ఎస్ఐ జానీ పాషా చేరుకుని ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడి సముదాయించారు. అర్హులైన నష్టపోయిన రైతులకు పరిహారం అందేలా చూస్తామని ఏవో, ఎస్సై హామీనివ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

బడుగులపై ధరల పెనుభారం మోపిన కేంద్రం : సీపీఎం



నవతెలంగాణ-మట్టెవాడ

కేంద్రంలోని బీజేపీ అధికారం చేపట్టాక ప్రజలపై భారం పడేలా నిత్యవసర సరుకుల ధరలను పెంచుకుంటూ పోతుందని దేశంలో నిరుద్యోగం తో పేదరికం తాండవిస్తుంటే మతవిద్వేషాలను రెచ్చగొడుతూ బిజెపి కాలం వెళ్లదీస్తుందని బిజెపిని ఇంటికి పంపించాలని సీపీఎం వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య పిలుపునిచ్చారు. సీపీఎంరంగశాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో కేంద్రంలోని బిజెపి పరిపాలనలో పెరిగిన నిత్యవసరాలు, నిరుద్యోగ, ప్రజా వ్యతిరేక విధానాలపై భారీ నిరసన కార్యక్రమం శంభునిపేట జంక్షన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా కార్యదర్శి రంగయ్య పాల్గొని మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు పెనుభారమయ్యేలా నిత్యావసర వస్తువులు వంట నూనె పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచుతుందనీ అన్నారు. ఇదేగాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగులను మోసం చేస్తున్నాయని దుయ్యబట్టారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి గాలికి వొదిలేసయని 9 సంవత్సరాలనుండి ఎంతో మంది విద్యార్థులు డిగ్రీలు పీజీలు చదివి ఉద్యోగాలు లేక బట్టల షాపులలో చిన్నచిన్న షాపులలో పనిచేస్తున్నారన్నారు.

ప్రభుత్వ వైఖరికి నిరసనగా రంగశాయిపేట ఏరియా లో భారీ నిరసన చేపట్టామన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహిళలు, పార్టీ శ్రేణులు ఈ నిరసనకు భారీగా తరలి వచ్చారంటే పెరిగిన ధరలతో పేదలు ఎంతలా ఇబ్బంది పడుతున్నారు. పాలకులు గ్రహించి ధరలను తగ్గించాలని లేనిపక్షంలో ప్రభుత్వాలను ఇంటికి పంపిస్తారని హెచ్చరించారు. రంగసాయిపేట ఏరియాకార్యదర్శి మాలోతు సాగర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచే విధంగా ప్రజావ్యతిరేక విధానాలుఅమలు చేస్తోందని మండిపడ్డారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను నిత్యావసర వస్తువులను తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ అచ్చే దిన్ ఆయేగా.. అచ్చే దిన్ ఆయేగా.. అని సామాన్య ప్రజలు బతకలేని స్థితికి తీసుకువచ్చి సచ్చే దిన్ తీసుకువచ్చారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వైఖరికి నిరసనగా, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన పోరాడుతుందని అన్నారు. ధరల నియం త్రణలో మోడీ ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని పేర్కొ న్నారు.

పెరిగిన ధరలు సామాన్య ప్రజలకు గుది బండగా మారాయని వెల్లడించారు. కార్పొరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తూ ఏడాపెడా రేట్లు పెంచుతున్న బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతీ ఒక్కరూ పిడికిలి బిగించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆస్తులను అమ్మేస్తూ, దేశాన్ని, దేశ ప్రజలను పాతాళంలోకి నేడుతున్న బీజేపీ పార్టీని గద్దె దించేవరకు పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం ఏరియా కమిటీ నాయకులు మాలోతు ప్రత్యుష, యం జ్యోతి, గణేపాక ఓదెలు, కేవీపీస్ ఏరియా కార్యదర్శి ఉసిల్ల కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ గజ్జ చందు, డివైఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ సందీప్ ,ప్రజా నాట్యమండలి జిల్లాఅధ్యక్షులు దాసారపు అనీల్, ఆవాజ్ కమిటీ ఏరియా కార్యదర్శి యండి అతిక్, శాఖ కార్యదర్శులు కొత్తూరు అనీల్ ,యాకయ్య, బక్కి శివ రాజు, మైరున్నీసా, మౌనిక, లక్ష్మణ్, ప్రభాకర్, శ్యామ్, కోటేశ్వర్, సుమలత, సునీల్, పెద్ద లావణ్య, , ఉసిల్ల దీప ప్రకాష్ ఉదయశ్రీ మల్లయ్య వెంకటలక్ష్మి నజీయా సిపిఎం నాయకులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని జాతీయ ఆదర్శ గ్రామమైన మరియపురంలో ఏర్పాటు చేసిన కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏపీడీ వసుమతి బుధవారం సందర్శించి సంతృప్తివ్యక్తం చేశారు. అనంతరం ఏపీడీ మాట్లాడుతూ ఉపాధి హామీజాబ్‌కార్డులు 100 రోజులు పూర్తి చేసుకున్న మహిళలు 16మంది, ఇతర గ్రామాల్లో వందరోజులు పూర్తి చేసుకున్న 20మంది మొత్తం 36 మందికి మరియపురం గ్రామంలో ఉన్నతి పథకం కింద కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. దీనిలో శిక్షణ తీసుకున్న వారికి రోజుకు రూ.272లు చెల్లిస్తూ శిక్షణనిస్తూ భోజన వసతి కల్పించ బడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భీమగాని సౌజన్య, సర్పంచ్ అల్లం బాలిరెడ్డి, ఎంపీడీవో వీరేశం, ఏపీఓ చంద్రకాంత్, పంచాయతీ కార్యదర్శి నల్లెల్ల స్వప్న, ఉన్నతి డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజర్ సుజాత, శిక్షణపొందు మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎక్కువ మొత్తంలో మహిళలను మోటివేట్ చేసి, శిక్షణకు హాజరయ్యేలా కృషి చేసిన సర్పంచ్ అల్లం బాలిరెడ్డిని అభినందించారు.

భారీ వర్షాల నేపథ్యంలో జాగ్రత్తలు పాటించాలి

ఎన్‌పీడీసీఎల్ సీఎండీ గోపాల్‌రావు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

భారీ వర్షాలు కురియనున్నందునా విద్యుత్ విషయంలో వినియోగదారులు తగు జాగ్రత్తలు పాటించాలని నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ సిఎండి గోపాల్‌రావు కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మరో ఐదురోజులపాటు భారీ వర్షాలు కురియనున్నందునా వర్షాలతో విద్యుత్ ప్రమాదాలు సంబవించే అవకాశాలున్నాయని జాగ్రత్తలు పాటించాలన్నారు. తడి చేతులతో విద్యుత్ పరికరాలను, విద్యుత్ వైర్లను, బట్టలు ఆరవేసేదండెంలకు విద్యుత్ వైర్లు తాకకుండా చూసుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లొద్దని రైతులకు సూచించారు. స్టార్టర్ డబ్బాలు ఇనుపవికాకుండా ప్లాస్టిక్, పివిసి డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. వోల్టేజీ హెచ్చు, తగ్గులు న్నా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద శబ్దంవస్తున్నా వెంటనే విద్యుత్ శాఖ వారికి తెలియచేయాలన్నారు. తెగిపడిన, వేలాడుతున్న వదులుగా వున్న, తక్కువ ఎత్తులో వున్న విద్యుత్ తీగలను తాకకూడదన్నారు. ఇలాంటి సమస్యలేమైనా వుంటే విద్యుత్ సిబ్బందికి వెంటనే తెలపాలన్నారు. ఎవరికైనా పొరపాటున విద్యుత్ షాక్ సంబవిస్తే దగ్గరలోని వ్యక్తులుషాక్‌కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతలో వారిని ముట్టుకోవద్దన్నారు. స్టార్టర్లను విధిగా ఎర్త్‌చేయాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద అనధికారికంగా ఫ్యూజు లు మార్చడం, రిపేరు చేయడం, ఎబిస్విచ్‌లు ఆపరే ట్ చేయడం, కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరమన్నారు.వన్యప్రాణుల కట్టడి కోసం పంటల రక్షణకు విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలపై టోల్‌ఫ్రీనెంబర్‌కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలపై విద్యుత్ సిబ్బంది, లైన్‌మెన్, లైన్ ఇన్స్‌పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్‌పెక్టర్, సబ్ ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్‌లను సంప్రదించాలన్నారు. విద్యుత్ సమస్యలపై 18004250028 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
గురువారం || సెప్టెంబర్ 07, 2023 || www.navatelangana.com

విదేశీ ఉద్యోగాల కోసం ప్రత్యేక డ్రైవ్

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్కామ్), తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక, ఉపాధి, శిక్షణ ,కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్డ్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ, వివిధ దేశాల్లో నర్సింగ్ కోసం విదేశీ ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తోందని జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం. మల్లయ్య తెలిపారు. యూఎస్ఎ, కెనడా, జపాన్, ఆస్ట్రేలియా, యూ కే జర్మనీ ,ఇతర యూరోపియన్ దేశాల వంటి అనేక అభివృద్ధి చెందిన దేశాలలో అర్హత కలిగిన నర్సులు, ఇతర ఆరోగ్య సంరక్షణ పెద్ద డిమాండ్ ఉందని డీఈ వో తెలిపారు. ఈ నేపథ్యంలో టామ్కామ్ 8 సెప్టెంబర్ 2023న గవర్నమెంట్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, కాకతీయ మెడికల్ కాలేజ్ క్యాంపస్, వరంగల్, నర్సింగ్ , సంబంధిత ఉద్యోగ అవకాశాల గురించి సమాచారాన్ని అందించడానికి ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తోందన్నారు. రెజ్యూమ్ లు ,సంబంధిత డాక్యుమెంట్లతో పాటు డ్రైవ్ కు హాజరు కావాల్సిందిగా, ఆసక్తి అర్హత గల అభ్యర్థులను టామ్కామ్ ఆహ్వానిస్తోందని అన్నారు. మరిన్ని వివరాలకు 630229450, 7893566493 పైన తెలిపిన మొబైల్‌నెంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రొఫెసర్ మల్లారెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి విధానాల వల్ల విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారు టీఎస్పీఎస్సీ జూనియర్ లెక్చరర్ పోస్ట్ ల పరీక్షల తేదీలు రెండు నెలల ముందే ప్రకటించిన అవేవీ పట్టించుకోకుండ లా, ఎంబీఏ తదితర సెమిస్టర్ పరీక్షలు జూనియర్ లెక్చరర్ పరీక్షల తేదీలలో నిర్వహించ తలపెట్టారు విద్యార్థులు ఈ తేదీలు మార్చాలని పరీక్షల నియంత్రణ అధికారికి వినతి పత్రం ఇచ్చిన కూడా పరీక్షల తేదిలని మార్చకుండ మొండిగా 12 తేదీ నుండే పరీక్షలు నిర్వహించాలని చూడటం అంటే జూనియర్ లెక్చరర్ పరీక్షకు సిద్ధం అయిన విద్యార్థులను వంచించడమే అని, రాష్ట్ర ప్రభుత్వం పరీక్షలు ఉన్న రోజు సెమిస్టర్ పరీక్షలు నిర్వహించి విద్యార్థులను మానసిక వేదనకు గురి చేస్తున్నారని, జూనియర్ లెక్చరర్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అయ్యే లా విద్యార్థులు కరణ్, నాగరాజు, మునీర్ తమ సమస్యను తెలియజేశారు తక్షణం సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.

ప్రారంభోత్సవానికి సిద్ధమైన కాళోజీ కళాక్షేత్రం



ఏర్పాట్లను పరిశీలించిన చీఫ్‌విప్, ప్రిన్సిపాల్ సెక్రెటరీ

9న మంత్రి కేటీఆర్ రాక

నవతెలంగాణ-హనుమకొండ

ఈనెల 9న ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ చేతుల మీదుగా కాళోజి కళాక్షేత్రం ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంఐయుడి స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలో నిర్మిస్తున్న కాళోజీ కళాక్షేత్రాన్ని నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, ఆరూరి రమేష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా చైర్మన్ సుందర్ రాజ్, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ లు అశ్విని, మహేందర్ జి లతో కలిసి కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులను పరిశీలించి పురోగతి, పలు పథకాల కింద చేపడుతున్న అభివద్ధి పనుల పురోగతిని సమీక్షించి సమర్థ నిర్వహణకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కుడా కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.ఈనెల 9వ తేదీన ప్రజా కవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా కాలోజీ కళాక్షేత్రం ప్రారంభించుటకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు, రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్, రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస గౌడ్ తో పాటు ఉమ్మడి జిల్లా మంత్రులు ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, కవులు, కళాకారులచే ఆరోజు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వరంగల్ మహానగరంలో భారీ వర్షాలు కురిసినపుడు తరచుగా వరదలు వస్తున్నాయని రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ ఆదేశాల మేరకు

వరంగల్ మహా నగర ప్రజలకు వరదల నుండి శాశ్వత ఉపశమనం కలిగించే విధంగా గ్రేటర్ హైదరాబాద్ లో చేసిన మాదిరిగా జి డబ్ల్యు ఎం సి లో వ్యూహాత్మక నాలాల అభివద్ధి కార్యక్రమం చేపట్టుటకు ఉన్నతాధికారులు సంబంధిత ఏజెన్సీతో గ్రేటర్లో వరంగల్ లో ఉన్న చెరువులు, విలీన గ్రామాలలో పరిగణలోకి తీసుకొని వర్షపాత డాటాకు ప్రకారం రూపొందించిన డ్రైనేజీ దీర్ఘకాలిక మాస్టర్ బేసిక్ ప్లాన్ ను మేయర్, ప్రజా ప్రతినిధులతో పరిశీలించామని, అవసరమైన నిధులు మంజూరు చేసి గ్రేటర్ వరంగల్ లో వరద నీరు సులువుగా వెళ్ళేవిధంగా 30 కిలోమీటర్ల మేర ఏస్ ఎన్ డి పి పనులను త్వరలో ప్రారంభిస్తామన్నారు.నగరంలో మంచినీటి సరఫరాపై అధికారులతో సమీక్షించామని, వర్షం కారణంగా డామేజ్ అయిన పైపులైన్ లను వెంటనే పునరుద్ధరించి, సమస్యలను అధిగమించి ప్రజలకు ప్రతిరోజు తాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మున్సిపల్ శాఖ మాత్యులు కేటీఆర్ హైదరాబాద్ తర్వాత అతిపెద్ద రెండవ నగరమైన వరంగల్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ వరంగల్ నగర సమగ్ర అభివద్ధి కొరకు అధిక నిధులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. గత 9 సంవత్సరాల్లో పట్టణ ప్రగతి, సిఎం అషుర్యెన్స్ డెవలప్మెంట్, స్మార్ట్ సిటీ తదితర పథకాల కింద 4500 కోట్లతో రూపాయల వ్యయంతో అభివద్ధి పనులు జరిగాయన్నారు. వరంగల్ చరిత్రలో ఎన్నడూ ఇంత పెద్ద ఎత్తున అభివద్ధి కార్యక్రమాలను జరగ లేదన్నారు. పట్టనంలో శాశ్వతంగా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు, ఫ్లై ఓవర్లు, శాశ్వత వరద నివారణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకొంటామన్నారు. ప్రజా ప్రతినిధుల సహకారంతో వరద నివారణ పనులు చేపడతామని, పనులు వేగవంతంగా జరిగేలా ఉన్నతాధికారులతో నిత్యం పర్యవేక్షిస్తామని అన్నారు.నగరంలో 3 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న 19 జంక్షన్ల పనులు చురుకుగా కొసాగుతున్నాయని, త్వరలో వాటిని ప్రారంభించడం జరుగుతుందన్నారు.వరదల వల్ల రోడ్లు, డ్రైన్స్, నష్టం వాటిల్లిందని, తక్షణ పునరావసం నిమిత్తం రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు 250 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసారని, పునర్నిర్మాణం కొరకు ఆయా ప్రాంతాలను నేడు క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగా పునర్నిర్మాణ పనుల కొరకు అధికారులతో సమీక్షించడం జరిగిందన్నారు. సమ్మయ్య నగర్ నాల ప్రక్కనున్న వరద బాధితులకు 9 అంతస్తుల అపార్ట్మెంట్ నిర్మించి బాధితులకు అందించడం జరుగుతుందన్నారు. పెద్దమ్మగడ్డ రోడ్డు విస్తరణలో ఇళ్లను కోల్పోయిన వారికి కూడా ఈ గహ సముదాయంలో ఇండ్లను కేటాయించడం జరుగుతుందన్నారు. వరంగల్ నగరంలో కార్మికుల సౌకర్యార్థం కార్మిక భవన్ ఏర్పాటు చేయనున్నట్లు, 6 మోడల్ లేబర్ అడ్డాలకు షెల్టర్లను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొవాలని అధికారులను తెలిపారు.

త్వరలో మధ్యతరగతి కుటుంబాలకు కుడా ఆధ్వర్యంలో అపార్టుమెంట్లు

వరంగల్ నగరంలో ప్రైవేటు సంస్థల్లో పని చేసిన ఉద్యోగులకు మధ్యతరగతి కుటుంబీకులకు కూడా ఆధ్వర్యంలో అపార్ట్మెంట్లు నిర్మించి తక్కువ ధరలో ఇచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామని సగటు మానవునికి సొంత ఇల్లు కల నెరవేరబోతుందని కేటీఆర్ చొరవతో దీనికి ప్రత్యేకమైన కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలు కురిసి వరదలు సంభవించిన నేపథ్యంలో రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ సమీక్ష నిర్వహించి రూ.250 కోట్లు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాబోవు కాలంలో వరద ముప్పును ఎదుర్కోవడానికి సమగ్ర రిపోర్టును తయారు చేయడానికి ప్రత్యేక కన్సల్టెంట్ ను రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు పంపించడం, అట్టి రిపోర్టును స్పెషల్ చీఫ్ సెక్రటరీ పర్యవేక్షించడం జరిగిందని, నగర అభివద్ధి కి పాటుపడుతున్న ముఖ్యమంత్రి కే సి ఆర్,పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కి సందర్భంగా మేయర్ ధన్యవాదాలు తెలియజేశారు.వరంగల్ (తూర్పు) శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజక వర్గానికి సంబందించి గతంలో వరదలు సంభవించినప్పుడు మంత్రివర్యులు కేటీఆర్ పర్యటించిన క్రమం లో పరిశీలించిన అంశాలు, వరదల కంటే ముందే భద్రకాళి,సంతోష్ మాతా కాలనీ ఏరియాలో స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణం కోసం రూ. 158 కోట్లు మంజూరు చేయడంజరిగిందని, నాలా లకు సంబందించి ప్రపోజల్స్ తీసుకురావడం జరిగిందని, వరంగల్ లో రోడ్లును అభివద్ధి. చేశామని, వీటి తో పాటు అధునాతనం గా కొన్ని ఇండస్ట్రీస్ కుడా కేటాయించాలని, పనుల వేగవంతం గురించి నగరానికి విచ్చేసిన స్పెషల్ సెక్రెటరీ కు ధన్యవాదాలు తెలియజేశారు.వర్ధన్నపేట శాసనసభ్యులు ఆరూరి రమేష్ మాట్లాడుతూ మహానగరాన్ని అభివద్ధి చేయడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ నేతత్వం లో పురపాలక శాఖ మంత్రివర్యులు కేటీఆర్ నాయకత్వంలో డి పి ఆర్ తయారు చేసుకుని ప్రణాళిక బద్ధంగా అనేక అభివద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, అనుకోని రీతిలో వరదల వల్ల కొంత ఇబ్బందులు కలిగినప్పుడు గోపాల్ పూర్ చెరువు నుండి వచ్చే వరదను ఆ ప్రాంతంలోని సమ్మయ్య నగర్, ఆ ప్రాంతంలోని ఇతర కాలనీలోకి వెళ్లకుండా రూ .75 కోట్లు వెచ్చించి డక్ట్ ఏర్పాటు చేస్తే చిన్న నష్టం జరగడానికి అవకాశం ఉండదని, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని జవహర్ నగర్, పరిమళ కాలనీ మీదుగా గోపాల్ పూర్ ప్రాంతాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, నాలాను వెడల్పు చేయడం, వచ్చిన వరదను ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుకు తీసుకెళ్లడానికి ప్రణాళికను తయారు చేయడం జరిగిందని, వెంటనే పట్టణంలో జరగాల్సిన పనుల గురించి రూ .250 కోట్లు కేటాయించి స్పెషల్ చీఫ్ సెక్రటరీ పరిశీలించి మంజూరు చేయడం సంతోషదాయకమని, అట్టి పనులు ప్రారంభించాలని, వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో జరిగిన నష్టాన్ని అంచనా వేస్తూ కొన్ని ప్రతిపాదనలు పంపించి మంజూరు కూడా తీసుకోవడం జరిగిందని, అట్టి పనులకు త్వరలోనే శంకుస్థాపనలు నిర్వహించి పనులను ప్రారంభించుకోవడం జరుగుతుందని, రాష్ట్ర పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్ ఇచ్చిన మాట ప్రకారం ఎప్పటికప్పుడు అధికారులను సమీక్షిస్తూ ప్రజా ప్రతినిధులను పరుగెత్తిస్తూ పనులను అతివేగంగా జరగడానికి కషి చేస్తున్నారని, నగరం లో కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభించుకోవడం ఇక్కడి కవులు కళాకారులకు గర్వకారణం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ స్వరూపరాని, చెన్నం మధు, వేముల శ్రీనివాస్, మునిసిపల్, రెవెన్యూ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, కుడా అధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరుతో టోకరా.. నిందితుని అరెస్ట్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఉద్యోగాలు ఇస్తానని మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు ట్రైనీ ఐపీఎస్ అధికారి అంకిత్ శర్వాం కర్, కాజీపేట ఏసిపి డేవిడ్ రాజ్ తెలిపా రు. బుధవారం వారు వెల్లడించిన వివరా లిలా ఉన్నాయి. మండలంలోని కేశవపూ ర్‌కు చెందిన ఈరప్రశాంత్ పలువురికి ఉ ద్యోగాలు ఇప్పిస్తానని చెప్పిసుమారు రూ. 2 కోట్లు వసూలు చేసినట్లుపేర్కొన్నారు. ఇతనిపై 6 పోలీస్‌స్టేషన్లలో కేసు నమోదయి ఉంద న్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మాయమాటలు చెప్పి ఒక్కొక్కరు వద్ద సుమారుగా రూ.50 వేల నుం డి లక్ష రూపాయల వరకు వసూలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నిందితుని వద్దనుండి రాయల్ ఎన్‌ఫీల్డ్ బుల్లెట్ బండి, రూ.1లక్ష నగదు అపాయింట్మెంట్ ఆర్డర్ కాపీలు స్వాధీనం చేసుకున్నారు ఈ సమావేశంలో సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్సై గోదారి రాజకుమార్, ఏఎస్ఐ నర్సింహారెడ్డి, పోలీసు సిబ్బంది కుమారస్వామి, రాజు ఉన్నారు. వారిని ట్రైనీ ఐపీఎస్ అధికారి, కాజీపేట ఏసిపి,అభినందించారు.

అభివృద్ధి పనులకు రూ.26.39 కోట్ల నిధులు మంజూరు



నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని గిరిజన అవాస గ్రామాలకు రోడ్లు, మౌలిక సదుపాయాల కోసం రూ.26.39కోట్లు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ రూరల్ జెడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి లకు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రూ.5.80 కోట్లతో శాయంపేట మండలం కొప్పుల గ్రామం నుండి మూళ్ళతాళ్ల మీదుగా పరకాల రోడ్డు ఎన్ హెచ్ కొరకు బీటీ రోడ్డు, రూ.2 ఓట్లతో ఆర్ అండ్ బి రోడ్డు నూర్జహాన్ పల్లి నుండి రాజుపల్లి గ్రామానికి బిటి రోడ్లు, కాట్రపల్లి గ్రామం నుంచి రాజుపల్లి గ్రామానికి బిటి రోడ్డు పనులు, రూ.2 కోట్ల 20లక్షలతో నూర్జహాన్ పల్లి గ్రామం నుంచి వసంతపూర్ వరకు బిటి రోడ్డు నిధులు మంజూరు చేయించడం పై ఎంపీపీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మెతుకు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ శాయంపేట మండలానికి అధిక నిధులను వెచ్చిస్తూ అనేక అభివద్ధి కార్యక్రమాలను ప్రజల సౌకర్యార్థం చేపట్టడం ఎంతో సంతోషకరమని అన్నారు. శాయంపేట మండల కేంద్రం సర్వోన్నత అభివద్ధి దిశగా ఎన్నో అభివద్ధి కార్యక్రమాలతో ఒక మోడల్ మండలంగా తీర్చిదిద్దడంలో ఎమ్మెల్యే, జడ్పీ చైర్ పర్సన్ ప్రత్యేక చొరవ చూపిస్తూ ముందుచూపుతో శాశ్వత సమస్యల పరిష్కార దిశగా ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తూ పెద్ద మొత్తంలో నిధులను సమకూర్చి పనులను పర్యవేక్షిస్తూ ప్రజల గుండెల్లో సంతోషాన్ని నింపుతున్న మహోన్నత నాయకులు మన గండ్ర దంపతులు అని అన్నారు. శాయంపేట మండల ప్రజలు ఎంతో రుణపడి ఉండాలని తెలియజేశారు.

ఐటిఐ కళాశాలలో అప్రెంటిస్‌షిప్ మేళా

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట బాపూజీ నగర్ నందు గల ప్రభుత్వ ఐటిఐ నందు సెప్టెంబర్ 11న ఉదయం 10 గంటలకు ఎలక్ట్రిషన్, ఫిట్టర్, ఎలక్ట్రానిక్, మెకానిక్, టర్నర్, స్టెనోగ్రఫీ, వెల్డర్ తదితర ట్రేడ్లలో ఐటిఐ పాస్ అయిన అభ్యర్థులకు ప్రధానమంత్రి జాతీయ అప్రెంటీస్ షిప్ మేళ నిర్వహించడం జరుగుతుందని పాఠశాల ప్రిన్సిపల్ కే అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాదు నుండి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు మేళలో పాల్గొంటారని, ఆసక్తి గల అభ్యర్థులు ఆన్లైన్లో పేరు నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాల కొరకు 7799100360 నెంబర్ను సంప్రదించాలన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

నవతెలంగాణ-శాయంపేట

గర్భిణీలు, తల్లులు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు, ఆకుకూరలు, పండ్లు, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల బిడ్డ ఎదుగుదల బాగుండడమే కాక ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ లు సునీత రెడ్డి, మంజుల అన్నారు. మండలంలోని ఆరేపల్లి, హుస్సేన్ పల్లి, కొప్పుల గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో బుధవారం జాతీయ పోషణ మాసం పురస్కరించుకొని పౌష్టికాహారం, ఆకుకూరలపై అవగాహన కల్పించారు. సెప్టెంబర్ నెలలో నిర్వహించే కార్యక్రమం ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆకుకూరలు, పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, పిల్లల పెరుగుదల పై పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతను, గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అంగన్వాడి టీచర్ , ఆశా కార్యకర్తలు, తల్లులు, గర్భిణీలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్లస్థలాలను తక్షణమే గుర్తించాలి



నవతెలంగాణ-సుబేదారి

గ్రేటర్ వరంగల్ పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి అందించాల్సిన ఇళ్లస్థలాలను తక్షణమే గుర్తించాలని హన్మకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, వర్ధన్నపేట ఎంఎల్ఏ ఆరూరి రమేష్ ఆదేశించారు. అర్హులైన జర్నలిస్టులకు సొంతింటి స్థలం కోసం అనువైన స్థలాలను సిక్స్ మెన్ కమిటీతో కలసి గుర్తించాలని కలెక్టర్ కు అధికారికంగా లేఖలు అందించారు. రెండు హౌజింగ్ సొసైటీల్లో లేని వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటిస్థలం ఇస్తామని మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చారని, ఆ హామీని నిలబెట్టుకోవటం కోసం తాము సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్ సిక్స్ మెన్ కమిటీకి హామీ ఇచ్చారు. మంత్రి కేటీఆర్ పర్యటన లోగా అనువైన స్థలాలు గుర్తించేందుకు కషి చేస్తానని అన్నారు. హన్మకొండ కలెక్టర్ కు అధికారిక లేఖలు అందించే కార్యక్రమంలో సిక్స్ మెన్ కమిటీ కన్వీనర్ బీఆర్ లెనిన్, కో-కన్వీనర్లు బొక్క దయాసాగర్, వేముల నాగరాజు, సభ్యులు గడ్డం రాజిరెడ్డి, మసకపురి సుధాకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ)మహేందర్ జీ,తదితరులు ఉన్నారు.

ఈ నెల 9 నుండి కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలు: చీఫ్ విప్ దాస్యం

నవతెలంగాణ-సుబేదారి

కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాలు ఈ నెల 9 వ తేది నుండి 15వతేది వరకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ దాస్యం వినయ్ భాస్కర్ పేర్కొన్నారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కాజీపేట దర్గా ఉర్సు ఉత్సవాల పై రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విఫ్ దాస్యం వినయ్ భాస్కర్ నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ ల తో కలసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ విఫ్ మాట్లాడుతూ దర్గా ఉర్సు ఉత్సవాలు మత సామరస్యానికి ప్రతిక అని అన్నారు. కులమతాలకు అతీతంగా దర్గాల వద్ద ప్రార్ధనలు జరుపు కోవడానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న%శీ%దున, అందుకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ప్రతి సంవత్సరం భక్తుల సంఖ్య పెరుగుతుంది అని అన్నారు. ఈ దర్గా కి దేశం లో అన్ని ప్రాంతం లనుండి భక్తులు వస్తారు అని అన్నారు.అవసరమైన లైటింగ్, రోడ్ల మరమత్తులు తక్షణమే పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలనీ, వాటరు ట్యాంకులను పూర్తి స్థాయిలో శుభ్రపరచలని అన్నారు. ప్రతి భక్తుడు దర్గాను ప్రశాంతంగా సందర్శించడానికి అనుకూలమైన వాతావరణం ఉండాలని అన్నారు. ట్రాఫిక్ ను ఎప్పటి కప్పుడు క్రమబద్ధికరించాలని, అవసరమైన బార్ కెడింగ్లను ఏర్పాటు చేయాలన్నారు.ప్రత్యేకంగా బస్సు సర్వీస్ లను నడపాలి అని అన్నారు. మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాల విజయ వంతానికి మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది ఎల్లవేళ అందుబాటులో ఉంటారన్నారు. సంబంధిత శాఖ అధికారులు సమన్వయముతో పనిచేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉర్సు ఉత్సవాల నిర్వహణ కు అధికారులు సామన్వయం తో పని చేయాలి అని అన్నారు.ప్రతిరోజూ శానిటేషన్ పకడ్బందీగా చేపట్టలని,అన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది మందులు, అంబులెన్స్ సర్వీసులు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సమావేశంలో సీపీ రంగనాథ్, నగర కమిషనర్ షేక్ రిజవాన్ బాషా సయ్యద్ షాహ అఫ్జల్ బియా బాని దర్గా పీఠాధిపతి ఖుస పాషా, ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు అబూబాకర్, అదనపు కలెక్టర్ మహేందర్ జీ ,ఆర్ డి వో రమేష్ కుమార్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి మేన శ్రీను, జిల్లా ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసర సరుకుల ధరలు ఆకాశంలో

ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఎదురుచూపులు : సీపీఎం



నవతెలంగాణ-సుబేదారి

నిత్యావసర సరుకుల ధరలు ఆకాశంలో అంటీనాయని, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని సీపీఎం హన్మకొండ సౌత్ మండల నాయకుడు నోముల కిషోర్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బుధవారం 49 డివిజన్ లో సీపీఎం హన్మకొండ సౌత్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్ ఈ సి క్రాస్ వద్ద నిరసన తెలిపామని ఆయన అన్నారు.ఈ సందర్భంగా సీపీఎం మండల నాయకులు నోముల కిషోర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి 9 సం.రాలు గడుస్తున్నా పేదలు ఇంకా నిరుపేదలయ్యారని అన్నారు. నిత్యావసర సరుకుల ధరలు రోజు రోజుకు హద్దులు దాటుతూ ఆకాశాన్ని అంటాయన్నారు. ఉద్యోగులు లేక నిరుద్యోగులు ఎదురుచూస్తు కూలి పనులు చేస్తున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం ఉపాధి కల్పించకపోగా, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ పరం చేస్తున్నారని మండిపడ్డారు. అధిక ధరలు నియంత్రణ, ఉద్యోగాలు, ఉపాధి కల్పియించడం లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైయ్యాని అన్నారు. తక్షణమే నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని, లక్షల్లో ఉన్న ఖాళీలకు భర్తీ చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు కంచర్ల కుమరస్వామి, పల్లకొండ శ్రీకాంత్, సాంబరాజు శ్వేతా, యజ్ఞం స్రవంతి, వల్లపు చామంతి, స్వర్ణలత, శివరాత్రి కర్నకర్, వంగల రవీందర్, ప్రణయ్, శివాని, శ్రావణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

బీకేఎంయు జాతీయ కార్యవర్గ సభ్యులు టీ.వెంకట్రాములు

నవతెలంగాణ-హనుమకొండ



ఇటీవల కురిసిన భారీ వర్షాల సందర్భంగా పిడుగులు పడి మరణించిన కూలీల కుటుంబాల వారికి 25 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియో చెల్లించి ఆ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెక్కాడితేగాని డొక్కాడని కూలీ నాలీ చేసుకుని బ్రతికే శ్రమ జీవులైన వ్యవసాయ కూలీలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన చిలువేరి సరిత, నేర్పాటి మమతలు మంగళవారం కూలీ పనికి వెళ్లి మిరప నారు పెడుతుండగా పిడుగులు పడి అక్కడికక్కడే మృతి చెందడం, మరికొందరు గాయాల పాలవడం,కాటారం మండలం దామెర కుంటకు చెందిన నిరుపేద కౌలు రైతు గూడూరి రాజేశ్వరరావు పొలంలో కలుపు తీయడానికి వెళ్లి పిడుగుపాటుకు గురై ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమన్నారు. వీరి మరణాలతో ఆ కుటుంబాల వారు దిక్కు తోచని స్థితిలో కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. మరణించిన ప్రతి కుటుంబానికి 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేసియో చెల్లించి అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. పిడుగుపాటుకు గాయాల పాలైన వారికి లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో జమిలీ ఎన్నికలు, ఇండియా పేరు భారత్ గా మార్చడం లాంటి ప్రజలకు ఉపయోగపడని అంశాలను పక్కకు పెట్టి కోట్లాదిమంది వ్యవసాయ కూలీలకు ఉపయోగపడే సమగ్ర వ్యవసాయ కార్మిక సంక్షేమ చట్టాన్ని చేసి అమలుపరిచేందుకు చర్యలు చేపట్టాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

ప్రొఫెసర్ మనోహర్‌కు సన్మానం

నవతెలంగాణ-కేయూ క్యాంపస్

కాకతీయ విశ్వవిద్యాలయ చరిత్ర విభాగ ఆచార్యులు ఆచార్య టి మనోహర్ ఉత్తమ అధ్యాపకులు గా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి సెప్టెంబర్ 5 వ తేదిన టీచర్స్ డే సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో రాష్ట్ర విద్యా శాఖా మాత్యులు సబితా ఇంద్ర రెడ్డి, హోం శాఖా మాత్యులు మహమ్మద్ అలీ, వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ సమక్షం లో తీసుకున్న సందర్భ నైపధ్యం లో విభాగం లో ఆచార్యులు ఆచార్య కనక రత్నం, విశ్రాంత ఆచార్యులు ఆచార్య కే విజయ బాబు, ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ ఎం కృష్ణ, డాక్టర్ సుమంత్, డాక్టర్ రహీం, నరేందర్, నాగేశ్వర్ రావు, ఇతర బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు తదితరులు శాలువా, జ్ఞాపిక, పుష్ప గుచ్చాలు తో సన్మానించారు.

బోనమెత్తిన ఎస్ఎస్ఏ కాంట్రాక్ట్ ఉద్యోగులు

నవతెలంగాణ-హన్మకొండ

తెలంగాణ సమగ్రశిక్ష హన్మకొండ వరంగల్ జిల్లాల కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని అప్పటివరకు మినిమం టైమ్ స్కేలు వర్తింపచేయాలని బుధవారం పొచమ్మ తల్లికి బోనాలెత్తి సిఎం కేసిఆర్ తమ మొర ఆలకించాలని మొక్కులు సమర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నెల 16 న సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు డైరెక్టరేట్ అఫ్ స్కూలు ఎడ్యుకేషన్ ముట్టడి తో పాటు హన్మకొండ, వరంగల్ జిల్లా సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్ష, నిరసన ఉద్యమం గత 20 రోజులుగా జిల్లా కేంద్రం హన్మకొండ ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తు న్నారు. వర్షాన్ని లెక్కచేయకుండా వినూత్న రీతిలో నిరసన తెలిపారు. పోతరాజుల వేషంలో రవికుమార్, యాదగిరి వేసారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగ సంఘ హన్మకొండ, వరంగల్ జిల్లాల జాక్ అధ్యక్ష కార్యదర్శులు మొగిలిచెర్ల శ్రీనివాస్, ఎం శ్రీనివాస్, శశిధర్, శ్రీధర్ గౌడ్ ,నాయకులు కనకయ్య, రాజు, షఫీ, రాంప్రసాద్, సుద్దాల ఆనందం, శ్రీకాంత్, తదితర నాయకులు, జిల్లాలలోని అన్ని మండలాల సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

నేతాజీ ఫార్మసి కళాశాలలో జాబ్ మేళా

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట మండలం సోమిడి శివారులోని నేతాజీ ఫార్మసీ కళాశాలలో బీఫార్మసీ, బీఎస్సీ విద్యార్థులకు సెప్టెంబర్ 8న ఉదయం 10 గంటలకు క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ రాకేష్ రెడ్డి, ప్రిన్సిపల్ బాబురావు ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ లో తెలంగాణ ఎంఎస్ఎన్ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ పాల్గొంటుందని సుమారు 200 మందికి జూనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రెనిస్ గ ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు, ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పూర్తి సమాచారం కొరకు ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ డాక్టర్ యు పావని, డాక్టర్ ఎ భార్గవి లత, సునీల్ కుమార్ 8897476836,9959535691 నెంబర్లను సంప్రదించాలన్నారు.

గ్రామ గ్రామాన పోచమ్మ బోనాల వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

మండల పరిధిలోని 24 గ్రామాలలో శ్రావణమాసం బుధవారాన్ని పురస్కరించుకొని గ్రామ దేవత పోచమ్మకు బోనాలను సమర్పించారు. గంగిరేని గూడెంలో వైస్ఎంపీపీ రామ్‌శెట్టిలత బోనం ఎత్తుకొని మహిళలతో కలిసి డప్పు చప్పులతో ర్యా లీగా పోచమ్మ ఆల యానికి చేరుకొని మొక్కులు చెల్లించారు. సల్లంగా చూడాలని వేడుకున్నారు. ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు, మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
గురువారం | సెప్టెంబర్ 07, 2023 | www.navatelangana.com

అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం వడిచర్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. నూతన అధ్యక్షుడిగా గండి కార్తీక్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడు గండి సుకేష్, ప్రధాన కార్యదర్శి జోగు ప్రశాంత్, సహాయ కార్యదర్శి బొత్త కింది మహేందర్, కోశ అధికారి కడారి వరుణ్, గౌరవ అధ్యక్షులు ఎర్రవెల్లి యాకన్న, జోగు ప్రశాంత్, బొట్ల శ్రీనివాస్, సలహాదారులు గండి మహేష్, గుగ్గిళ్ళ హరీష్, గండి మహేష్ (మేస్త్రి), ప్రచార గండి సందీప్, గండి సంపత్, కార్యవర్గ సభ్యులు గండి సాయికుమార్, గండి రవి, గండి అశోక్, జోగు సందీప్, ఎర్రవెల్లి ప్రశాంత్, గండి కుమార్, గండి సాయికిరణ్, గండి అనిల్, ఎర్ర అక్షయ్‌లు ఎన్నికయ్యారు.

శ్రీ కనుకదుర్గమ్మ ఆలయ పండుగ నిర్వహణకు 25వేల విరాళం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని బండ్లగూడెం గ్రామంలో శ్రీ కనుకదుర్గ దేవాలయం పండుగ నిర్వహణకు గ్రామ పెద్దలు విరాళం కోరగా బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి 25000 రూపాయల ఆర్థిక సహాయం బుధవారం పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బోలంపల్లి నాగేందర్, సీనియర్ నాయకులు కాటం కుమారస్వామి, గ్రామశాఖ అధ్యక్షులు చిర్ర మధుసూదన్ రెడ్డి, పెంతల మహిపాల్‌రెడ్డి, నల్ల నర్సయ్య, మదికొంద రామచంద్ర రెడ్డి, కుంటి నర్సయ్య, వార్డు సభ్యులు ప్యాట ఆంజనేయులు, గట్టగల్ల నర్సిహిములు, వెంకట్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

చిల్పూర్‌గుట్ట అభివృద్ధికి రూ.10కోట్లు మంజూరు : పొట్లపల్లి శ్రీధర్ రావు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్‌గుట్ట దేవస్థానానికి రూ.10 కోట్లు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, సహకరించిన ఎమ్మెల్సీ, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే రాజయ్యలకు బుగులు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు బుధవారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ రెండో తిరుపతిగా విరాజిల్లుతున్న పుణ్యక్షేత్రం శ్రీ బుగులు వెంకటేశ్వర అలయమని, అనేక మంది భక్తులు తరలి వచ్చి, ఈ పుణ్యక్షేత్రంలో ఆశీర్వాదం తీసుకుంటున్నారన్నారు. ఆలయ అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం జీఓ 370 ద్వారా సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో రూ.10కోట్లు కేటాయించడం ద్వారా ఈ ప్రాంత ప్రజలు, భక్తులు, ప్రజా ప్రతినిధులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. సహకరించిన ప్రజా ప్రతినిధులు, కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

ఆరోగ్యశ్రీ ప్రింట్ ఆప్షన్ సీఎస్‌సీలకి ఇవ్వాలి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ ప్రోగ్రాం ద్వారాదారిద్ర రేఖకు దిగువనున్న పౌరులందరికీ ప్రతి కుటుంబానికి సంవత్సరానికి 5 లక్షల రూపాయల వరకు అందజేస్తున్న ఉచిత వైద్య సదుపాయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారు. 2023 సంవత్సర ఆరంభంలో తెల్లరేషన్ కార్డు కలిగిన వారందరికీ కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఈ కేవైసీ చేయుటకు అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ కేవైసీ ప్రోగ్రాం మార్చి చివరిదాకా సాగింది. ఏప్రిల్ నెల నుండి ప్రభుత్వం ఐడీలను క్లోజ్ చేసింది. ఇటీవల కాలంలో గతంలో ఈ కేవైసీ చేసిన వారందరికీ ఆరోగ్యశ్రీ కార్డు ప్రింట్ ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అయితే ఎండాకాలంలో ఆరోగ్యశ్రీ ఆయుష్మాన్ భారత్ అంటే ప్రారంభంలో ప్రజలకు తెలియని సందర్భంలో ఇల్లు, ఇల్లు తిరిగి ఈకేవైసీ చేయడం జరిగినదని కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు అంటున్నారు. ఇప్పుడు కార్డులు ప్రింట్ ఆప్షన్ కామన్ సర్వీస్ సెంటర్(సిఎస్‌సి) సెంటర్లకే ఇవ్వాలని సెంటర్ నిర్వాకులైన విఎల్ఈ కోరుతున్నారు.ప్రభుత్వం చర్యలు తీసుకొనిపై నిర్ణయాన్ని అమలు చేయవలసిందిగా సంబంధిత బాధ్యులు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తున్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలో పలు గ్రామాలలో మృతి చెందిన మృతుల కుటుంబాలకు ఎంపీటీసీల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పంపించిన ఆర్థిక సహాయాన్ని అందించినట్లు జనగామ ఫ్లోర్‌లీడర్ మల్లవరం అరవింద్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ బసనాగారంలో బరాబరి శోభ కుటుంబ సభ్యులకు 20 వేలు, బోనకొల్లూరులో దంతమైన భూమయ్య కుటుంబ సభ్యులకు 10వేల ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. అలాగే బసనాగారం గ్రామంలో మాజీ సర్పంచ్ చల్ల సుధాకర్ రెడ్డి తల్లి కమలమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కలసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ ఇస్తే ఈ నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు మీసా ఆయిలు మల్లయ్య శివరాత్రి కవిత, నాయకులు మేకల రాజు, బద్దిపడగ గోపాల్ రెడ్డి, కొప్పురపు శ్రీనివాసరెడ్డి, రాజనర్సు, కోల నర్సిరెడ్డి, నల్ల రాజిరెడ్డి, నరసింహులు, జనార్ధన్, బాలరాజు, దేవయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లికి పాలాభిషేకం...



మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామాన్ని ఎంపీటీసీల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి దత్తత తీసుకోవడంతో గ్రామం అభివృద్ధి చెందుతున్నదని బుధవారం గ్రామ ప్రజలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ గొల్లపల్లి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం గ్రామ ప్రజలు కలవడం జరిగిందని, గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో సహకరించాలని కోరడంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు తెలిపారని, దీంతో గ్రామం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

ఎమ్మెల్సీ శ్రీహరితో ఆశీర్వాదం తీసుకున్న కరుణాకర్



నవతెలంగాణ-లింగాలఘనపురం

హన్మకొండలోని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్సీ కడియం నివాసంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మబ్బు కరుణాకర్ తన జన్మదినం సందర్భంగా కళ్లెం ఎంపీటీసీ మార్పు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్నేహ యూత్ కమిటీ యువకులు పాల్గొన్నారు.

కడియంను కలిసిన ఎంపీపీ



మండలంలోని నెల్లుట్ల గ్రామం నుండి జనగామ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, ఎంపీపీ చిట్ల జయ శ్రీ ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది బీఆర్ఎస్ కార్యకర్తలతో కలసి మాజీ ఉప ముఖ్యమంత్రివర్యులు, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి హర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని కులస్థుల పెద్దలు, ప్రజలు పాల్గొనడం జరిగింది.

విద్యార్థులకు టీషర్ట్స్ పంపిణీ

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని ఉప్పుగల్లు గ్రామంలో ఉన్నంత పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు 160 మందికి బుధవారం కానుగంటి సూర్యనారాయణ, సుంకరి సావిత్రి జగన్నాథం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కానుగంటి సుకన్య, సుంకరి సరిత విజయ్ కుమారులు టీ షర్టులు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ సువర్ణ అయోధ్య మాట్లాడుతూ దాతలు అందిస్తున్న సహకారాన్ని అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు విద్యలో ఉన్నంతంగా రాణించాలని ఆకాంక్షించారు. దాతలు విద్యలో రాణించే విద్యార్థులకు ఎల్లప్పుడూ అండదండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వెంకటపతి, ఎస్ఎంసి సభ్యులు చిల్లర భగవంతు, ఉపాధ్యాయులు కె.రంజిత్ కుమార్, వెంకటేశ్వర రెడ్డి, కార్యదర్శి సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసనలు







నవతెలంగాణ-జఫర్‌గడ్

ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు చౌకగా అప్పజెప్తున్నాడని, రోజు రోజుకు పెరుగుతున్న ధరలు తగ్గించకపోతే ప్రజలు మోడీ కేసీఆర్ గెద్ద దింపడం ఖాయమని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గాంధీ చౌరస్తా నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు బీఆర్ఎస్, బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ర్యాలీ నిర్వహించి, అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ అందుబాటులో లేకపోవడంతో సిబ్బందికి అందజేశారు. అనంతరం సోమయ్య మాట్లాడుతూ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగ విద్యావంతులను మోడీ మోసం చేశాడన్నారు. పెట్రోల్, డీజిల్, ధరలు నిత్యం పెంచుతూ ప్రజల నడ్డి విరుస్తున్నారని, వెంటనే ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన వాగ్దానం అమలు చేయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్, గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్, నల్లతీగల శీను, నాయకులు బుల్లె కృష్ణ, బుల్లె జై త్యాగ, యాదన్న, నీరటి కొమురయ్య, ఎర్ర రవి, కుల్ల రామచంద్రు, కుల్ల సురేందర్, నక్క యాకయ్య, యాదమ్మ, భారత, లక్ష్మి, శోభ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల భాగ్యసామ్యంతో ఐక్య పోరాటాలు నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్యలు అన్నారు.బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని గూడూరు, మంచుప్పుల గ్రామంలో సీపీఎం జెండాను కాకర్ల బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రజలను తిరోగమనం వైపు నడిపిస్తుందని, దేశభక్తి పేరుతో దేశంలో ఉన్న అన్ని నిత్యవసర సరుకుల ధరలు పెంచి సామాన్యుడి నడ్డివిరుస్తుంద న్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు సమీపిస్తుండడంతో గ్యాస్ ధర తగ్గించారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు భూమి పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మరిచారని, గృహలక్ష్మి పథకానికి ఇప్పటికీ మోక్షం లేదన్నారు.దళిత, బీసి, మైనార్టీ బంధు కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని, దరఖాస్తు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజు, సంపత్, శ్రీను, మల్లేష్, బయన్న కుమార్, కాకర్ల బాబు, బి.వెంకన్న, జి.లక్ష్మి, కే.సోమయ్య, పి.ఐలయ్య, మల్లయ్య, బిక్షం, సోమన్న, యాదమ్మ, రేణుక, లక్ష్మి, ప్రవీణ్, మహేష్, యాకయ్య, బాలమ్మ, యాకమ్మ పాల్గొన్నారు.

జనగామ : రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర సరుకుల ధరలను అదుపు చేసి తగ్గించకపోతే ప్రజలు ప్రభుత్వాలకు గుణపాఠం చెప్తారని సీపీఎం సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలనువ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 1 నుండి 7 వరకు సీపీఎం నిరసన కార్యక్రమాలకు పిలుపు నిచ్చింది. ఇందులో భాగంగా బుధవారం జనగామ జిల్లా పట్టణ కేంద్రంలోని దర్మకంచ 30వ వార్డు, గుండ్లగడ్డ 29వ వార్డు ప్రాంతంలో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం పార్టీ నాయకులు రామగల్ల రామ నర్సయ్య అధ్యక్ష వహించగా సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర సరుకుల ధరలు వెంటనే తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు జారీ ప్రక్రియను మొదలు పెట్టాలన్నారు. ఉపాధి పథకానికి కేటాయింపులు కుదించడంతో కూలీల బ్రతుకులు ఆగమాగమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై రోజురోజుకు దాడులు అత్యాచారాలు పెరిగిపోయి వారి బతుకులు బ్రతుకులు ఛిద్రం అయ్యాయన్నారు. పేదలపై భారాలు వేస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ మరోవైపు కార్పొరేట్లకు, పెట్టుబడిదారులకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలను రాయితీ ఇస్తున్నదని విమర్శించారు. నిత్యవసర సరుకులు పెరగడానికి ప్రభుత్వాలే కారణమని, నిత్యవసర సరుకులపై 12-18శాతం పన్నులు వేయడంతో అనివార్యంగా ధరలు పెరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ పట్టణ కమిటీ సభ్యులు బోట్ల శ్రావణ్, కళ్యాణం లింగం, సీపీఎం పార్టీ నాయకులు వలబోజు కళ్యాణ్, పాము శ్రీకాంత్, కచ్చగళ్ళ వెంకటేష్, దేవులపల్లి సౌందర్య, ఎల్లమ్మ, చంద్రగిరి శోభ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి ఆదేశానుసారం మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం ఎల్లరాయిని తొర్రూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా చిలువేరు బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా పసులది ఐలయ్య, ఉపాధ్యక్షులుగా పులి భాస్కర్, కడుదూరి ప్రభాకర్, బాత్రోజు రమేష్, కోశాధికారిగా సంగి రవి, కార్యదర్శిగా కత్తుల రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పులి గణేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అనుముల మల్లారెడ్డి, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, బ్యాంకు డైరెక్టర్‌లు ముస్కు సుధాకర్, పోగు రాములు, మండల నాయకులు చిలువేరు సంపత్, బక్క పర్వతాలు, గోనె మహేందర్, బాత్రోజు రామస్వామి, వార్డు మెంబర్‌లు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, గ్రామ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-తరిగొప్పుల

భార్య కాపురంకు రావడం లేదని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అక్కరాజుపల్లి గ్రామంలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మంచినీళ్ళ కనకయ్య (45),అతని భార్య కరుణకు గతంలో కుటుంబ కలహాల కారణంగా పది సంవత్సరాల క్రితం కరుణ వారి పుట్టింటికి వెళ్లిపోగా అప్పటి నుంచి కనకయ్య కుమారుడు, కూతురు తల్లితో కలిసి అక్కరాజుపల్లిలో నివాసం ఉంటూ జీవనోపాధి నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లి కూలీ పని చేస్తూ అప్పుడప్పుడు సొంతూరికి వచ్చే వాడు కాగా ఆదివారం బోనాల పండుగకు అక్కరాజుపల్లికి వచ్చిన మంచినీళ్ళ కనకయ్య మనోవేదనకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కూతురు వైష్ణవి ఇచ్చిన పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసినట్లు ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని ధర్మగడ్డ తండాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్, ధర్మగడ్డతండా గ్రామపార్టీ అధ్యక్షుడు భూక్య యాదగిరి, ఉపాధ్యక్షుడు బూడిద సురేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పంగ రాములు, భానోతు తూక్యల ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో బుధవారం చేరారు. ఈ సందర్భంగా దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దళిత, గిరిజనులకు న్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ చెప్పిందే చేస్తుందని, పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారు మాలోతు యాదగిరి, మూడ బిక్కునాయక్, వాంకుడోతు యాకు, మూడ బిక్కునాయక్, భానోతు చిరంజీవి, మాలోతు రాము, మాలోతు రాజు, భానోతు సంతోష్,భానోతు నరేష్, భానోతు రాజేష్, భూక్య నరేష్, భూక్య రాజేష్, భానోతు బిక్షపతి, మూఢ సురేందర్, లకావత్ బాలు,భానోతు లోకేష్, భూక్య యాకన్న, భానోతు మంగ్యా,మూఢ శంకర్,భూక్య యాకూబ్, భూక్య శ్రీను, భూక్య తుక్య, భానోతు సతీష్, ధరావత్ నిమా,భానోతు సోమన్న, భూక్య సురేష్‌లు ఉన్నారు.

కాంగ్రెస్ వేసే అడుగు, చేసే పని ప్రజా సంక్షేమం కోసమే

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కాంగ్రెస్ వేసే ప్రతి అడుగు, చేసే ప్రతి పని ప్రజా సంక్షేమం కోసమేనని ఆ పార్టీ రాష్ట్ర సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ నవీన్ పెట్టం అన్నారు.బుధవారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని, అందులో సోషల్ మీడియా పాత్ర చాలా కీలకంగా ఉండాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరంకుశ పాలనను ప్రజలకు వివరిస్తూ స్థానిక సమస్యల మీద పోరాటం చేయాలని, పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, యువత, రైతులకు, మహిళలకు డిక్లరేషన్‌లు, గడప గడపకు చేరుతాయన్నారు. సంక్షేమ పథకాలు గడప గడపకు చేర వేసేలా సోషల్ మీడియా ప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కో-కన్వీనర్ నాంపెల్లి అశోక్, జనగామ మండల మీడియా కన్వీనర్ బుర్ర కర్నాకర్, జనగామ పట్టణ మీడియా కన్వీనర్ నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, ప్రకాశ్ యాదవ్, బుర్ర రాజు గౌడ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ప్రారంభం



నవతెలంగాణ-జఫర్‌గడ్

త్వరలో స్టేషన్‌గన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి శంకుస్థాపన, జఫర్‌గడ్ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రితో పాటు డయాలసిస్ సెంటర్లు ప్రారంభించడంతో పేదలకు అందుబాటులో వైద్య సేవలు అందుతాయని ఎమ్మెల్యే రాజయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం డయాలసిస్ సెంటర్, 108 అంబులెన్స్ ప్రారంభించడం జరిగింది. అనంతరం డిసిహెచ్ఎస్ జనగామ సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు మెరుగైన వైద్యం కొరకు ప్రభుత్వం లక్షల నిధులు మంజూరు చేసి, వారికి వైద్యం అందేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని ఏర్పాటు చేసిన డయాలసిస్ సెంటర్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, డిసిహెచ్‌స్ జిల్లా సూపరింటెండెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు, లింగాల గణపురం ఎంపీపీ జయశ్రీ, వైస్ ఎంపీపీ కనకయ్య, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, సర్పంచ్ బల్లెపు వెంకట నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు గోలి కవిత, మార్కెట్ డైరెక్టర్ రాజ్ కుమార్, గ్రామ కో-ఆర్డినేటర్ కన్నా సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎలక్టరల్ లిటరసీ క్లబ్ విద్యార్థులకు పోటీలు : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఎలక్టరల్ లిటరసీ క్లబ్ విద్యార్థులకు స్కిట్, పాటల, రచన పోటీలు నిర్వహించి, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బహుమతులను అందజేయనున్నట్లు, ఆయా పోటీల్లో విద్యార్థుల నుండి నామినేషన్‌లు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న వారిని ఒక కేటగిరిగా, డిగ్రీ ఆ పై చదువుతున్న వారిని ఇంకొక కేటగిరిగా నామినేషన్‌లను ఇవ్వొచ్చని పేర్కొన్నారు. ఇలా తయారు చేసే స్కిట్‌లు ఎక్కువగా యువ ఓటర్లను, పట్టణ ఓటర్లను ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొనేలా, ఏలాంటి ప్రలోభాలకు గురి కాకుండా నైతికంగా స్వేచ్ఛాయుత వాతారణంలో ఓటు వేసే విధానాలపై అవగాహన కలిగించేవిగా ఉండాలని సూచించారు. ఈ స్కిట్‌లలో జిల్లా స్థాయిలో మొదటి బహుమతికి రూ.10 వేలు, సర్టిఫికేట్, 2వ బహుమతికి 8 వేలు, సర్టిపికేట్, 3వ బహుమతికి రూ.5 వేలు, సర్టిఫికేట్, తెలుగు, హిందీ, ఇంగ్లీస్, ఉర్దూ భాషలలో దేనిలోనైనా చేయొచ్చన్నారు. రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతికి రూ.20 వేలు, ద్వితీయ బహుమతికి రూ.15 వేలు, తృతీయ బహుమతికి రూ.12 వేలతో పాటు ధృవీకరణ పత్రాలు అందిస్తారన్నారు. అదే విధంగా 9 నుండి 12వ తరగతి విద్యార్థులకు పద్యాలు, పాటల రచన పోటీలుంటాయని, వీటికి కూడా జిల్లా స్థాయిలో ప్రథమ బహమతి రూ.5 వేలు, ద్వితీయ రూ.4 వేలు, తృతీయ రూ.3 వేలతో పాటు ధృవీకరణ పత్రాలు అందిస్తారని, రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతికి రూ.10 వేలు, ద్వితీయ రూ.8 వేలు, తృతీయ రూ.5 వేలతో పాటు ధృవీకరణ పత్రాలు ఇస్తారని, పాటలు, పద్యాలు నాలుగు భాషలలో దేనిలోనైనా ఉండొచ్చని చెప్పారు. జిల్లా స్థాయిలో వచ్చిన అన్ని ఎంట్రీలను ఎన్నికల కమిటీ పరిశీలించి సెలెక్టు చేస్తుందని, జిల్లాలోని అన్ని పాఠశాలల, డిగ్రీ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు ఆయా కేటగిరిలలో వారి నామినేషన్‌లు అందించాలని ఆయన తెలియజేశారు.

సేవాలాల్ సేన 9వ ఆవిర్భావ సభ కరపత్రాల ఆవిష్కరణ



నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట మండల కేంద్రంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో సేవాలాల్ సేన 9వ ఆవిర్భావ సభ కరపత్రాలను మండల అధ్యక్షులు రమేష్ నాయక్ బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ సేన సంఘాన్ని 2015 సెప్టెంబర్ 9వ తేదీన హైదరాబాదులో జగద్గురు బాల్ బ్రహ్మచారి సంత్ తపస్వి శ్రీశ్రీశ్రీ రామ్ రావ్ మహారాజ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సేవాలాల్ సేన ఉద్యమాన్ని బలోపేతం చేయాలనే సంకల్పంతో 9న ఆవిర్భావ సభ గొప్పగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది. ఈ సభకు ప్రముఖ గిరిజన మేధావులు హాజరవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవలాల్ సేన మండల ఉపాధ్యక్షులు సుమన్, మండల అధికార ప్రతినిధి బానోత్ రమేష్, సేవలాల్ సేన మండల నాయకులు శ్రీను నాయక్, భీమ్ సింగ్ నాయక్, మల్కపేట గ్రామ అధ్యక్షులు సురేష్ నాయక్, బొమ్మకూర్ గ్రామ అధ్యక్షుడు కిష్టయ్య నాయక్, ఉపాధ్యక్షులు రాజు, నవీన్ ప్రధాన కార్యదర్శి రమేష్, ప్రచార కార్యదర్శి సురేష్, కోశాధికారి గణేష్, కార్యదర్శి సిద్ధులు గ్రామ కార్యవర్గ సభ్యులు, శేఖర్, దేవేందర్, పవన్ ,వెంకటి, కనుకయ్య ఈశ్వర్, మంజ నాయక్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణ వ్రతం



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలోని బడనాగారం గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని బుధవారం గ్రామంలో శ్రీకృష్ణ వ్రతాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్ర జలు సుభిక్షంగా ఉండాలని కోరారు.

పీవీఆర్ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-లింగాలఘనపురం



మండలంలోని వనపర్తి పివిఆర్ పాఠశాలలో బుధవారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్ పర్సన్ శ్రీలత రెడ్డి, సెక్రటరీ పి.వెంకట్ రెడ్డి ఉత్సవాలను అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పివిఆర్ మాట్లాడుతూ శ్రీకృష్ణుని గీతా బోధన నేటి ఆధునిక యువత అనుసరించదగిన మార్గమని తెలిపారు. పివిఆర్ పాఠశాలలో ప్రతి ఒక్క కార్యక్రమం విద్యార్థులందరికీ అవగాహనను కల్పిస్తూ,తమ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని ఉద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. చివరగా వేడుకలను ఉట్టి కొట్టడం కార్యక్రమంతో ముగించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, మీడియా ప్రతినిధులు పాల్గొని ఉత్సవాలను తిలకించారు.

దేవరప్పులలో...



శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా బుధవారం నిర్వహించారు.ఈ వేడుకలో చిన్న పిల్లలు శ్రీకృష్ణుడు, గోపికల వేశాధారణతో ఆకట్టుకొని, ఉట్టి కొట్టి శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ,ప్రిన్సిపాల్ స్వప్న, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిసిన జెడ్పీటీసీ గుడి

నవతెలంగాణ-లింగాలఘనపురం



హన్మకొండలోని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసంలో జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని కుందారం,కొత్తపల్లి,కళ్లెం, లింగాల ఘనపురం, పటేల్ గూడెం, చీటూరు, బండ్ల గూడెం, కిష్టగూడెం గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి హర్థిక శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలో పలు సమస్యలను వివరించారు. కలిసిన వారిలో వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీసీ సింహ గర్జన పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 10న హైదరాబాదులో నిర్వహించే బీసీ సింహ గర్జనను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు గుండగాని వేణు పిలుపు నిచ్చారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం ఎదురుగా అమరవీరుల స్థూపం వద్ద బీసీ సంక్షేమ సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు బసనబోయిన మురళీ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ సింహ గర్జన గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వేణు మాట్లాడారు. రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలకు రాబోయే శాసనసభ ఎన్నికల్లో అన్ని పార్టీలు అధిక సంఖ్యలో సీట్లు కేటాయించాలని కోరారు. హైదరాబాదులో సెప్టెంబర్ 10న తలపెట్టిన బీసీ సింహ గర్జనను విజయవంతం చేయాలని అన్ని కుల సంఘాలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి మహంకాళి భూపతి, నాయకులు ముదసాని సురేష్, బసనబోయిన రాజేష్ యాదవ్, బసరబోయిన మహేష్, నిమ్మల శేఖర్, మాచర్ల అరవింద్, బొల్లు మహేష్,చిట్టిబాబు, బసనబోయిన అజయ్, బొల్లు హరీష్ పాల్గొన్నారు.

గొడవలు వద్దు రాజీలు ముద్దు : ఎస్ఐ సతీష్

నవతెలంగాణ-నర్సింహులపేట

గొడవలు వద్దు రాజీలు ముద్దు అని స్థానిక ఎస్ఐ గండ్రాతి సతీష్ అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గొడవలు వద్దు-రాజీలు ముద్దు, వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవిత కాలం కొనసాగుతాయి. ఒక వేళ ఇంతటితో కలిసుంటామని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే సమసిపోతాయి... వివాదాలు కావాలా... రాజీలు కావాలా... మీరే తేల్చుకోండని అన్నారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ సెప్టెంబర్ సెప్టెంబర్ 9 వరకు జెఎఫ్‌సిఎం తొర్రూర్ కోర్టులో నేషనల్ లోక్ అదాలత్‌లో సద్వినియోగం చేసుకొని కేసులను పరిష్కరించు కోవాలని ఎస్ఐ సతీష్ తెలిపారు.

చెక్ డ్యాం పై నుండి వరదనీరు - రాకపోకలకు అంతరాయం



నవతెలంగాణ-గార్ల

బంగాళ ఖాతంలో అల్పపీడన ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు స్థానిక పాకాల చెక్ డ్యాం పై నుండి వరదనీరు ప్రవహిస్తుండడంతో ఈప్రాంతం గుండా రాక పోకలు నిలిచిపోయాయి. కాగ మొన్నటి వరకు తీవ్రమైన ఎండలతో వరి పంటలు, మిర్చి తోటలు ఎండకు ఎండిపోవడంతో అందోళనకు గురైన రైతులకు అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాలు భారీ ఊరటనిచ్చాయని అన్న దాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగైదు రోజుల క్రితం ఎండలకు వరి పంటలు, ముఖ్యంగా మిర్చి పంటలు ఎండిపోయి పంటలపై ఆశలు అడుగంటిన తరుణంలో తాజాగా కురుస్తున్న వర్షాలతో రైతులు ఊపిరి పీల్చుకోగా, పంటలకు పునర్ జీవనం లభించిందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కేసీఆర్, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రపటాలకు బుధవారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ నుండి సుమారుగా 20 కోట్ల రూపాయలు ప్రకటించిన సందర్భంగా పాలాభిషేకం చేయడం జరిగిందని, మండల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, కంబాలపల్లి సర్పంచ్ లక్ష్మణ్, మండల నాయకులు పాల్గొన్నారు.

గిరిజన హక్కులను కాలరాస్తున్న... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు : రవి నాయక్



నవతెలంగాణ-బయ్యారం

గిరిజన హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కాల రాస్తున్నాయని సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సేవాలాల్ సేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. అడవులు, అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం గత పార్లమెంటు సమావేశంలో అటవీ సంరక్షణ చట్టం-2023ను తీసుకొచ్చిందన్నారు. దీని వల్ల అడవుల పై ఆధారపడి జీవిస్తున్న కోట్లాది మంది గిరిజనులు అడవులకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాలు పూర్తిగా అమలు చేయకుండా గిరిజనులను మోసం చేస్తున్నదన్నారు. గిరిజనులకు గిరిజన బంధు అమలు చేస్తానని గత ఏడాది సెప్టెంబర్‌లో సీఎం కేసీఆర్ వాగ్దానం ఇచ్చి నేటికీ ఏడాది గడుస్తున్నా అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. మహబూబాబాద్ పట్టణంలో గిరిజనులు, పేదలు వేసుకున్న ఇంటి స్థలాల్లో వారికే హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సేవాలాల్ రైతు సేన మండల అధ్యక్షులు గుగులోతు నరేష్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా నాయకులు లక్ష్మ నాయక్, నాగ నాయక్, చిరంజీవి నాయక్, రామచంద్ర నాయక్ పాల్గొన్నారు.

అధికారమే లక్ష్యంగా పనిచేయాలి : ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-పెద్దవంగర

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పోచంపల్లి, మోత్య తండాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బీసు హరికృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలో అమలైన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేయాలని, బీఆర్ఎస్, బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుందూరు మదన్మోహన్ రెడ్డి, ఓరుగంటి సతీష్, కనుకుంట్ల నరేష్, పన్నీరు వేణు, ఆవుల మహేష్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం వినోద్ గౌడ్,బానోత్ భాస్కర్ నాయక్, భూక్యా పంతులు, సంతోష్, భూక్యా నవీన్, భూక్యా ప్రవీణ్, భూక్యా నరేష్ , భూక్యా నరసింహ, బానోత్ శ్రీను, నరేష్, నవీన్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

జంగాలపల్లి వరకు మంజూరైన బీటీ రోడ్డు సర్వే



నవతెలంగాణ-గంగారం

చింతగూడెం నుండి మహదేవుని గూడెం క్రాస్ రోడ్ వయా జంగాలపల్లి వరకు రెండు కోట్ల 40 లక్షల రూపాయలతో మంజూరైన బీటీ రోడ్డును ఐటీడీఏ ఏఈ రవి మంగళవారం పరిశీలించి సర్వే చేశారు. ఈ సందర్భంగా గంగారం బీఆర్ఎస్ మండలాధ్యక్షులు ఇరుప సూరయ్య మాట్లాడుతూ ఏజెన్సీ ప్రజల కష్టాలను తెలుసుకుని రోడ్డు మంజూరుకి సహకరించిన మంత్రి సత్యవతి రాథోడ్, ములుగు జిల్లా జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, రెడ్ కో చైర్మన్ సతీష్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిలకు మండల పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఈసం సమ్మయ్య, మండల ప్రధాన కార్యదర్శి, జంగాలపల్లి సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ నాయక్, ఇరుప బుచ్చయ్య, బానోత్ సుమన్, భోజ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భూపాల్ నాయక్ ఆధ్వర్యంలో ర్యాలీ

నవతెలంగాణ-నరసింహులపేట



మండల కేంద్రంలో భూపాల్ నాయక్ యువసేన ఆధ్వర్యంలోమ బుధవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా భూపాల్ నాయక్ యువసేన నియోజకవర్గ అధ్యక్షుడు అంగోత్ బాలకృష్ణ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం పాటుపడుతున్న భూపాల్ నాయక్ డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. డోర్నకల్ కాంగ్రెస్‌కి కంచుకోట అని కొందరి నాయకుల మూలంగా ఇన్ని రోజులు వెనుక పడటానికి కారణమైందని భూపాల్ నాయక్ టికెట్ కేటాయించినట్లయితే భారీ మెజార్టీతో గెలిపించి సోనియాగాంధీకి కానుకగా ఇస్తామన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-నర్సింహులపేట

పలు పార్టీలకు చెందిన నాయకుడు కోటగిరి చంద్రశేఖర్‌గౌడ్, మరి కొంతమంది నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు బీఆర్ఎస్ జిల్లా నాయకులు టేకుల యాదగిరి రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డోర్నకల్ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు రెడ్యా నాయక్ అని కొనియాడారు. ఈనెల 10న డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత సమక్షంలో భారీగా చేరికలు ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండలాధ్యక్షులు మెరుగు శంకర్ గౌడ్, వైస్ ఎంపీపీ దేవేందర్, సర్పంచులు హెంలీ నాయక్, సీతారాం నాయక్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు జగదీశ్వర్, మండల యూత్ అధ్యక్షుడు సురేష్ నాయక్, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు వంశి నాయక్, మాజీ వైస్ ఎంపీపీ, మండల నాయకులు వేముల రాంరెడ్డి, ఎంపిటిసి అనిల్, వివిధ గ్రామాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఓటుతోనే రాజ్యాధికారం : గుండగాని వేణు

నవతెలంగాణ-నెల్లికుదురు

బీసీల ఓటుతోనే రాజ్యాధికారం వస్తుందని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండాగాని వేణు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో బీసీల సింహ గర్జన విజయవంతం చేయాలని సంబంధిత వాల్‌పోస్టర్ ఆవిష్కరించే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన నిర్వహించబోయే హైదరాబాదులోని ఎల్బీనగర్‌లోని సరూర్ నగర్ స్టేడియం గ్రౌండ్ స్టేడియం గ్రౌండ్లోని నిర్వహించబోయే సింహ గర్జనను బీసీ సంఘం జాజుల శీనన్న జాతీయ అధ్యక్షుడు నిర్వహిస్తున్నాడని దీనికి ప్రతి బీసీ బిడ్డ తరలిరావాలన్నారు. అన్ని పార్టీల నేతలు ప్రతి పార్టీలో బీసీల సీట్లను పెంచాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు 60 అసెంబ్లీ సీట్లు బీసీలకు ఇవ్వాల్సిందేనని అన్నారు. ఇది మన ఆత్మ గౌరవ సభ అని దీనికి అనేక మంది తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్ గౌడ్, సలుగు హనుమంతు, రాళ్ల ప్రభాకర్, చీకటి జగదీష్, పుల్లు ముత్తయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలి







సీపీఎం ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-కురవి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని, అర్హులైన లబ్ధిదారులందరికీ పార్టీలకతీతంగా గృహలక్ష్మి, దళిత బంధును వెంటనే ప్రకటించాలని సీపీఎం పార్టీ మండల కార్యదర్శి మాలేడి కోటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెంచిన నిత్యవసర సరుకుల ధరలకు వ్యతిరేకంగా ఆ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని ఆలయ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి కోటయ్య, సుధాకర్‌లు పాల్గొని మాట్లాడుతూ దళిత బంధు, గృహలక్ష్మి అర్హులైన పేదలందరికీ ఇవ్వాలనే డిమాండ్‌తో మండలంలోని నేరడ గ్రామంలో ఆందోళన చేపట్టిన సీపీఎం పార్టీ నేరడ గ్రామ కార్యదర్శి జంగం ఉప్పలయ్యతో పాటు మరో ఐదుగురిని అరెస్టు చేసి జైలుకు పంపించి నిర్బంధం ప్రయోగించిన డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ విధి విధానాలను డోర్నకల్ నియోజకవర్గ ప్రజలందరూ గమనించాలని కోరారు. ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని,పేదలకు అందించే సంక్షేమ పథకాలను బీఆర్ఎస్, బీజేపీ నాయకులు వారి అనుచరులకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంధసిరి శ్రీనివాస్, బత్తిని వీరభద్రం, ఆటో యూనియన్ నాయకులు రాజు, ఎస్ఎఫ్ఐ నాయకులు గంధసిరి జ్యోతిబసు, హనుమ, ఆటో యూనియన్ నాయకులు భిక్ష, రమేష్, గంగ, లక్ష్మి, గంధసిరి పద్మ, కమలమ్మ పాల్గొన్నారు.

బయ్యారం : మండలంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ బుధవారం సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ మండలంలో అర్హులైన నిరుపేదలు ఎక్కువ శాతం నివసిస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినటువంటి గృహలక్ష్మి, దళిత, బీసీ బంధు, ఇళ్ళులేని పేదలకు ఇళ్ల స్థలాలు ప్రభుత్వమే కల్పించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. సామాన్య పేద ప్రజలకు అందుబాటులో లేకుండా నిత్యవసర సరుకుల ధరలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విపరీతంగా పెంచి పేదలను మరింత పేదలుగా గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గృహలక్ష్మి పథకంలో వివిధ నిబంధనలు పెట్టి అర్హులను ఆ పథకాలకు దూరం చేస్తున్నారని, కొత్త రేషన్ కార్డులు లేని కుటుంబాలు చాలా ఉన్నాయని అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని, ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నిత్యవసర సరుకులు ధరలు తగ్గించాలని, వ్యవసాయ కార్మికులకు సమగ్ర శాసన చట్టం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు మండ రాజన్న, నంబూరి మధు, వల్లాల వెంకన్న, రమేష్, పురుషోత్తం, రామ్ రెడ్డి, శ్రీను, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండలం కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని సీపీఎం ఆధ్వర్యంలో నిరసన నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీపీఎం కేసముద్రం మండల నాయకులు మాట్లాడుతూ ప్రజలకు భారంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. సామాన్యులు మధ్యతరగతి ఉన్నత శ్రేణి ప్రజల సైతం ధరల భారం తట్టుకోలేక పోతున్నారన్నారు. తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు తగ్గించి ప్రజలకు అందుబాటులో ధరలు ఉండేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. లేనియెడల ధరల భారంతో తీవ్ర అసంతృప్తితో ఉన్న ప్రజలు ప్రభుత్వాలను పడగొట్టే రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మోడం వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్, కె.నరసయ్య, ఆవుల వెంకన్న, సావిత్రి,గోడిశాల వెంకన్న సీఐటీయూ మండల కార్యదర్శి జల్లే జయరాజు, ఆరేపల్లి రాజు పోతురబోయిన ఉప్పలయ్య, మల్లెపాక యాకయ్య పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-పెద్దవంగర

అంగన్వాడీ ఉద్యోగులకు రూ.26 వేల కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత వంటి సౌకర్యాలు కల్పించాలని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు స్వరూప డిమాండ్ చేశారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను కేసీఆర్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ వీరగంటి మహేందర్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ టీచర్లకు వెంటనే గ్రాట్యుటీని చెల్లించాలని, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీల్లో ఖాళీగా ఉన్న పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, రిటైర్మెంట్ వయస్సు 60 సంవత్సరాలు నిర్ణయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో ఈ నెల 11 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. అనంతరం సమ్మె నోటీసులు తహశీల్దార్‌కు అందజేశారు. కార్యక్రమంలో యాకలక్ష్మీ, మంజుల, మమత, యాదమ్మ, కనకదుర్గ, యామిని తదితరులు పాల్గొన్నారు.





సెప్టెంబర్11నుండి నిరవధిక సమ్మె...

మరిపెడ : అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పర్మినెంట్ చేయాలని తెలంగాణ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ సైదులు, మరిపెడ ఎస్సై దూలం పవన్ కుమార్‌లకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సంపూర్ణ మాట్లాడుతూ సెప్టెంబర్ 10 నాటికి అంగన్వాడీ సమస్యలను తెలంగాణ ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని లేనియెడల సెప్టెంబర్ 11 నుండి సీఐటీయూ, ఏఐటీయూసీ అనుబంధ సంఘాల జేఏసీల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమ్మెకు రాష్ట్ర ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు మంద పుష్ప, ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల జ్యోతి, నాయకురాలు అనబత్తుల రేణుక, గుమ్మడి కళమ్మ, సింతోజ్ లక్ష్మి, ముదిరెడ్డి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ మండలం అభివృద్ధికి ప్రణాళిక : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్ కార్యక్రమం క్రింద గంగారం మండలం ఎంపిక చేసినందున వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర ప్రభుత్వ అధికారులు నీతి ఆయోగ్ సిఈఓ సుబ్రహ్మణ్యం, సెక్రెటరీ రాధ పాల్గొనగా కలెక్టర్ మండల స్థాయి అధికారులతో పాల్గొన్నారు.అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ అభివృద్ధికి నోచుకోని వెనుకబడిన ప్రాంతాలుగా భారతదేశంలో 500 గుర్తించడం జరిగిందని, అందులో తెలంగాణ రాష్ట్రంలో 10 మండలాలు ఉండగా జిల్లాలో గంగారం ఒకటన్నారు. మండల సమగ్ర అభివృద్ధి పై సంబంధిత 39 అంశాలపై అధికారులతో సమీక్షించారు.గంగారం మండల అభివృద్ధి పై ప్రస్తుత అభివృద్ధి నివేదికను త్వరితగతిన అందించాలన్నారు. భవిష్యత్ కార్యకలాపాల కొరకు చేపట్టవలసిన అభివృద్ధిపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ఇవ్వాలన్నారు. విద్య, వైద్యం, విద్యుత్, త్రాగునీరు, రహదారులు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాల్సి ఉందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ప్రగతిలో బాలల ఆరోగ్యం, మరుగుదొడ్ల సౌకర్యాలు, ఇంటింటికి త్రాగునీరు సరఫరా పలు అంశాలపై దృష్టి పెట్టి సమూల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సిపిఓ సుబ్బారావు, డిఆర్‌డిఓ సన్యాసయ్య, పిహెచ్‌సి డాక్టర్ ప్రత్యూష, ఎంపీడీఓ అపర్ణ, సిడిపిఓ నీలోఫర్ అజ్మీ, వ్యవసాయ మండల అధికారి ఉదయ్, మండల ఉద్యాన అధికారి విష్ణు, మిషన్ భగీరథ ఏఈ గణేష్, పంచాయతీ రాజ్ ఏఈ యస్వంత్, ఏపిఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యాభారతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-మహబూబాబాద్

కృష్ణాష్టమి సందర్భంగా మహబూబాబాద్ జిల్లాలోని జమాండ్లపెల్లి విద్యా భారతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ విజిత ప్రభాకర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విజితా ప్రభాకర్ రావు మాట్లాడుతూ కృష్ణా గోపికలు భారత సంస్కృతి, సంప్రదాయాలు ఉన్నతిని చాటిన చరిత్ర ఘనమైనది అన్నారు కృష్ణాష్టమి సందర్భంగా బాలికలు గోపికలు,పిల్లలు కృష్ణుని వేషధారణతో అలరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరోత్తమ రెడ్డి, ఉపాధ్యాయులు ప్రదీప్, శ్రీనివాస్, సరిత, యాసిన్, రషీద్, నాగరాజు, మణికంఠ, వెంకటేష్, ఉమ, సుస్మిత, ప్రియాంక, కళ్యాణి, మౌనిక, లక్ష్మి, చందన, హెప్సిబా, రమాదేవి, స్వాతి, శ్రావణి, ఖాసీరాం, రాము, మోహన్, యాకయ్య, వీరన్న విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలలో...



కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభోవంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ పురం భూపాల్ రెడ్డి తెలిపారు. కృష్ణ అష్టమి సందర్భంగా బుధవారం చిన్నారులు గోపిక, రాధా కృష్ణ వేశధారణాలతో అలరించారు అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పురం భూపాల్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ప్రీతీ రెడ్డి, డైరెక్టర్ ఆవుల శ్రీనివాస్ లు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

మున్సిపల్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి

తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రామయ్య



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 146 మున్సిపాలిటీలలో పనిచేస్తున్న సుమారు 75 వేల మంది కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే పర్మినెంట్ చేయాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.రామయ్య అన్నారు.తెలంగాణ ప్రగతిశీలా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మహబూబాబాద్ జిల్లా ప్రథమ మహాసభ బుధవారం తొర్రూరులోని తిరుమల ఫంక్షన్ హాల్‌లో మంగళపల్లి ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామయ్య మాట్లాడుతూ ప్రధానమంత్రి పొగడ్తలు గానీ, సీఎం సన్మానాలు గానీ మున్సిపల్ కార్మికుల కడుపులు నింపవని వారి వేతనాలను పెంచి, ఉద్యోగాలు పర్మినెంట్ చేసినప్పుడు మాత్రమే వారి జీవితాల్లో నిజమైన ఆనందం కలుగుతుందన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని ఆదేశించినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. మీ ఎన్నికలే తప్ప మా గోడు పట్టించుకోరా అని ప్రతి కార్మికుడు ప్రధాన రాజకీయ పార్టీలను ముఖ్యంగా అధికార పార్టీలను నిలదీయాలని, అందుకోసం ఐక్యంగా ఉద్యమించి తమ డిమాండ్లను సాధించుకోవాలని రామయ్య పిలుపు నిచ్చారు. అనంతరం భారత కార్మిక సంఘాల సమాఖ్య మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు అవసరమగు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి సబ్బులు, కొబ్బరి నూనెలు, రక్షణ పరికరాలను సకాలంలో అందించాలని లేదంటే ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. యూనియన్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి రవి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలోని మున్సిపల్ కార్మికులందరికీ సౌకర్యాలను మెరుగుపరచాలని, వాళ్ళు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెలవులను అమలు చేయాలని, బకాయిలు చెల్లించాలని, అర్హులైన మున్సిపల్ సిబ్బందికి డబల్ బెడ్రూమ్స్ ఇవ్వాలని కోరారు.

నూతన కమిటీ ఎన్నిక...

ఈ జిల్లా ప్రథమ మహాసభలో మహబూబాబాద్ జిల్లా తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కొత్తపల్లి రవి, జిల్లా అధ్యక్షులుగా ఏర్పుల మహేందర్(తొర్రూర్), ఉపాధ్యక్షులుగా భానోతు రాములాల్ (మరిపెడ బంగ్లా), ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్ (డోర్నకల్), సహాయ కార్యదర్శిగా పుచ్చకాయల శ్రీను(మహబూబాబాద్), కోశాధికారిగా అరవపల్లి వెంకన్న (తొర్రూర్)లతోపాటు కార్యవర్గ సభ్యులుగా మంగళపల్లి ప్రసాద్, డి. గోపాల్, శివాజీ, మంగళపల్లి నరసింహ, బస్సు లక్ష్మి, బొమ్మరబోయిన కుమార్లను ఎన్నుకున్నారు. అనంతరం మున్సిపల్ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై చేసిన పలు తీర్మానాలను మహాసభ ఆమోదించింది.

కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణ కేంద్రంలోని 8వ వార్డుకు చెందిన పలువురు మహిళలు బుధవారం కాంగ్రెస్ పార్టీ మహిళా మండలి ఉపాధ్యక్షురాలు శీలం హరిత, సీనియర్ నాయకురాలు రాణి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరినట్లు వారు తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన వారికి పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి పార్టీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రూప, సోనీ, మహమ్మద్ షర్మ, మొహమ్మద్ రజియా, భాగ్యలక్ష్మి, శారద, స్వప్న, గీత, లక్ష్మిలు ఉన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తానని, పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఝాన్సీ రెడ్డి పిలుపు నిచ్చారు.

బీటీ రోడ్లకు 9 కోట్లు మంజూరు : సర్పంచ్



నవతెలంగాణ-నరసింహులపేట

ఐటీడీఏ పరిధిలో బీటీ రోడ్ల నిర్మాణానికి దంతాలపల్లి, నర్సింహులపేట, మండలాలకు రూ. 9కోట్ల 32 లక్షలు మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, సత్యవతి రాథోడ్‌లకు బీఆర్ఎస్ నాయకులు, దాట్ల సర్పంచ్ కొమ్మినేని రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు వెంకట్ నారాయణ, సుస్మిత, ఇమ్మడి సంధ్యతో పాటు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు కళాశాలలోని మైదానంలో పెరిగినటువంటి పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కోటేష్, ఎన్ఎస్ఎస్ పిఓ సంతోష్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి శర్మ పరామర్శ

నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన చెరుకు నర్సమ్మ(84) వృద్ధాప్యంతో బుధవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చిలుక బిక్షపతి మృతురాలి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తల కుటుంబాలకు పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చెరుకు యాకయ్య, చిలుక రజిత, చెరుకు యాకయ్య, చెరుకు ఎల్లయ్య బంగారు వెంకన్న, గణపురం సోమయ్య, చిలుక బిక్షం తదితరులు పాల్గొన్నారు.

బిచ్చాలు మృత దేహానికి ఘన నివాళులు

నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోని కొత్తపేటకు చెందిన భానోత్ బిచ్చాలు రోడ్డు ప్రమాదంలో మరణించగా బుధవారం అతని మృత దేహాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత సందర్శించి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, భూక్య ప్రవీణ్ నాయక్ పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి విద్యార్థి మృతి



నవతెలంగాణ-మరిపెడ

తల్లి మందలించిందని మనస్థాపానికి గురైన ఓ విద్యార్థి పురుగుల మందుతాగి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. మరిపెడ మండలం వీరారం గ్రామ శివారు జీనియ తండాలో జరిగింది.వివరాలు గుగులోతు దూప్‌సింగ్ వినోద దంపతుల కూతురు వర్షిత (10) అదే తండాలో ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతుంది. తోటి పిల్లలతో కలిసి ఆడుకోవటానికి వెళ్ళింది. ఆలస్యంగా ఇంటికి రావడంతో తల్లి మందలించింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన బాలిక, ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. దీంతో జీనియ తండాలో విషాదంనెలకొంది.దీనిపై పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం.

సానుభూతిపరులు, మిలిటెంట్లకి డీఎస్పీ కౌన్సిలింగ్



నవతెలంగాణ-బయ్యారం

రానున్న ఎలక్షన్ సందర్భంగా బుధవారం మండల సర్కిల్ పరిధిలోని మావోయిస్టు సానుభూతిపరులను, లొంగిపోయిన మావోయిస్టులు, మిలిటంట్స్‌గా గతంలో పని చేసిన వారిని పోలీస్ స్టేషన్‌కి పిలిపించి వారి యొక్క ప్రస్తుత పరిస్థితులను కుటుంబ వివరాలను తెలుసుకొని వారికి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ సత్యనారాయణ మాట్లాడుతూ ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే స్థానిక సిఐకు తెలియజేయవచ్చని, వాటిని చట్టపరిధిలో పరిష్కరించడానికి పోలీసు సహకరిస్తుందన్నారు. సంఘవిద్రోహక శక్తులకు సహకరించవద్దని, మావోయిస్టులుగానీ, అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే, ఏలాంటి సమాచారం ఉన్న సంబంధిత అధికారులకు చెప్పాలన్నారు. యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని, పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, మీ భద్రత మా బాధ్యత అని వారికీ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బయ్యారం సీఐ బాబు రావు, ఎస్సై ఉపేందర్‌లు పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ చంద్రమోహన్



నవతెలంగాణ-గార్ల

ప్రజల సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తూ ఫ్రెండ్లి పోలీసు విధానాన్ని మరింత చేరువ చేయాలని జిల్లా ఎస్పీ జి.చంద్రమోహన్ అన్నారు. స్థానిక రక్షకభట నిలయాన్ని బుధవారం జిల్లా ఎస్పీ జి.చంద్రమోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీసు స్టేషనులో రికార్డులను పరిశీలించి ఎస్సై బానోత్ వెంకన్నను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషను పరిసరాలను పరిశీలించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు.

నేటి పాదయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మహదేవపూర్

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతంగా జరిగి మొదటి వార్షికోత్సవం అవుతున్న సందర్భంగా సెప్టెంబర్ 7వ తేదీన దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున పాదయాత్రలు చేయాలని ఏఐసీసీ ఆదేశించింది. 7వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలో హనుమాన్‌గుడి నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సాయంత్రం 5 గంటలనుంచి 6 గంటల వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని బ్లాక్ కాంగ్రెస్ మహాదేవపూర్ అధ్యక్షుడు కోట రాజబాబు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథిగా, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే, శ్రీధర్‌బాబు పాల్గొంటున్నారని, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నియోజకవర్గానికి రూ.56 కోట్లు

సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి



నవతెలంగాణ-ములుగు

ములుగు నియోజకవర్గ అభివృద్ధికి రూ.56 కోట్ల నిధులు కేటాయించడం సంతోషకరమని, ముఖ్యమంత్రి కెసిఆర్‌కు జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ధన్యవాదాలు తెలిపారు. బుధవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గానికి ఎస్‌డీఎఫ్ ద్వారా రూ.56 కోట్లను ముఖ్యమంత్రి కేసీఆర్ నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించడం సంతో షకరమని, ఈనిధుల కేటాయింపు మూలంగా నియోజకవర్గంలోని గ్రామాల మధ్య లింక్ రోడ్లు అభివృద్ధి చెంది పూర్తిస్థాయిలో రవాణా సౌకర్యాలు సులభతరం కానున్నయని తెలిపారు. నిధులు కేటాయింపునకు సహకరించిన ములుగు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

పాత్రికేయులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-కాటారం

కాటారం మండలంలో పనిచేస్తున్న పత్రికా విలేకరులను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులను శాలువాతో సన్మానించి పెన్నులను బహుమతిగా అందించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్‌రెడ్డి, కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్యలు మాట్లా డుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచే జర్నలిస్టుల విధి నిర్వహణ గొప్పదని పేర్కొన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆశాభావం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జర్నలిస్టుల సమస్యలు తీరుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జాడి మహేశ్వరి రమేష్, సర్పంచ్‌లు అజ్మీర రఘురాం నాయక్, అంగాజల అశోక్ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్, చీమల వెంకటస్వామి, చీమల రాజు, వార్డు సభ్యులు కొట్టే శ్రీహరి, కొట్టే ప్రభాకర్, కొట్టె జనార్ధన్, పసుల మొగిలి, చీర్ల తిరుపతిరెడ్డి, జాగిరి రాజబాబు గౌడ్, జాగిరి శ్రీనివాస్ గౌడ్ కిరణ్, బాలాజీ, పాత్రికేయులు వేముల బొర్రాజు, కొట్టే శ్రీశైలం, ఎంఎల్ఎన్ మూర్తి, అరిగెల జనార్ధన్, గైని రమేష్, దావు రాంరెడ్డి, పెండ్యాల రంజిత్, గంట దేవదాసు, ఈర్నాల సుమన్, మెండ మల్లేష్, సిరిసిల్ల నరేష్, మంత్రి రాజ బాపు, గోనె సుధాకర్, గజ్జల రాజు, వంగల దేవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజీ 85 గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాజెక్టులోని లక్ష్మి(మేడిగడ్డ) బ్యారేజీ గేట్లను బుధవారం అధికారులు ఎత్తారు. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో వరద నీరు వచ్చి చేరుతుంది. ఈక్రమంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు వరద నీరు రావడంతో జలకళ సంతరించుకుంది. బ్యారేజీలో 85 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పూర్తి గేట్లను ఎత్తి 307590 క్యూసెకుల నీటిని వదులుతున్నారు. బ్యారెజికి ఎగువ నుంచి 307590 క్యూసెక్కుల వరద వస్తుంది. ప్రస్తుతం 100 మీటర్ల గాను 93.00 మీటర్ల నీటి నిల్వ ఉంది. అటు అన్నారం (సరస్వతీ) బ్యారేజీ వద్ద 39 గేట్లు ఎత్తి నీటి విడుదల చేస్తున్నారు. అన్నారం బ్యారేజీ ఇన్ ఫ్లో 92711 క్యూసెక్కులు, ఔట్ ఫ్లో 146544 క్యూసెక్కులుగా కొనసాగుతోంది. బ్యారేజీ పూర్తి సామర్థ్యం10.87 టీఎంసీలకు గాను ప్రస్తుత నీటి మట్టం 3.636 టీఎంసీలుగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు గోదావరికి వరద ప్రవాహం పెరుగుతుంది. దిగువన ఉన్న గోదావరి తీర ప్రాంత ప్రజలను, చేపల వేటగాళ్లను వెళ్లవద్దని అధికార యంత్రాంగం అప్రమత్తం చేసింది. ప్రజలకు ప్రమాదం జరగకుండా చూడాలని ఇప్పటికే సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. జాగ్రత్తగా అనుక్షణం పరిస్థితిని సమీక్షించడానికి అధికారులు అందుబాటులో ఉన్నారు.

సీసీ నాగరాజును వెంటనే సస్పెండ్ చేయాలి



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఐకెపీ సీసీ నాగరాజును వెంటనే సస్పెండ్ చేయాలని నిరసిస్తూ మల్హర్, కాటారం మండలాల వీఓఎలు బుధవారం మండలంలోని కొయ్యూర్ ఐకేపీ కార్యాలయం ముందు నిరసన, ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా బాధితురాలు తాడిచెర్ల వీఓఏ చల్లా పద్మ మాట్లాడారు. సిసి నాగరాజు తనపై వాట్సాప్ గ్రూపులో అసభ్యకరమైన మెసేజ్ పెట్టారని కన్నీరుమున్నీరైంది.మెసేజ్ చేసిన వాట్సాప్ గ్రూపులో తమ శాఖకు సంబంధించిన సిబ్బందితోపాటు, ఉన్నతాధికారులు ఉన్న విషయాన్ని మరచిపోయి నీవు వీలు చూసుకొని న వద్దకు రావాలని, నీవు డ్యూటీ చేయాలని రాత్రి 8 గంటల ప్రాంతంలో అసభ్యకరంగా మెసేజ్‌లు పెట్టడంతో తాను మనస్తాపానికి గురై ఆత్మహత్యకు సైతం సిద్ధమైనట్లుగా వాపోయింది. మహిళ విఓఏ పద్మపై సిసి నాగరాజు బూతులతో కూడిన మెసేజ్ లు పెట్టడం సరికాదని, అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలని విఓఏ సంఘాల అధ్యక్షులు అక్కల ప్రమిలా, చెంద్రశేఖర్ తీవ్రంగా ఖండించారు. వాట్సాప్ గ్రూపులో ఐకెపి ఉన్నతాధికారులు సిసి బాగోతాన్ని చూశారు కాబట్టి వెంటనే సస్పెండ్ చేసి, పద్మకు బహిరంగంగా క్షమాపణ చెప్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే విధులకు బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఓఏ రాజయ్య, రాజు, అంజలి, సరితా, భిక్షపతి, స్వప్న, కళావతి, మహేష్, సృజన తోపాటు దాదాపు 30 మంది విఓఏ లు పాల్గొన్నారు.

చండుపల్లి వాగుపై హై లెవెల్ వంతెన బ్రిడ్జి నిర్మించాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ మండలం చండుపల్లి వాగు ఉప్పొంగుతోంది. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వాగులోకి భారీగా వరద నీరు చేరింది. మళ్లీ అటు సరస్వతీ బ్యారేజ్ గేట్లు తెరవడంతో వాగు ఉప్పొంగడంతో అన్నారం, చండుపల్లి నాగపెల్లి మదుల పల్లెంకుంట్ల గ్రామాల ప్రజలకు రాకపోకలు నడవకపోవడంతో ఈగ్రామాల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందుకే ప్రభుత్వం వెంటనే స్పందించి ఈవాగు పైన హై లెవెల్ వంతెన బ్రిడ్జి కట్టించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని గ్రామ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జాడిరాజ్ సడవల్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి వర్షాకాలం ఈవాగు వలన అనేక ఇబ్బందులు పడుతున్నామని ప్రజాప్రతినిధులకు, అధికారులకు చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.

ఎస్సీల దామాషా ప్రకారం

దళితబంధు మంజూరు చేయాలి

జిల్లా కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో ఉమ్మడి ఎస్సీ కులాలలో మెజార్టీ గల ఎస్సీలకు దామాషా ప్రకారం దళితబంధు మంజూరు చేసి అర్హులకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ బుధవారం జిల్లా కలెక్టరర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందువరుసలో వ్యవసాయ కూలీలకు అవకాశం కల్పించాలని, ప్రభుత్వం అందించే దళిత బంధు పేద వర్గాలకు అందే విధంగా చూడాలని, ఇదే క్రమంలో ఎస్సీల జనాభా దామాషా ప్రకారం మంజూరు చేయాలని, మండల కేంద్రంలో ఇప్పటివరకు చాలామంది మాదిగ లు వెనుకబడి ఉన్నారని వారికి సరైన ఉపాధి లేక వ్యవసాయ భూములు లేక కూలి నాలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. దళితులపై దృష్టిసారించి ఆదుకోవాలని కోరారు.

అభివృద్ధిని చూసి ఆదరించండి : ఎమ్మెల్యే గండ్ర

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-గణపురం

బీఆర్ఎస్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు తమ పార్టీలోకి రావాలని, అభివృద్ధిని చూసి తమను ఆదరించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంక టరమణారెడ్డి తెలిపారు. గణపురం మండల కేంద్రంలో వడ్డెర కులస్తులు 200 మంది కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సమక్షంలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సం క్షేమ కార్యక్రమాలు చేపట్టాడని, భూపాలపల్లి నియోజకవర్గంలో తాను కూడా ప్రతి కార్యకర్తకు అందు బాటులో ఉంటూ వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటున్నానన్నారు, తమ కార్యకర్తపై ఈగ వాలిన సహించేది లేదన్నారు. ఇతర పార్టీల నుండి చేరిన వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు బత్తుల రవి, మండల అధ్యక్షుడు శివరాత్రి సారయ్య, కుల పెద్దమనిషి దండుగుల రవీందర్ తదితరులు చేరారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి



వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ పో లుసాని లక్ష్మీ నరసింహారావు సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఓదాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం: ఎమ్మెల్యే సీతక్క

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-ములుగు

కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కన్నాయి గూడెం మం డలం లోని సర్వాయి చిట్యాల గ్రామ సర్పంచ్ ఆలం శారదచిరంజీవితో పాటు వార్డు మెంబర్‌లు సోయం లక్ష్మయ్య, ఆలం వెంకటేష్ సుధాకర్, బంధం జయరాజు, ఆలం మహేష్ కంఠం రాఘవులు, కంఠం శైలజ, స్వర్ణలత లు సీతక్క సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ లో చేరిగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గడిచిన 10 ఏండ్ల కెసిఆర్ పాలనలో ఒక్క పేదవాడికి చేసింది ఏమీలేదని తెలంగాణ వస్తే మన బ్రతుకులు మారుతాయి మన బాధలు తీరుతాయి మన కష్టాలు పోతాయని నమ్మిన ప్రజలను కెసిఆర్ నట్టేట ముంచిన పరిస్థితి తెలంగాణలో దాపురించిందన్నారు. పేదల కష్టాలు తీరాలంటే, సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి, అధికారంలోకి రావడం కోసం ఒక్క అవకాశం తెలంగాణ ప్రజలు ఇవ్వాలని సీతక్క అన్నారు. ఈకార్యక్రమం లో మండల అధ్యక్షులు ఎండి అప్సర్ పాషా, మండల ఇన్‌ఛార్జ్ జాడి రాంబాబు, ములుగు మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్, ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్షపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సునార్కని రాంబాబు, ఏటూరు ఎంపీటీసీ చిట్యాల శైలజ అరుణ్‌కుమార్, మండల యూత్ నాయకులు దుర్గం ప్రభాకర్ మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గంధర్ల నర్సింగాపూర్, భూపతిపూర్ ములుగు మండల ఉపాధ్యక్షులు అర్షం రఘు, ఉపసర్పంచ్ ఆలం జంపయ్య, బంధం రాఘవులు, జనగాం వెంకట్, ఓరుగంటి అనిల్, యూత్ నాయకులు లక్కీ, ముస్తఫాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

జంపన్నవాగు, ముంపు ప్రాంతాల పరిశీలన

నవతెలంగాణ-తాడ్వాయి

వర్షాల పట్ల ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. బుధవారం మేడారం, చింతల్ క్రాస్ వద్ద జంపన్న వాగు ఉధృతి, ముంపు గ్రామాలను పర్యటించారు. పడిగాపూర్, ఎల్బాక గ్రామాల ప్రజలు ఈవర్షాకాలం ఇబ్బందులు ఎదురవుతున్నాయని క్రాస్ వద్ద జంపన్న వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కలెక్టర్‌ను కోరారు. మేడారంలోని ఆర్అండ్‌బి, ఐడిబిఐ గెస్ట్‌హౌస్ లో ఇటీవల భారీ వర్షాల కారణంగా నీరు చేరి పాడైపోయిన ఫర్నిచర్ ఎలక్ట్రిసిటీ వస్తువులను పరిశీలించి పునరుద్ధరణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. ఈసందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని మేడారం జంపన్నవాగు ముంపు ప్రాంతాల గ్రామాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. మేడారం జంపన్నవాగు ఉధృతి ఏసమయంలోనైనా పెరిగే ప్రమాదం ఉందన్నారు. జంపన్నవాగు పరిసరాల్లోని వ్యాపారులను, గ్రామస్తులను అప్రమత్తం చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. వీరి వెంట జిల్లా వైద్యాధికారి, మండల ప్రత్యేక



అధికారి అల్లెం అప్పయ్య, డిపిఓ వెంకయ్య, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఎంపిడిఓ సత్యాంజనేయప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ సురేష్‌బాబు, ఎంపీఓ జాల శ్రీధర్, ప్రోటోకాల్ అధికారి బొప్ప సమ్మయ్య మేడారం పంచాయతీ కార్యదర్శి కొర్నెబెల్లి సతీష్, జూనియర్ అసిస్టెంట్లు చంద ప్రవీణ్, జనగాం సాంబశివరావు, ఆర్ఐ సునీల్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలి:కలెక్టర్ ఇలా త్రిపాఠి



పోషణమాస గోడపత్రికల ఆవిష్కరణ

నవతెలంగాణ-ములుగు

పోషణమాస ఉత్సవాలలో రక్త హీనతతో బాధ పడుతున్న గర్భిణీలు, బాలింతలు, చిన్నారులను గుర్తించి ఆరోగ్య పరిరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు.బుధవారం కలెక్టర్ తన ఛాంబర్ లో మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణమాస గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుండి 30వ తేది వరకు పోషణ మాసోత్సవాలను నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారుల్లో తీవ్ర పోషణ, అతి తీవ్ర లోపంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతను, బిడ్డ జన్మించిన మొదటి గంటలోపు ముర్రుపాల ప్రాముఖ్యత, పిల్లలకు ఆరు నెలల వయసు వరకు తల్లిపాలను మాత్రమే ఇవ్వడం, రెండున్నర సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అదనపు ఆహారాన్ని అందించేలా అవగాహన కల్పించాలన్నారు. చిరుధాన్యాలు, తృణధాన్యాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిం చాలన్నారు. మహిళలు, పిల్లలకు రక్త పరీక్షలు నిర్వహించడం, తగు జాగ్రత్తలు తీసుకోవడం తదితర వాటిపై వివరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు.

సెప్టెంబర్ 15న టెట్ పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు



నవతెలంగాణ-ములుగు

సెప్టెంబర్ 15న జిల్లాలో టెట్ పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఇన్‌చార్జి డిఎస్ వెంకన్న అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో టెట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ టెట్ పరీక్షల నిర్వహణ కట్టుదిట్టంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెప్టెంబర్ 15న ఉదయం 9.30 గంటల నుంచి 12 గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు రెండవ పేపర్ ఉంటుందని కలెక్టర్ అన్నారు.టెట్ పరీక్షల కోసం జిల్లా లో 8 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉదయం నిర్వహించే మొదటి పరీక్షకు 1892 మంది అభ్యర్థులు, మధ్యాహ్నం నిర్వహించే రెండవ పరీక్షకు 1295 మంది అభ్యర్థులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రం సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేయాలని అన్నారు. ప్రశ్న పత్రాల తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు.. ఈ సమావేశంలో ఆర్డీఓ కే సత్యపాల్ రెడ్డి, అదనపు ఎస్పీ సదానందం, డిఈఓ పాణిని, డిఈ ఎలక్ట్రిసిటీ నాగేశ్వరరావు, ఆర్టీసీ స్టేషన్ మేనేజర్ నరసింహయ్య, కలెక్టరేట్ కార్యాలయ ఏఓ ప్రసాద్, సూపరింటెండెంట్ రవీందర్, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్ అప్పని జయదేవ్, డిసిఈబి అసిస్టెంట్ సెక్రటరీ విక్రమ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపై నారాయణ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు సరికాదు

నవతెలంగాణ-మల్హర్ రావు



కాటారం పీఏసీఎస్ ఛైర్మెన్ చల్ల నారాయణరెడ్డి ఇటీవల ఆత్మీయ సమ్మేళనం సభలో ఇతర నాయకుల ప్రోద్బలంతో మంథని నియోజక వర్గ అభ్యర్థి పుట్ట మధుకర్‌పై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడటం సరికాదని, ఇట్టి వ్యాఖ్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు, తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు నారాయణరెడ్డి అధిష్టానం చెప్పినట్లుగా ఎవరికి బీఆర్ఎస్ టికెట్ ఇచ్చినా కలసి పని చేస్తామని టికెట్ రాకపోయే సరికి పుట్టపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటన్నారు. మొన్నటి వరకు పుట్టతో తిరిగి ఇప్పుడు ఇలా మాట్లాడటం సరికాదన్నారు. ఈకార్యక్రమంలో కాళేశ్వరం డైరెక్టర్ బండి రాజయ్య, మహిళ అధ్యక్షురాలు చంద్రకళ, కొప్సన్ ఆయూబ్ ఖాన్, మంథని మార్కెట్ డైరెక్టర్లు అజ్మీరా సమ్మయ్య, నాయకులు యాదగిరిరావు, మల్లేష్, సాంబయ్య సదానందం, భాద్రపు సమ్మయ్య, సమ్మిరెడ్డి, ముత్తయ్య పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ సాధనకై కొనసాగుతున్న రిలే దీక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్



రెవెన్యూ డివిజన్ సాధనకై మహదేవ్‌పూర్ మండల కేంద్రంలో రిలే నిరాహార దీక్ష బుధవారం ఎనిమిదవ రోజుకు చేరింది. ఈదీక్షలో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు సాగర్ల రాజు, పోత మొగిలి నారిశెట్టి మధు, కూర తోట మధుకర్, అల్లం కొండ విజయ్, పిడుగు నరసింహులు, సాధన కమిటీ సభ్యులు నల్లభుగా ధర్మన్న, చెన్నూరు వెంకటయ్య మోటం వెంకటేశ్వర్లు, వడ్లబ్రహ్మం కొరపల్లి శంకర్రావు తుటిచర్ల దుర్గయ్య, సమ్మయ్య అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన జెడ్పీ చైర్‌పర్సన్



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా కేంద్రంలోని జెడ్పీ కార్యాలయంలో జెడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి ములుగు జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎనిమిది మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధి నుండి మంజూరై రూ.2లక్షల 51 వేల చెక్కులను బుధవారం లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజలు సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈకార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోరిక విజయరామ్ నాయక్, స్థానిక ఎంపిటిసి గొర్రె సమ్మయ్య ఆత్మ చైర్మన్ చక్రపాణి, చెన్న, విజయ్, బైకాని సాగర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా కృష్ణవేణినాయక్ దరఖాస్తు



నవతెలంగాణ-ములుగు

బీజేపీ ములుగు నియోజకవర్గ శాసన సభ్యురాలు అభ్యర్థిగా అజ్మీర కృష్ణవేణినాయక్ బుధవారం దరఖాస్తు తీసుకున్నారు. టికెట్ ఆశిస్తున్న కృష్ణవేణి నాయక్ బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయం నుండి బయలుదేరి గట్టమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. తరువాత హైదరాబాద్ లోని రాష్ట్ర బిజెపి కార్యాలయం కు వెళ్లిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీరా కృష్ణవేణి నాయక్ నియోజకవర్గ శాసన సభ్యురాలు అభ్యర్థిగా దరఖాస్తు సమర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మండల విజయ్ కుమార్ రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు కర్ర సాంబశివ రెడ్డి, శివగాని స్వప్న, జిల్లా ప్రచార కార్యదర్శి రుద్రారపు సురేష్, సీనియర్ నాయకులు మండల వెంకట రమణారెడ్డి, వైద్యుల తిరుపతి రెడ్డి, బాణాల రాజ్‌కుమార్, వెంకటాపూర్ మండల అధ్యక్షులు కారుపోతుల యాదగిరిగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కన్నబోయిన వీరేందర్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పచ్చిమట్ల తిరుపతి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రమేష్, యువ మోర్చా మండల అధ్యక్షులు గంగుల రాజ్ కుమార్, కారుపోతుల దేవేందర్, వెళ్ళముకొండ వినోద్, బుర్ర మహేష్, పైడకుల మల్లేష్, గొల్లపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు దాసరి సమ్మయ్యకు సత్కారం



నవతెలంగాణ-ములుగు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ములుగులో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వృక్ష శాస్త్ర సహాయ ఆచార్యులు డాక్టర్ దాసరి సమ్మయ్యకి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈసమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల పిన్సిపాల్ డాక్టర్ కొప్పుల మల్లేశం మాట్లాడుతూ కళాశాల అధ్యాపకుడు ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర ప్రభుత్వ అవార్డును ఉప ముఖ్య మంత్రి మహమూద్ అలీ, విద్యా శాఖా మంత్రి సబితా ఇంద్రా రెడ్డి, ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమీషనర్ నవీన్‌మిట్టల్ చేతుల మీదుగా అందుకోవటం అందరికీ స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. 2011 లో ఏపీపీఎస్సీ ద్వారా సహాయ ఆచార్యులుగా నియమింపబడ్డ దాసరి సమ్మయ్య పరిశోధన పత్రాలు, అంతర్జాతీయ, జాతీయ పరిశోధన జర్నల్స్ లో 40 వరకు ప్రచురితమయ్యాయన్నారు.అంతర్జాతీయ జాతీయ సదస్సుల్లో పాల్గొన్నారు. ప్రఖ్యాతి గాంచిన అంతర్జాతీయ లంబెర్ట్ అకాడమిక్ జర్మనీ పబ్లిషింగ్‌లో వివిధ వ్యాధులపై నాలుగు పుస్తకాలు ముద్రింపబడ్డాయి. తన పరిశోధనలపై భారతదేశం, జర్మనీ నుంచి పేటెంట్లు పుస్తకాలు పొందారు. టీఎస్పీఎస్సీ నిర్వహించే గ్రూపు 1,2 తదితర పోటీ పరీక్షలకు జనరల్ సైన్స్ పాఠ్యాంశాలను అందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా మేడారంలో సేవలందించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో జిల్లా స్థాయి ఉత్తమ అధ్యాపకుడిగా అవార్డు తీసుకున్నారు. ఈఅభినందన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రజనీ లత, కోఆర్డినేటర్ శ్రీకాంత్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎం.వెంకన్న, గ్రంథాలయాధికారి డాక్టర్ యుగేందర్, ప్లేస్ మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ యాకూబ్,, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ గండు మహేందర్, అధ్యాపకులు డాక్టర్ వీఎస్ ఉమా దేవి, డాక్టర్ పి.నాగమణి, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పి.విజిత, డాక్టర్ పి.ఉదయ, డాక్టర్ శంకర్, హెచ్.రమేశ్, టి.శ్రీనివాస్, మౌలానా, బోధనే తర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దవాగులో వృద్ధుని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి

మండల కేంద్రంలోని పెద్దవాగులో వృద్ధుని మృతదేహం లభ్యమైన సంఘటన మండల కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం భోగంపాడు గ్రామానికి చెందిన బోడపట్ల రాజిరెడ్డి(75) గత కొన్ని రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లిపోయాడు. బుధవారం సమ్మక్క-సారలమ్మ జాతర జరిగే సమీపంలోని పెద్దవాగులో మత్స్యకారులు చేపలు పడుతుండగా మృతదేహాన్ని గుర్తించి స్థానిక ఎస్సై శ్రీధర్‌కు సమాచారం అందించారు. ఎస్ఐ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించి భోగంపాడు గ్రామానికి చెందిన బోడపట్ల రాజిరెడ్డి అని గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఘనంగా ముత్యాలమ్మ తల్లికి బోనాలు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ గ్రామంలో ముత్యాలమ్మ తల్లికి బుధవారం బోనాల పండగను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుండి ఒక్కపొద్దు ఉన్న మహిళలు నియమనిష్టలతో ముత్యాలమ్మ తల్లికి బోనం వండి, పసుపుకుంకుమలతో అలంకరించి పూలు వేపాకుల దండలను వేసి బోనం ఎత్తుకొని గుంపులు గుంపులుగా శివసత్తుల పూనకాలతో బోనాలను అమ్మవార్లకు సమర్పించారు. మహిళలు వెంట తీసుకుని వచ్చిన చీరసారే లని అమ్మవారి ముందు ఉంచి ఆశీర్వాదాలు తీసుకున్నారు. వర్షం కాలంలో కుటుంబమంతా ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రత్యేక ముక్కలు చెల్లించారు. గుడి చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ నత్యాలు చేస్తూ సంతోషంగా బోనాల పండుగను నిర్వహించారు.

ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



నవతెలంగాణ-గణపురం

గణపురం మండలంలోని 17 గ్రామపంచాయ తీలలో బుధవారం పోచమ్మతల్లి బోనాల ఉత్సవం గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని బోనాలతో మొక్కులు సమర్పించు కున్నారు. డప్పు వాయిద్యాల నడుమ,శివ సత్తుల పునకాలతో గ్రామ వీధుల్లో ఊరేగింపు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.

తహసీల్దార్‌ను కలిసిన జ్వాలా యూత్ సభ్యులు



నవతెలంగాణ-మంగపేట

నూతనంగా విధుల్లో చేరిన తహసీల్దార్ బైరి వీరస్వామిని బుధవారం జ్వాలయూత్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జ్వాల యూత్ అధ్యక్షుడు కోడెల నరేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యాక్రమంలో జ్వాలయూత్ ఉపాధ్యక్షుడు పుల్లంశెట్టి అజయ్, కార్యదర్శి కల్లెబోయిన సురేష్, గౌరవ సలహాదారులు సయ్యద్ బాబా, అంజద్ పాషా, సభ్యులు కస్పా ముకుందం తదితరులు పాల్గొన్నారు.



వల్లెంకుంటలో గురుపూజోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని వల్లెంకుంట గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 1980 - 1995లో మొదటగా గురు విద్యలు అందించిన పూర్వ ఉపాధ్యాయులను వల్లెంకుంట గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానింవచ్చారు. గురువులకు అప్పటి పూర్వ విద్యార్థులు పాదాభివందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఐత కోమల రాజిరెడ్డి, సర్పంచ్ శనిగరం రమేష్, పూర్వ ఉపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆన్లైన్‌లో దరఖాస్తు చేయాలి : వ్యకాసా

నవతెలంగాణ-మహాముత్తారం

ట్రై కార్ రుణాల ధరఖాస్తులు వెంటనే ఆన్లైన్‌లో చేసి గిరిజన ఆదివాసులకు న్యాయం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మహాముత్తారం మండలంలో 2021-22లో ట్రై కార్స్ లోన్స్ ప్రతి గ్రామపంచాయతీలో ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేశారన్నారు. అభ్యర్థుల అన్ని దరఖాస్తులను కాకుండా ఎంపీడీవో ఆఫీసులో కొన్ని మాత్రమే ఆన్లైన్ చేయడం సరికాదన్నారు. మహాముత్తారానికి సంబంధించిన గ్రామ పంచాయతీలో 16 మాత్రమే ఆన్లైన్ చేసి మిగతా వాటిని ఆన్లైన్ చేయలేదన్నారు. సమస్యను పరిష్కరించి న్యాయం చేయకపోతే ప్రజా సంఘాలను కలుపుకొని ధర్నాలకు పూనుకుంటామని హెచ్చరించారు. బీసీ బందుకు దరఖాస్తు చేసుకున్న అర్హుల దరఖాస్తులను పరిశీలించి బీసీబందు ఇవ్వాలన్నారు. వెంటనే ఎంపీడీవో, బ్యాంకు వారు స్పందించి ట్రై కార్ లోన్ అభ్యర్థుల లిస్ట్ ఆన్లైన్ చేయాలని కోరారు. లేదంటే ఎంపీడీవో కార్యాలయం, బ్యాంకు ముందు సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఇదే విషయమై ఎంపీడీవో పెద్ది ఆంజనేయులును వివరణ కోరగా గ్రామపంచాయతీ తీర్మానంతో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ చేశామని తెలిపినట్టు చెప్పారు.

పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలి : ఆదివాసీ సేన

నవతెలంగాణ-మంగపేట

గ్రామాల్లో పేరుకుపోతున్న పారిశుధ్య సమస్యలపై అధికారులు శ్రద్ధ వహించాలని ఆదివాసీ సేన మండల శాఖ అధ్యక్షుడు పోలేబోయిన ఆదినారాయణ అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పారిశుధ్య లోపం వల్ల మండలంలోని పలు గ్రామాల్లో డెంగీ, మలేరియా వంటి విష జ్వరాలు ప్రబలుతున్నాయని అన్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు దోమల నివారణకు ఫాగింగ్ చేయలేదన్నారు. గ్రామపంచాయతీ అధికారులు, వైద్యశాఖాధికారులు ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని గ్రామాల్లో ఫాగింగ్, బ్లీచింగ్ వంటి పనులు చేపట్టి వ్యాధుల నివారణకు కృషి చేయాలని ఆదినారాయణ కోరారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలందరూ ఏకం కావాలి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ లు అందరూ ఏకం కావాలని, రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని, బహుజనులు అందరూ ఒక్కటి కావాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపెల్లి రాజు కోరారు. బుధవారం మహాదేవపూర్ గ్రామ పంచాయతీలో మండల కమిటీని నియమించారు. మండల అధ్యక్షులుగా మెతే సమ్మయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీపతి బాపు, గీతబాయ్, చల్ల తిరుపతి రెడ్డి, లింగాల రామయ్య, తార చందు, అలీమ్, తాలగి గట్టయ్య వేమునూరి జక్కయ్య మేరుగు లక్ష్మణ్, శేఖర్, జీవన్, గోల్కొండ కిరణ్ పాల్గొన్నారు.

బహుజన రాజ్య స్థాపనకు పోరాడాలి

నవతెలంగాణ-మహాముత్తారం

బహుజన రాజ్య స్థాపనకు ప్రతి కార్యకర్త పోరాడాలని ప్రజలలో బహుజన వాదం తొ చైతన్యం కల్పించి, ప్రతి గడప గడపకు ఆర్ఎస్పి సేవల గురించి వివరించాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు రామగిరి రాజు అన్నారు. బుధవారం మహా ముత్తారం మండల కేంద్రంలో కార్యకర్తలతొ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి కందుగుల రాజన్న హాజరై మాట్లాడారు. బీఎస్పీ బూత్ కమిటీలు నియమించాలని, గడపగడపకు బీఎస్పీ కార్యక్రమాన్ని తీసుకొని బహుజన రాజ్యాన్ని సాధించేవరకు ఉద్యమించాలని అన్నారు. అనంతరం నిమ్మగూడెంకు చెందిన మహేష్‌ను మండల ఉపాధ్యక్షుడిగా నియమించారు. బీఎస్పీ మంథని నియోజక వర్గ అధ్యక్షులు రామిళ్ల రాకేష్ బీఎస్పీ నాయకులు జనగామ సంతోష్, బీఎస్పీ యూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌ది రాక్షస పాలన : బీజేపీ

నవతెలంగాణ-ములుగు

రాబోయే ఎన్నికల్లో తెలంగాణ సమాజం తిరగబడి కేసీఆర్ రాక్షస పాలనను తరిమి కొడుతుందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య జవహర్ లాల్ అన్నారు. బుధవారం వెంకటాపూర్ మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ 9 ఏళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులను, హామీలతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జవహర్ లాల్ మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో, ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ చెప్పిన మాటలను,ఉద్యమ ఆకాంక్షలను విస్మరించి కుటుంబ పాలన సాగిస్తున్నాడన్నారు. ఒక చేత్తో రైతుబంధు ఇస్తూ మరో చేత్తో 30 రోజులపాటు ధాన్యం కొనకుండా,బస్తాకు కోతలు పెడుతూ రైతులను కుటుంబాలతో పాటు కొనుగోలు కేంద్రాలలోనే ఉండేట్లు చేస్తున్నారన్నారు. ఉద్యోగ పరీక్షలను నిర్వహించాల్సిన ప్రభుత్వమే పేపర్ల లీకేజీ బ్రోకర్‌గా మారిందని, దీంతో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న 30 లక్షల మంది నిరుద్యోగులు నష్టపోవాల్సి వచ్చిందన్నారు. గత ప్రభుత్వాలు ఇచ్చిన దళిత,గిరిజన భూములను లాక్కుంటూ బడా కంపెనీలకు కట్టబెడుతూ,ధరణి పేరుతో భూ దోపిడి చేస్తుందన్నారు. కేసీఆర్ గడిల పాలనను అంతమొందించే సమయం వచ్చిందన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రచార కార్యదర్శి తక్కల్లపల్లి సుమన్ రావు,బిజెపి బూత్ అధ్యక్షులు ధర్మసోత్ ప్రేమ్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శి కాసర్ల సురేష్, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లెర్ల సతీష్ ,సోషల్ మీడియా ఇన్‌చార్జి బండారి రమేష్, కార్యవర్గ సభ్యులు బోడ రాజేందర్, గూళ్ళ వెంకటేష్, మొగిలిచర్ల రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సూరం మహేష్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

పల్లెల్లో ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సూరం మహేష్ అన్నారు. ఇటీవల ఏర్పాటైన పల్లె దవాఖానాల్లో భాగంగా మండలంలోని సూరారం గ్రామంలో పల్లె దవాఖా ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్నెస్ కేంద్రంలో వైద్యాధికారిగా బుధవారం బాధ్యతలు స్వీకరించిన వైద్యుడు సముద్రాల విజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న పల్లె దవాఖానాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. యువ నాయకుడు రంగు శివ కుమార్, ఏఎన్ఎం లు కనకదుర్గ శైలజ ఆశా శారద, రమ పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతి ఎంతో గొప్పది : జిల్లా ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ-ములుగు

భారతీయ సంస్కృతీ, సాంప్రదాయాలు గొప్పవని, సాంస్కతిక కార్యక్రమాలతో చిన్నారుల్లో సృజనాత్మకత పెరుగుతుందని జిల్లా ఎస్పీ గౌస్ ఆలం అన్నారు. మన సంస్కతిని భవిష్యత్ తరాలకు అందించడం సంతోషకరమని పేర్కొన్నారు. ధర్మజాగరణ ఉత్సవ సమితి అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆధ్వర్యంలో శ్రీకష్టామిని పురస్క రించుకొని బుధవారం ములుగులోని లీలాగార్డెన్స్‌లో బాలగోకులం నిర్వహించారు. ములుగులోని బిట్స్, సెయింట్ ఆంథోనీస్, సన్‌రైజర్స్, సాధన, శ్రీ అరవింద, లిటిల్ ఫ్లవర్, వెంకటాపూర్ లోని జోహార్ హై స్కూల్ చిన్నారులతో శ్రీకష్ణుడు, గోపికల వేషధారణలతో ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చదువుతోపాటు వివిధ అంశాల్లో చిన్నా రులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు, స్కూల్ యాజమా న్యాలను, కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. శ్రీ గురు యోగ, నేచరల్



హీలింగ్ థెరపిస్ట్ శివకృష్ణ మాట్లాడుతూ భారతీయ విలువలు, సంస్కతిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం స్కూల్ యజమానులను శాలువాతో సన్మానించి మెమోంటో అందించారు. చిన్నారులకు నూనె భిక్షపతి, యశ్వంత్ పులిహోరా ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు కనుకల చంద్రారెడ్డి, లింగంపల్లి నవనీతరావు, విజన్-40 కాలేజ్ కరస్పాండెంట్, అంబీర శ్రీకాంత్ గౌతమ్ కాలేజ్ డైరెక్టర్, మనోహర్‌రావు లీలా గార్డెన్ యాజమాన్యం, బద్దం సుదర్శన్‌రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్స్ ఎండ జాయిద్, కొలగాని రజినీకాంత్, కందాల రమేష్, పెట్టెం రాజు, కర్రా రాజేందర్ రెడ్డి, అక్కల సతీష్, దుగ్గి రెడ్డి సురేందర్ రెడ్డి, గిరిగాని కవిత, కష్ణ, ధర్మజాగరణ సమితి సభ్యులు నగరపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవం

పాల్గొన్న జీఎస్సార్

నవతెలంగాణ-రేగొండ

రేగొండ మండలంలోని కొత్తపల్లి(బీ) గ్రామంలో బుధవారం శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహెూత్సవం కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి కాంగ్రెస్ నియో జకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు సత్యనారాయణ రావుకు శాలువ కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపనకు కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యిప్పకాయల నర్సయ్య, నాయకులు మేకల భిక్షపతి, భూతం నర్సయ్య, కూతురు దేవేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

షీటీం ఆధ్వర్యంలో బాలికలకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-ములుగు

జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఆదేశాల మేరకు ములుగు జిల్లా కేంద్రంలోని బ్రిలి యంట్ స్కూల్ ఆవరణలో బుధవారం విద్యార్థులతో ములుగు జిల్లా షీటీం ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలకు సోషల్ మీడియా ఆప్స్ అయినటువంటి ఫేస్ బుక్, వాట్సాప్, ఇంస్టాగ్రామ్ వంటి వాటిలో ఎవరు కూడా వ్యక్తిగత ఫోటోలు సమాచారం ఉంచొద్దని తెలిపారు. ప్రస్తుత



రోజులలో సోషల్ మీడియా ఆప్స్ ద్వారానే మోసగాళ్లు వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి ఫోటోలు మార్ఫింగ్ చేసి బాలికలను బ్లాక్ మెయిల్ చేస్తున్నందున ఎవరూ కూడా వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియా వెబ్‌సైట్‌లో ఉంచొద్దన్నారు. హ్యూమన్ ట్రాఫికింగ్ , చట్ట వ్యతిరేకంగా దత్తత తీసుకోవడం, బాల్యవివాహాలు, శ్రమ దోపిడీ, బిక్షాటన ఆపత్కాల సమయాల్లో పోలీసుల సహాయం కోసం డయల్ 100కు ఫిర్యాదులపై వివరించారు. బాలల సమస్యలు ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాదగిరి హెడ్ కానిస్టేబుల్ రామయ్య, మధు,మహిళా కానిస్టేబుల్ చైతన్య పాల్గొన్నారు.

బీసీలకు అసెంబ్లీలో 60 టికెట్లు కేటాయించాలి

బీసీ సంక్షేమ సంఘం

ములుగు జిల్లా అధ్యక్షులు భిక్షపతి

నవతెలంగాణ-గోవిందరావుపేట

రాష్ట్రంలో అత్యధిక శాతంగా ఉన్న బీసీలకు అసెంబ్లీలో 60 టికెట్లు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు చింత నిప్పుల బిక్షపతి రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బీసీల సమావేశం



జరిగింది. చింతనపుల బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 10న హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించే బీసీల సింహగర్జన సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు రాజ్యాధికారంలో మన వాటా దక్కకుండా చేస్తున్న అగ్రకుల కుట్రలను బద్దలు కొట్టాలని విజ్ఞప్తి చేశారు. బీసీల సింహగర్జన విజయవంతం చేసి మన ఓటు మనకు వేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల చంద్రశేఖర్, బక్కోజు బ్రహ్మాచారి, మోదాల సైదులు సంఘ సురేందర్, కోడి మల్లయ్య, చల్ల ప్రసాద్, సిగ్గోజు రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కృష్టామి వేడుకలు











ఎంజీఎం హైస్కూల్‌లో..

నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్ లో బుధవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రైమరీ తరగతుల బాలికలు గోపిక వేషధారణలో, బాలురు శ్రీకృష్ణుని వేషధారణతో ఆటలు, పాటలు, ఉట్టి కొట్టే పలు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ పాల్గొని కృష్ణాష్టమి గురించి వివరించారు. డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మధుకర్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాబెల్ మోడల్ పాఠశాలలో

మండల కేంద్రంలోని ప్రా బెల్ మోడల్ పాఠశాలలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ కష్ణ కరస్పాండెంట్ పబ్బ శివశంకర్ డైరెక్టర్లు, యాదగిరి, జగన్ రెడ్డి పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించిన విద్యార్థులను అభినందించారు.

శ్రీ నారాయణ హై స్కూల్‌లో

మండల కేంద్రంలోని శ్రీ నారాయణ హైస్కూల్ లో బుధవారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రిన్సిపాల్ స్రవంతి, కరస్పాండెంట్ భానుచందర్ , డైరెక్టర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో...

మల్హర్‌రావు : మండలంలో కొయ్యూర్ గ్రామంలోని విశ్వదీప్తి, పెద్దతూండ్ల గ్రామంలోని బ్రిలియంట్, తాడిచెర్లలోని వాగ్దేవి ప్రయివేటు పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల లో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్స్ ఎంకె సుదర్శన్, వాలా శశిధర్ రావు, రాగం కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ స్కూల్‌లో

కాటారం : మండల కేంద్రంలోని ఆదర్శ హై స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు బుధవారం నిర్వహించారు. చిన్నారులు వేసిన గోపికలు, శ్రీకష్ణుడి వేషాధారణలు ఆకట్టుకున్నాయి. ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కషిత, ఉపాధ్యాయులు, ఉన్నారు.

రూ.1348 కోట్ల అంచనాతో 8 ప్లాంట్ల నిర్మాణం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్

సింగరేణి సంస్థ తన మొదటి దశ సోలార్ ప్లాంట్లు విజయవంతంగా పనిచేస్తూ లాభాలు సాధిస్తున్న నేపథ్యంలో రెండవ దశలో మరో 232 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను సింగరేణి వ్యాప్తంగా ఏర్పాటు చేయడానికి గత సోమవారం దేశ వ్యాప్త టెండర్లకు ఆహ్వానం పలికింది. సింగరేణి వ్యాప్తంగా 8 చోట్ల నిర్మించనున్న ఈ ప్లాంట్ల నిర్మాణ అంచనా వ్యయం రూ.1348 కోట్లు కాగా ఈ నిర్మాణాలను ఏడాది లోగా పూర్తి చేయాల్సి ఉంటుందని సింగరేణి సంస్థ తన టెండర్‌లో పేర్కొంది. సంస్థ చైర్మన్ ఎండి ఎన్ శ్రీధర్ బుధవారం హైదరాబాద్‌లో సింగరేణి విద్యుత్ విభాగ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీ క్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 11వ తేదీన ప్రీ బిడ్ సమావేశం నిర్వహించాలని,ఏజెన్సీల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికల్లా 232 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం పూర్తయి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించాలన్నారు. డైరెక్టర్ ఈ అండ్ ఎండి సత్యనారాయణరావు రెండవ దశ సోలార్ ప్లాంట్ల నిర్మాణానికి 8 ప్రాంతాల్లో నిర్మించనున్న సోలార్ ప్లాంట్ల సామర్ధ్యాలను ,నిర్మాణానికి గుర్తించిన సింగరేణి ఖాళీ భూముల వివరాలను వివరించారు.ఇందులో భూపాలపల్లిలో 45 ఎకరాల్లో 10 మెగావాట్ల ప్లాంటు రామగుండం ఒకటి ఏరియాలో 13 ఎకరాల్లో ఐదు మెగావాట్ల ప్లాంటును ఏర్పాటు చేయనున్నారు. అయితే సింగరేణి స్థాపించిన 224 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నుంచి గత సెప్టెంబర్ నుంచి ఈ ఆగస్టు వరకు ఏడాది కాలంలో 342 మిలియన్ యూనిట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి అయింది. దీనిని రాష్ట్ర విద్యుత్ గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా సింగరేణి సంస్థకు ఏడాదిలో 240 కోట్ల రూ పాయల ఆదా జరిగింది. దీనిని స్ఫూర్తిగా తీసుకున్న సింగరేణి యాజమాన్యం సింగరేణిలో ఇంకా ఖాళీగా ఉన్న స్థలాల్లో మరో 232 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లు నిర్మించాలని తద్వారా సింగరేణి కొనుగోలు చేస్తున్న మొత్తం 700 మిలియన్ యూనిట్ల విద్యు త్తును తన సొంత సోలార్ ప్లాంట్ల ఉత్పత్తి ద్వారానే సమకూర్చుకోవాలని నిర్ణయించింది. జూలై 14వ తేదీన జరిగిన బోర్డు సమావేశంలో 232 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల నిర్మాణం కోసం 1348 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో సమర్పించిన డిపిఆర్ కు సింగరేణి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశం ఆమోదం తెలిపింది. మరో ఏడాదిలో సింగరేణి సంస్థ తన 530 మెగావాట్ల సోలార్ ప్లాంట్ల ద్వారా 700 మిలియన్ యూనిట్లకు పైగా విద్యుత్ ఉత్పత్తి చేస్తుందని, ఇది సింగరేణి సంస్థ ప్రస్తుతం విని యోగిస్తున్న థర్మల్ విద్యుత్‌కు సమానమని సీఎండీ పేర్కొన్నారు. ఆగస్టు నెలలో ప్లాంట్ లో ఉన్న రెండు యూనిట్లు కూడా నూరు శాతం ఉత్పత్తికి సంసిద్ధంగా ఉండడం, ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ 97.1 0 నమోదు అవ్వడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి సత్యనారాయణ, సిటిసి సంజయ్ కుమార్ సూర్, చీఫ్ ఓ అండ్ ఎంజే ఎన్ సింగ్, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర జనరల్ మేనేజర్ చినబసివిరెడ్డి, జనరల్ మేనేజర్ (సోలార్) జానకిరామ్ పాల్గొన్నారు.

'రైసింగ్‌స్టార్'లో ముందస్తు కృష్ణాష్టమి

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోని రైసింగ్‌స్టార్ ప్రైవేట్ పాఠశాలలో బుధవారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుని వేషధారణలో పాల్గొని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణి బాయ్, పాఠశాల కరెస్పాండెంట్ మంజులా రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో...

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలంలోని ములుగు పల్లి గ్రామ పంచాయతీ అంగన్ వాడి కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు అంగన్‌వాడీ టీచర్ల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఉపసర్పంచ్ దయ్యాల మీన బాపు, అంగన్వాడి టీచర్లు ప్రమీల, స్వప్న, రాజ సమ్మక్క, లక్ష్మి మరియు ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వైష్ణవిలో కష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-మంగపేట

మండల కేంద్రంలోని శ్రీ వైష్ణవి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాలలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు రాజేశ్వరరావు, ఉపాధ్యాయులు రాజశ్రీ, అనూష పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన దుండ్ర ఓదెలు కాంగ్రెస్ కార్యకర్త కుమారుడు దుండ్ర అనిల్ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం బాధిత కుటుంబాన్ని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు కొండంపేట ఎంపీటీసీ పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇప్పలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కావటి రమేష్, యూత్ అధ్యక్షులు బత్తుల సంపత్, గౌరిచేట్టి నవీన్, కొడారి చినమ్మళ్ళు, బండారి శెంకరయ్య, దుండ్రా ఓదెలు, పోశంపల్లి వెంకటేష్, అందె బాపు , తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

పంకెన గ్రామంలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ ఉమ్మడిమండలంలోని కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా బుధవారం పంకెన గ్రామంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. పలిమెల ఎస్సై తమాషా రెడ్డి పాల్గొని మాట్లాడారు. మహిళల రక్షణ, నేరాలు, షీ టీమ్ యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. మావోయిస్టులకు సహకరించినా ఆశ్రయం ఇచ్చినా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామం లోకి కొత్త వారు ఎవరైనా వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నమ్మదగిన సమాచారం మేరకు 5 లీటర్ల గుడుంబాని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సివిల్, టిఎస్ఎస్‌పి పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.



ఉపాధ్యాయుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన కడారి వెంకటేష్, రమ దంపతుల కుమార్తె వర్షిని బుధవారం తెల్లవారుజామున పాముకాటుతో మృతిచెందింది. వర్షిని మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలో మూడవ తరగతి చదువుతోంది. వర్షిని కుటుంబాన్ని పాఠశాల ఉపాధ్యాయులు పరామర్శించి సానుభూతి తెలిపారు. పేద కుటుంబమైన వర్షిని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు రూ.3500 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిహెచ్ఎస్, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కే జ్యోతి, లావణ్య, కె రఘురాం, వై కన్నయ్య, బి సూర్య, కే రమేష్, ఎస్ రాజు పాల్గొన్నారు.



సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు సుతారి పాపారావు

నవతెలంగాణ- తాడ్వాయి

విద్యా శాఖలో 16 సంవత్సరాల నుంచి ఒప్పంద పద్ధతిలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను క్రమబద్దీకరించాలని టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు సుతారి పాపారావు డిమాండ్ చేశారు. బుధవారం సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి నిరసన తెలుపుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు మద్దతు తెలిపి పాపారావు మాట్లాడారు. గత 16 సంవత్సరాలుగా విద్యా శాఖలో పనిచేస్తూ సమాచారాన్ని అందించడంతో పాటు ప్రభుత్వానికి, విద్యావ్యవస్థకు వారధిగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ప్రవర్తికరించాలని డిమాండ్ చేశారు. మిగతా శాఖల ఉద్యోగులను ఏ విధంగా క్రమ వర్ధికరిస్తున్నారు వీరిని కూడా సమగ్ర శిక్ష ఉద్యోగులను కూడా క్రమబద్ధీకరించి, ప్రభుత్వ ఉద్యోగులు కల్పించే సకల సౌకర్యాలు అందించాలని డిమాండ్ చేశారు. వంక నాగేశ్వర రావు, మంకిడి స్వామి, రవికుమార్, కోకిల సారయ్య, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లం అక్రమ రవాణా ముఠా అరెస్ట్

నవతెలంగాణ-కురవి



అక్రమంగా నల్లబెల్లం, పటిక రవాణా చేస్తున్న ముఠాను పక్క సమాచారంతో దాడులు ని ర్వహించి ఏడుగురు పైకేసు నమోదు చేసిన సంఘటన బుధవారం సీరోల్ మండలంలో చోటుచేసుకుంది. శివారుల సీరోల్ ఎస్సై రమాదేవి తెలిపిన వివరాల ప్రకారం.. నెక్కొండలోని నాగారం గ్రామానికి చెందిన కదారి ప్రవీణ్, సోడా ఉపేందర్‌లు ఖమ్మం జిల్లా దానవాయిగూడెం చెందిన, కేశవరపు పరిపూర్ణాచారి, గాలి నారాయణ, చిన్నమ్ గోపిలు సిరోలు మండలంలోని సూర్య తండా, పలుకు బోడుతండాలకు చెందిన బాదావత్ సురేష్, అజ్మీర లింగాలు టాటా బొలెరో వాహనం ద్వారా 25 క్వింటాల నల్లబెల్లం, 50క్వింటాల పటికను తరలిస్తుండగా పక్కా సమాచారం మేరకు దాడులు నిర్వహించి మండలంలోని సూర్య తండ శివారులో పట్టుకొని సీజ్ చేసినట్టు ఆమె తెలిపారు. బొలెరో వాహనంతో పాటు రెండు ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి ఏడుగురుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. దాడులు జరిపి చాకచక్యంగా నిందితులను పట్టుకున్నందుకు సిరోలు పోలీసు సిబ్బందిని ఆమె అభినందించారు.

సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

నవతెలంగాణ-పెద్దవంగర

సర్వశిక్షా అభియాన్ ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని సీఆర్పీలు సంతోష్, నిరంజన్, రంగన్న, రమాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో వారు పాల్గొని, అరటి పండ్లు, కూరగాయలు విక్రయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సర్వశిక్షా అభియాన్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ తాము ఎదుర్కొంటున్న సమస్యలను కేసీఆర్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. రెగ్యులరేషన్ చేసేవరకు కనీస వేతనం అమలు చేయాలని, నియామకాల్లో మొదటి వెయిటేజీ కల్పించాలని, మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డు ప్రదానం

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమపాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందినట్టు పాఠశాల హెచ్‌యం డి.కోటేశ్వరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో ఎస్ఎ ఆంగ్ల ఉపాధ్యాయులుగా పని చేస్తున్న బి.అనురాధ, పిడి ఈ.పద్మ, యం.బుచ్చా ఎస్ఆఆర్‌పిలు ఏటూరు నాగారం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అంకిత్ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలిపారు.

మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి : ఎస్ఐ

నవతెలంగాణ-గార్ల

మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు, ర్యాగింగ్‌కు యువత, విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై బానోత్ వెంకన్న అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.నర్సమ్మ అధ్యక్షతన జరిగిన మాదకద్రవ్యాలు, ర్యాగింగ్‌లపై బుధవారం నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. కళాశాలలో ర్యాగింగ్ నిషేధం అని, ర్యాగింగ్‌కు పాల్పడితే 100కు డయల్ చేయాలని సూచించారు. మాదకద్రవ్యాలు, గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం యాంటి డ్రగ్స్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో లక్ష్మణ రావు, చార్లీ,అజిత్, సుందరయ్య,వెంకన్న,రాజేష్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన మండల రేషన్ డీలర్స్

నవతెలంగాణ-ఇనుగుర్తి



ఇనుగుర్తి మండలంలో నూతన ఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన సూర్య నారాయణను ఇనుగుర్తి మండల కేంద్రంలోని రేషన్ డీలర్స్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ బానోతు రాజు, గబ్బిటి సురేష్ కుమార్, బైరు సావిత్ర వెంకన్న, చెడుపాక వసంత వెంకన్న, జల్లి నరసయ్య, బానోత్ శాంతి, తమ్మడపల్లి రాములు, బేతమల్ల భారతి, మాదారి మయూరి కలిసి ఘనంగా సన్మానించారు.

చెరువుల పనులు తక్షణమే చేపట్టాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లా కేంద్రంలోని చెరువుల అభివృద్ధి పనులు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడిఓసిలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కేంద్రంలోని చెరువుల అభివృద్ధికి చేపడుతున్న హద్దులు, విస్తరణ, మత్తడి, బండ్ బలోపేతం, చెరువులో నీటిప్రవాహం రాక, పోక పనులపై సంబంధిత రెవిన్యూ, నీటిపారుదల, మున్సిపాలిటీ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిజం చెరువు, బంధం చెరువు, కంబాల చెరువుల అభివృద్ధికి పటిష్టమైన ప్రణాళిక రూపొందించి పనులు చేపట్టాలన్నారు. మున్సిపాలిటీ ద్వారా ఏజెన్సీ నుండి టెండర్ ప్రక్రియ పూర్తి అయ్యిందని, నిధులు మంజూరైనందున పనులు రెండు రోజుల్లో మొదలు పెట్టాలన్నారు. చెరువు ఆక్రమణలో ఉన్న కట్టడాలు, నిర్మాణాల సమగ్ర వివరాలు నివేదికతో అందించాలన్నారు. సర్వే ఆఫ్ ఇండియా నుండి చెరువుల మ్యాపులు తెప్పించాలన్నారు. ప్రస్తుత మ్యాప్‌లను తీసుకొని పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెరువు పనులలో రెవిన్యూ, నీటి పారుదల శాఖ, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, నీటిపారుదల శాఖ అధికారి సమ్మిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, తహసిల్దార్ ఇమ్మానుయేల్ కలెక్టరేట్ సెక్షన్ అధికారి పవన్, సర్వేయర్ పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

నవతెలంగాణ-నరసింహులపేట

మండల కేంద్రంలోని ఎసిసి-5 అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు, రాధ, గోపిక వేషధారణలతో అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం అంగన్ వాడీ టీచర్ పి.సుహాసిని మాట్లాడుతూ చిన్నారుల్లో చిన్నతనం నుంచే పండుగలు, సంస్కృతి, సంప్రదాయాల పట్ల మక్కువ పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రం ఆయా టీ.జ్యోతి, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్: యాదవ సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు, కేసముద్రంస్టేషన్ గ్రామపెద్ద గొల్ల అల్లం వెంకటేశ్వర్లు యాదవ్ ఆధర్యంలో బుధవారం శ్రీకృష్ణ జయంతి వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. తొలుత స్థానిక శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో యాదవ కుల బాంధవ్యులు కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనంలో శ్రీకృష్ణ భగవానుడిని ఊరేగింపు చేయగా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. దీంతోపాటు లక్ష్మీ నగర్, పాత బజారులో ఉట్లు కొట్టు కార్యక్రమం, పెద్ద బజార్‌లో జారుడు స్తంభం ఏర్పాటు చేయగా యాదవ కులానికి చెందిన యువకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ సార గొల్ల సంగె రాజ్ కుమార్ యాదవ్, కేసముద్రం స్టేషన్ సర్పంచ్ బట్టు శ్రీనివాస్, యాదవ సంఘం మండల ప్రధాన కార్యదర్శి నాగనబోయిన వెంకటేశ్వర్లు,అల్లం నాగేశ్వర రావు,వార్డు సభ్యులు నర్సింగం వెంకటేశ్వర్లు, తోడేటి వెంకన్న,అల్లం శ్రీకాంత్, అల్లం చంద్రకాంత్, వేల్పుల రేవంత్, బండి సంతోష్, తోడేటి నరేష్, ఐరొండ్ల మధు, దూడబోయిన మల్లేష్, అల్లం గణేష్, తోడేటి మల్లేష్, అల్లం నిరంజన్, ఐరొండ్ల గణేష్, కన్నెబోయిన వెంకన్న, నరసింగం వెంకన్న,బోడ వెంకన్న, నాగన బోయిన శ్రీనివాస్, బోడ నిఖిల్, నూకల హరి, ఆకుల సిద్ధు, హరి, నర్సింగం విష్ణు, ప్రణయ్ కుమార్, కోడి సాయి, ఎలుగు కార్తీక్, సంగె ధనుష్, ఐరొండ్ల దేవేందర్‌తోపాటు పలువురు యాదవ కులస్తులు పాల్గొన్నారు. మండలంలోని కృషి గాయత్రి విద్యాలయంలో బుధవారం ఘనంగా గోకులఅష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మోడెం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడు జన్మించిన కృష్ణ జన్మాష్టమిని కృష్ణాష్టమి లేదా గోకులాష్టమి అని పిలుస్తారన్నారు. విద్యార్థులు కృష్ణుడి అవతారంలో, గోపికల రూపంలో నృత్యాలు చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు రాకేష్, సరస్వతి, కవిత, శ్రీదేవి, స్రవంతి, కళ్యాణి విద్యార్థులు పాల్గొన్నారు.

మూన్‌లైట్ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎస్సై తిరుపతి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రంలోని ఏ మార్ట్ ప్రక్కన నూతనంగా ఏర్పడిన మూన్‌లైట్ రెస్టారెంట్‌ను కేసముద్రం ఎస్సై కోకిల తిరుపతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నిర్వాహకులకు పలు సూచనలు చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రొప్రైటర్ అయినా మార్గం ప్రవీణ్, నర్ర ఉమేష్ చంద్ర మాట్లాడుతూ మండల ప్రజలకు అలాగే చుట్టుపక్కల ప్రాంత వాసులకు,భోజన ప్రియులకు రుచికరమైన భోజనం అందించడం మా ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చీకటి ప్రవీణ్,కదిరి జగన్,గుండు వెంకన్న, బొమ్మరబోయిన ఎల్లయ్య, బచ్చు పరమేశ్వర్, ప్రభాకర్, ప్రతాప్, అశోక్, శేఖర్, సుమన్, మహేష్, రాజు, సురేష్ పాల్గొన్నారు.

నెల్లికుదురు పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పీ

నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ మహబూబాబాద్ ఎస్పీ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లికుదురు పోలీస్ స్టేషన్ ఎలా ఉంది చుట్టూ పరిసర ప్రాంతం ఏ విధంగా ఉంది ఈ స్టేషన్లో రికార్డులు ఎలా భద్రపరుచుకోవాలి పోలీసులు విధులపట్ల జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఎస్సై క్రాంతి కిరణ్‌కు సూచనలు చేశారు. అదేవిధంగా త్వరలోనే ఎన్నికల జరగబోతున్నందున లా అండ్ ఆర్డర్ కఠినంగా ఉండే విధంగా పోలీసులు విధులు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్, ఏఎస్ఐ కందునూరి వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ యాకస్వామి పాల్గొన్నారు.

ఘనంగా ముదిరాజుల పెద్దమ్మ తల్లి వేడుక

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని ఎర్రబెల్లి గూడెం గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లికి బోనాలను చెల్లించే కార్యక్రమాన్ని నిర్వహించినట్టు ఆ గ్రామ ముదిరాజుల సొసైటీ అధ్యక్షుడు బండారు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాజబోయిన యాకయ్య, ఉపాధ్యక్షుడు భూముల ఉప్పలయ్య మాజీ సొసైటీ అధ్యక్షుడు భూముల శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ముదిరాజులు కుటుంబ సభ్యులతో కలిసి బోనాలను నెత్తిన పెట్టి శివసత్తులతో పోతరాజుల వేషధారణలతో మొక్కులు పెద్దమ్మ తల్లికి నైవేద్యంతో అప్పజెప్పి నూతన కోరికలను కోరుకున్నారు ఈ కార్యక్రమంలో సూపరి సారయ్య, జన్న యాకయ్య, బండారి ఉప్పలయ్య, బండారి సంతోష్, మంద శ్రీను, చిన్నబోయిన వెంకన్న, గుంటుక వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీని సన్మానించిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నవతెలంగాణ-గూడూరు

గూడూరు ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్‌ను ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ శాలువతో సత్కరించారు. గూడూరు మండల పర్యటనలు భాగంగా మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని గుండెంగ గ్రామానికి ఐటీడీఏ ద్వారా 3 సీసీ రోడ్లు మంజూరు చేసిన ఎంపీపీ బానోత్ సుజాత మోతీలాల్ గుండెంగ గ్రామ ప్రజలు ఎంపీటీసీ బోడ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు వేం వెంకట కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావు, కటార్‌సింగ్, నూకల సురేందర్, ఆరె వీరన్న,పేసరి శివ, ఎండీ రహీం పాషా, పూనెం మనిచెందన, నర్సింహ నాయక్, కోడి రవి, బాషిపాక నవీన్, పుట్ట ఐలయ్య,వోగ్గుల విజయ్, వల్లెపు శ్రీనివాస్,సంపంగి రాములు,నూకల అశోక్, మున్నమండల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

వెనిగళ్ల జగ్గయ్య ప్రజా కల్యాణ వేదిక ప్రారంభం

నవతెలంగాణ-బయ్యారం



మండల పరిధిలోని కొత్తపేట-గంధంపల్లి గ్రామంలో తన తండ్రి జ్ఞాపకార్థం ప్రముఖ వ్యాపారవేత్త వెనిగళ్ళ ఆనంద ప్రసాద్ నూతనంగా ఏర్పాటు చేసిన వెనిగళ్ళ జగ్గయ్య ప్రజా కళ్యాణ వేదిక ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే శంకర్ నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్, మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనిగళ్ళ ఆనంద ప్రసాద్ తాను పుట్టిన ఊరు రుణం తీర్చుకోవడానికి, తండ్రి జ్ఞాపకార్థం ప్రజాకళ్యాణ వేదిక ఏర్పాటు చేయడం ఎంతో సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో వెనిగళ్ళ ఆనంద ప్రసాద్, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు, సత్తుపల్లి కోఆర్డినేటర్ వడ్లమూడి సురేష్, బీఆర్ఎస్ నాయకులు పర్యాల శ్రీనివాసరెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, జెడ్పీ కోఆప్షన్ మహబూబ్ పాషా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ తాతా గణేష్, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, భూక్య ప్రవీణ్ నాయక్ పాల్గొన్నారు. కొత్తపేటలోని పురాతన ఆంజనేయ స్వామి ఆలయాన్ని కూడా ఆధునీకరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

ఎమ్మెల్యే టికెట్ ఇవ్వండి.. ప్రజల సేవ చేస్తా : రమేష్

నవతెలంగాణ-గూడూరు



మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే టికెట్‌కు అవకాశం ఇవ్వండి ప్రజలకు సేవ చేస్తానని స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీ ధరన్‌ను హైదరాబాద్‌లో గూడూరు కాంగ్రెస్ మండల అధ్యక్షులు సునావత్ రమేష్ అభ్యర్థించారు. ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న రమేష్ టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. స్క్రీనింగ్ కమిటీని మర్యాదపూర్వకంగా కలిసి తమ కాంగ్రెస్ కుటుంబ వ్యక్తిగత రాజకీయం పరిస్థితుల గురించి కమిటీ సభ్యులకు తెలిపారు. తమకు అవకాశం ఇస్తే ప్రజలకు అండగా ఉంటే నిత్యం సేవలందిస్తానని తెలిపారు. అలాగే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్‌ను కలిశారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గూడూరు

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శంకర్ నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 78,09,048 రూపాయల కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధి పొందని వారు ఎవరు ఉన్నా రాబోయే కాలంలో తప్పకుండా లబ్ధి చేకురుస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్, తహసీల్దార్ ఎమ్.అశోక్ కుమార్, ఎంపీడీవో కరణ్‌సింగ్, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, మండల అధ్యక్షుడు వేం వెంకట కృష్ణారెడ్డి, కార్యదర్శి నూకల సురేందర్, ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు, బోడ కిషన్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండల, పట్టణ ముఖ్యనాయకులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు వేయాలని గిరిజనుల ఆందోళన

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తండాకు రోడ్డు వేయాలని గిరిజనులు ఆందోళన చేపట్టారు. తండా నుంచి తొర్రూరుకు వెళ్లేందుకు రోడ్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండలంలోని పత్తేపురం గ్రామ శివారు ధర్మ తండాలో గిరిజనులు ఆందోళన చేపట్టారు. వర్షాలతో చిత్తడిగా మారిన మట్టి దారిని చూపుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ 36 ఏళ్ల క్రితం ఏర్పడిన ధర్మా తండాలో ఇప్పటి వరకు రోడ్డు వేయలేదని, మట్టి దారి బురద, గుంతల మయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేవారు తరచూ కిందపడి ప్రమాదాల బారిన పడుతున్నారని, నడిచేందుకు సైతం వీలు లేకుండా మట్టి దారి తయారైందని తెలిపారు. అనారోగ్యం పాలైన వారిని ఎత్తుకొని ప్రధానరోడ్డు వరకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. గుంతలు, బురద మయంగా దారి ఉండటంతో 108 అంబులెన్స్ తండాకు రావడం లేదని తెలిపారు. ఎన్ని మార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన ఫలితం లేదన్నారు. మంత్రి దయాకర్ రావు స్పందించి రోడ్డు ఏర్పాటు చేసి సమస్య తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బానోతు రమేష్, బానోతు కాంతమ్మ, మూడ్ లింగయ్య తారమ్మ, రవీందర్, తార్యా, మంజుల పాల్గొన్నారు.

టీడీపీతోనే తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి : కొండపల్లి

నవతెలంగాణ-నెల్లికుదురు

తెలుగురాష్ట్రాలు టీడీపీతోనే సమగ్ర అభివృద్ధి చెందుతాయని మహబూబాబాద్ పార్లమెంటు సభ్యుడు కొండపల్లి రామ్ చందర్ రావు అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక విశ్రాంతి భవనంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి భూక్య సునీత మంగీలాల్ అధ్యక్షతన సమావేశ నిర్వహించి నెల్లికుదురు పట్టణ అధ్యక్షునిగా సలుగు హనుమంతును నియామక పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఏమి అభివృద్ధి సాధించలేక పోతుందన్నారు. మళ్ళీ తెలంగాణ అభివృద్ధి చెందాలంటే టిడిపితోనే సాధ్యమని, కేసీఆర్ చేసిన అభివృద్ధి లేదన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో కమిటీలను వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుతారపు వెంకటనారాయణ, మండల అధ్యక్షుడు భూక్య సోమన్న, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కదారి ఐలయ్య, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల ప్రభాకర్, నాయకులు బళ్ళు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
16
వరంగల్
గురువారం | సెప్టెంబర్ 07, 2023 | www.navatelangana.com

నిట్ విద్యార్థిని అభినందించిన మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని దౌలత్ నగర్‌కు చెందిన నిరుపేద విద్యార్థి పిండి విశాల్ పంజాబ్ రాష్ట్రం జలంధర్‌లోని నిట్‌లో సీటు సాధించగా బుధవారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు విశాల్ ను అభినందించారు. ఈ సందర్భంగా గ్రామానికి,కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు,బీఆరెస్ నాయకులు చింతపట్ల సోమేశ్వర్ రావు, దొనికి కొమురయ్య, గడ్డల రాజు,మాలోత్ రవీందర్,పిండి వెంకన్న తదితరులున్నారు.

గిర్నిబావిలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు



నవతెలంగాణ-దుగ్గొండి

వరంగల్ మహానగరంలో జరిగిన వరుస దొంగతనాల పట్ల పోలీసులు ఎక్కడికక్కడ అప్రమత్తమయ్యారు. ఈ నేపథ్యంలో నర్సంపేట రూరల్ దుగ్గొండి సీఐ కిషన్ ఆధ్వర్యంలో దుగ్గొండి, ఖానాపురం, నల్లబెల్లి మండలాల ఎస్ఐలతో కలిసి మండలంలోని గిర్నిబావి ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు .వాహ నాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు వాహనాలు తనిఖీ చేసినట్లు సిఐ కిషన్ తెలిపారు.గ్రేటర్ వరంగల్ జరిగిన వరస దొంగతనాల నేపథ్యంలో దొంగతనాలకు పాల్పడిన వారిని గుర్తించేందుకుగాను అలాగే ఎన్నికల దృష్ట్యా నంబర్‌లేని వాహనాలను పట్ల తనిఖీలు చేశామన్నారు. ఈ తనిఖీల్లో దుగ్గొండి ఎస్సై పరమేష్, నల్లబెల్లి ఎస్ఐ నగేష్,ఖానాపురం ఎస్సై బొంగు మాధవ్ గౌడ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడండి : సీపీఎం









సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వార్డుల్లో నిరసనలు

నవతెలంగాణ-నర్సంపేట

కేంద్రంలోని మోడీ సర్కార్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సీపీఐ (ఎం) పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు కోరారు. గురువారం పట్టణంలోని 9,10,18,23 వార్డులలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి కుదింపుకు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదల నడ్డి విరిచేలా నిత్యవసర ధరలను విపరీతంగా పెంచుతుందన్నారు. ధరల నియంత్రణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్పొరేట్ వ్యాపారులకు మేలు చేసే పద్ధతిలో కొనసాగుతుందని విమర్శించారు. దీనివల్ల ప్రజల నడుమ వైశాల్యాలు తీర స్థాయికి పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వంకూడా వివిధవర్గాల ప్రజా సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. సంక్షేమ పథకాలు పేరిట ప్రచార ఆర్భాటలు తప్పా చేసింది ఏమి లేదన్నారు. ఈ క్రమంలో ఈ నెల 7 వరకు సీపీఐ(ఎం) నిరసన కార్యక్రమాలు చేపట్టి పోరాటాలు చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 23వ వార్డు నాయకులు తాళ్లపెల్లి ప్రవళిక, శాఖ కార్యదర్శి ఉదయగిరి నాగమణి, నాయకులు లక్క రాజు, వినోద్, యాకలక్ష్మీ, మండల రాధిక, కొలువుల ప్రియాంక, అలువాల బాబు, జాన్సీ, తెలకపల్లి స్వప్న. జగన్నాథ కార్తీక్, ఎండీ.ఫరిధా, ఎండీ.ఘనీ, నాడెం శారద, సబ్బానీ రాజు, అన్నెబోయిన రాజు, పాషా, జెట్టి రాజు, జెట్టి కమల్, నెల్లూరి వెంకటేష్, దాసరి కరుణాకర్, మౌనిక, పైసా గణేష్, ప్రణయ్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

అధికధరలను నియంత్రించలేని మోడీ ప్రభుత్వం గద్దెదిగాలి

దుగ్గొండి : అధిక ధరలను నియంత్రించలేని మోడీ ప్రభుత్వం వెంటనే గద్దెదిగాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు, మండల కార్యదర్శి బోళ్ళ సాంబయ్య డిమాండ్ చేశారు.అధిక ధరలకు వ్యతిరేకంగా సిపియం మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని వారు మా ట్లాడారు. అరచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రజలను కుల మతాల పేరుతో రెచ్చకొడుతూ ఆదానీ సేవలో తరించుతుండని విమర్శించారు. ఆకాశాన్నంటుతున్న ధరలతో సామాన్యప్రజలు చితికిపోతున్నారని అన్నారు. ధరలను నియంత్రించడంతో పాటు రోజురోజుకూ పెరుగుతున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరిండం కోసం ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండు చేశారు. తదనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రం స్థానిక తహశీల్దార్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి ఓదెలు,పుచ్చకాయల నర్సింహా రెడ్డి, అక్కపెల్లి సుధాకర్, బోళ్ళకొంరయ్య, పొన్నం రాజు, తాళ్ళపెల్లి రవి, కొంగరనర్సింస్వామి, కోడెం రమేష్,గిన్నెసాంబయ్య,లాసాని రాజేశ్వర్ రావు, ఇంగిలికం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వం కార్పోరేట్ల పక్షమే

కాశిబుగ్గ : కేంద్రంలోని మోడీ సర్కార్ ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తూ కార్పొరేట్లకు లాభాలు కట్టబెట్టుతూ పన్నుల భారాన్ని పేదలపై పెద్ద ఎత్తున పెంచుతున్నారని సీపీఐ (ఎం) కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు, నిరుద్యోగం ఉపాధి కుదింపునకు వ్యతిరేకంగా బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో కాశిబుగ్గ అంబేద్కర్ జంక్షన్ లో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బషీర్ అహ్మద్ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ నిత్యవసరసరుకులు ధరలు అడ్డుఅదుపు లేకుండా పెరుగుతున్నాయన్నారు. బియ్యం, పప్పు, కూరగాయలు, వంట నూనె ధరలు ఆకాశాన్నంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో కోట్లాదిమంది ప్రజలు పేదరికంలో మగ్గుతున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వీరిపై పన్నుల భారం పెంచి మరింత దారిద్రంలోకి నెట్టుతోందని అన్నారు. మనదేశంలో యువత 65శాతం వరకు ఉన్నారని వీరిలో గణనీయమైన సంఖ్యలో ఉపాధి ఉద్యోగం కరువై నిరుద్యోగులుగా తిరుగుతున్నారని, డిగ్రీలు పీజీలు చదివిన వారు కూడా కూలి పనులకు వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర విభజన అనంతరం కేంద్రం తెలంగాణకు అనేక వాగ్దానాలు చేసిందని, వాటిలో కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హెూదా, బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ, నిజామాబాదులో పసుపు బోర్డు, గిరిజన యూనివర్సిటీ, మూడు ఎయిర్ పోర్టులు, చేనేత పై జీఎస్టి తొలగింపు తదితర హామీలను ఇప్పటివరకు నెరవేర్చలేదని మండిపడ్డారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు జన్ను సురేష్, సుమన్, రమేష్, కల్పన, సుభద్ర, రమాదేవి, సరస్వతి, దామోదర చారి, శంకర్, నజీర్, ముక్తార్, తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ : యువతకు ఉపాధి కల్పించలేని పేదలపై అధిక బారాలు తగ్గించని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలని సిపిఎం వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు నడిగంటి రత్నమాల ప్రజలను కోరారు. సిపిఎం పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు శివనాగర్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పెరిగిన ధరలను అదుపుచేయని ప్రభుత్వాలకు వ్యతిరేకంగా బుధవారం నిరసన తెలియచేస్తు కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ నిత్యవసర సరుకుల ధరలు డు అదుపు లేకుండా పెరుగుతున్నాయని బియ్యం వంటగ్యాస్ అవసర సరుకుల ధరలు ఆకాశానంటేయని పేదలు మధ్యతరగతి వర్గాలు కొనుక్కొని తినలేని పరిస్థితిలో ఉన్నారని ధరలు తగ్గించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని అన్నారు .సామాన్య ప్రజలు నిత్యవసర వస్తువులను కొనకపోతే కొరివి అమ్మ పోతే అడవిలా ఉందన్నారు. ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం ధరల నియంత్రణ చట్టాన్ని ఎత్తివేసి ముల్గేనక్కపై తాటిపండు చందంగా పేదలపై భారాలు మోపడం అత్యంత దుర్మార్గమైన చర్య అన్నారు. యువతకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఇంటింటా ఒక ఉద్యోగం ఇస్తామని వాగ్దానం చేసిన రాష్ట్ర ప్రభుత్వం దొందు దొందులానే యువతకు ఉద్యోగ కల్పనలో చిత్తశుద్ధి లేని దొందు దొందేనని అన్నారు. ఒక ప్రక్క చేద్దామంటే పని లేక తిందామంటే తిండి లేక జనం అల్లాడుతున్నారని గ్రామీణ ప్రాంతాలలో నేడు కొంతమేరకు ఉపాధి దొరుకుతుంది అంటే అది వామపక్షాల కృషి వల్లే ఉపాధి హామీ చట్టం లభించిందన్నారు ఉపాధి హామీ చట్టంలో గత సంవత్సరం కంటే నిధులు తగ్గించడం వల్ల నెలకు పది రోజులు కూడా పని దొరకడం లేదన్నారు కనుకనే దేశంలో 51 శాతం మంది మహిళలు రక్తహీనతకు గురవుతున్నారని అ న్నారు. ఇటీవల భారతదేశం ప్రపంచంలోనే 121 దేశాలలో 107 వ స్థానానికి పడిపోయిందన్నారు. అందుకే భారతదేశ మ్ ప్రమాదంలో ఉందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ప్రజల పక్షాన విధాన నిర్ణయాలు చేసే మంచి పాలకులను ఎన్నుకోవాలని కోరారు. ఈ ధరల నిరసన కార్యక్రమలో సుతారి సారంగపాణి, ఠాకూర్, భవాని, అనూష, సరోజన ,విజయ, వేణు, మల్లక్క సుజాత తదితరులు పాల్గొన్నారు.

8న నిరసనలు జయప్రదం చేయండి : సీపీఐ



నవతెలంగాణ-నర్సంపేట

అధిక ధరలకు వ్యతిరేకంగా ఈ నెల 8న చేపట్టనున్న నిరసనలను జయప్ర దం చేయాలని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి కోరారు. గురువారం మాధన్నపేట రోడ్డులోని సీపీఐ కాలనీలో నిర్వహించిన సమావేశంలో రాజు మా ట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిత్యవసర ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలపై జీఎస్‌టీ పేటిర భారాలు మోపి దోపిడి చేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు అప్పనంగా ప్రభుత్వ రంగ సంస్థ లను అప్పగిస్తుందన్నారు. వంట నూనెలు, పప్పులు, అల్లం, ఎల్లిగడ్డ, ఉల్లిగడ్డ వం టి నిత్యవసర ధరలు ఆకాశనంటుకొని పేద, సామాన్యుడు కొనుగోలు చేయలేని స్థితిలోకి వెళ్లాయని ఆందోళన వ్యక్తం చేశారు. వంట గ్యాస్ ధరలను తగ్గింపు చేస్తు న్నామని చెప్పడం ప్రజలను మోసం చేయడమేన్నారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతి రేక విధానాలకు వ్యతిరేకిస్తూ చేపడుతున్న నిరసనలను ప్రజలు జయప్రదం చే యాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమే ష్, జిల్లా కార్యవర్గ సభ్యులు అక్కపెల్లి రమేష్, నాయకులు గుంపెల్లి మునేశ్వర్, పెళ్లి రమేష్, గడ్డం యాకయ్య, విద్యార్థి, యువజన, మహిళా సమాఖ్య నాయకులు పాలక కవిత, అయితే యాకూబ్, దిడ్డి పార్థసారథి, గడ్డం నాగరాజు, మంజుల , పిట్టల సతీష్, వడ్లకొండ స్వామి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ డివిజనల్ ప్రాంతాల్లోని శాంతి నగర్,కరిమ భాద్ రోడ్, రామాలయం, లక్ష్మి నగర్ లలో స్మార్ట్ సిటీ పనుల నిమిత్తం నేడు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు విద్యుత్ ఉండదని వరంగల్ డీఈ శంకేషి మల్లిఖార్జున్ పేర్కొన్నారు.

మహిళలపై పూలు చల్లి ఉత్సాహపరచిన మంత్రి



నవతెలంగాణ-సంగెం

మండలంలోని గవిచర్ల గ్రామంలో బుధవారం మహిళా సంఘ భవనాన్ని ప్రారంభించడానికి వచ్చిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు మహిళలు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి వారి దగ్గర పూలు తీసుకొని మహిళలపై చల్లుతూ వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ గ్రూపుకు రూ.20 లక్షల రుణాలు ఒక్కొక్క మహిళా గ్రూపు కు మంజూరు ప్రకటిస్తున్నామని వారితోఉత్సాహంగా చెప్పారు.మహిళలందరూ మంత్రికి జేజేలు పలుకుతూ స్వాగతం పలికారు.

ఎమ్మెల్యే ధర్మారెడ్డి తీరుపై బీసీల ఆగ్రహం

నవతెలంగాణ-నడికూడ

బీసీల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అగ్రకుల సామాజిక వర్గాల వారిని గ్రామానికో దొరను దగ్గర పెట్టుకొని బీసీలకు అన్యాయం చేస్తున్నారని బీసీసంక్షేమ సంఘం నియోజవర్గ ఇంచార్జి ఆముదాలపల్లి మల్లేశంగౌడ్ మండిపడ్డారు. గడిచిన ఈ నాలుగేళ్లలో తమ అధికారాన్ని సొంత లాభాలకు వాడుకొని కోట్లు సంపాదించుకున్నారని ఆరోపించారు. తమఅగ్రకుల వర్గాలవారిని బినామీలుగా పెట్టుకొని కాంట్రాక్టుపనులు చేస్తున్నారని విమర్శించారు. అదేవిధంగా నడికుడ సర్పంచ్ ఊర రవీందర్‌రావుకు నన్ను విమర్శించే స్థాయి లేదన్నారు. నేను సర్పంచ్‌గా ఉన్నా అనే కారణంతోనే మా గ్రామానికి నిధులు ఇవ్వకుండా పక్షాపాత ధోరణి అవలంభించిన మాట వాస్తవం కదా నడికూడ సంపదను ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కాంట్రాక్టు పనులకు దారాదత్తం చేసి నడికూడ ప్రజలను మోసం చేస్తున్నావని అన్నారు .నడికుడలో ఎమ్మెల్యే చేసే కాంట్రాక్టు పనులకు గుమస్తాగా పనిచేస్తూ ఆయన ఇచ్చే కమిషన్లకు అలవాటు పడ్డ నీవు నాకు ఎక్కడ సరికావని అన్నారు. ప్రజల ఆదరాభిమానాలతో గెలిచిన నన్ను అధికార బలంతో అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసిన ఎమ్మెల్యేచల్లా ధర్మారెడ్డి వల్లనే సర్పంచ్ పదవికి రాజీనామా చేసినట్టుగా ఆయన గుర్తు చేశారు. సర్పంచ్ పదవికి రాజీనామా చేశానుకానీ, నేను ప్రజాక్షేత్రంలోనే ఉన్నానన్నారు. పరకాల నియోజకవ ర్గంలో ఎక్కడ చూసినా బీసీ ప్రజాప్రతినిధులపై తన అధికారాన్ని చూపిస్తూ అణగదొక్కుతున్నారని ఆరోపించారు.

ఓపక్క దళితులను చిన్నచూపు చూస్తూ వారిపై అనుచిత వాక్యాలు చేస్తున్నారని, మరోపక్క బీసీలను అనగదొక్కుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఈసారి ఓటమి తప్పదని హెచ్చరించారు. అదేవిధంగా బీసీల సంక్షేమానికి పాటుపడుతున్న నన్ను విమర్శించిన అగ్రవర్ణాలకు చెందిన సర్పంచ్ రవీందర్‌రావుతో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి బహిరంగంగా క్షమాపణలు చెప్పించాలని అన్నారు. లేనట్లయితే బీసీలంతా ఏకమై ధర్నా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

పర్వతగిరిలో మేరా దేశ్ మేరా మట్టి కార్యక్రమం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లో బుధవారం ఆజాది కా అమృత్ కార్యక్రమం లో భాగంగా మేరా దేశ్ మేరా మట్టి(నా దేశం నా మట్టి) అనే కార్యక్రమాన్ని వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండల బిజేపి అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి నుండి స్వచ్చమైన మట్టిని సేకరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కుడికాల శ్రీధర్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినోద్, ప్రధాన కార్యదర్శి భోగ సుధాకర్, ఉపాధ్యక్షులు చీమల చంద్రయ్య, శ్రావణ్, రాజారాం, మురళి, రవి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు ఈ అవార్డు

నవతెలంగాణ-పర్వతగిరి

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పర్వతగిరి మండల ఉపాధ్యాయుడు పాక శ్రీనివాస్ జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నట్లు బుధవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. గత 25 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ వృత్తిలో ఉండి మొత్య తండా, రావూరు, కల్లెడ, పర్వతగిరి వివిధ పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిరినందుకుగాను వారి సేవలను గుర్తించి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, వరంగల్ ఎమ్మెల్యే నరేందర్‌ల చేతుల మీదుగా అవార్డును అందుకోవడం జరిగిందని శ్రీనివాస్ తెలిపారు.

ఘనంగా ఆరూరి విశాల్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా వరంగల్ జిల్లా ఇంచార్జ్, ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ చైర్మన్, యువ నాయకుడు ఆరూరి విశాల్ జన్మదిన వేడుకలను బుధవారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ , ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ వద్ద యంగ్ స్టార్ యూత్, గణిపాక శివల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆరూరి విశాల్ ముఖ్యఅతిథిగా హాజరై కేక్‌కట్ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గండ్రతి భాస్కర్, జన్ను అనిల్ ఎన్టీఆర్ నగర్ శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్, పిట్ట నగేష్, అంకెశ్వరపు సతీష్, చెరుకు హరిబాబు యూత్ అధ్యక్షుడు కస్తూరి భరత్, ప్రతినిధులు కొమ్ము శ్రీకాంత్, కొమ్ము వినయ్, బొజ్జ కిరణ్, డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, జిల్లా నాయకుడు గండ్రతి భాస్కర్, యూత్ ప్రతినిధులు సాత్పాటి సంతోష్, కొత్తపల్లి సునీల్, రఫీ, ఆజం, మహబూబ్, పోతురాజు రాకేష్, చిదిరాళ్ల ముఖేష్, కరుణాకర్, శ్రావణ్, అజయ్, కళ్యాణ్, పైసా మహేష్, కరుణా కర్, రంజిత్, రాకేష్, ప్రశాంత్, ,ఎండి.రఫీక్, రహీమ్ ఖదీర్, ముక్తార్, డానియల్, రమేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : బీఆర్ఎస్ ఉమ్మడి వరంగల్ జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి, అరూరి గట్టు మల్లు ఫౌండేషన్ సెక్రటరీ అరూరి విశాల్ జన్మదిన సందర్భంగా బుధవారం హన్మ కొండ ప్రశాంతి నగర్‌లో పర్వతగిరి వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు,మాజీ వైస్ ఎంపీపీ వల్లందాసు రంగయ్య నాయకులు కరిమిళ్ల దుర్గారావు,బోయినపెల్లి స్వామిరావు, వల్లందాసు చిన్న రంగయ్యలు కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

8 నుండి కేయూ దూరవిద్య డిగ్రీ ఇంటర్నల్ పరీక్షలు

నవతెలంగాణ-గీసుగొండ

కేయూ దూర విద్యలో బీఏ, బీకాం, బీయస్సీ, బీబీఏ దూరవిద్య డిగ్రీ ప్రథమ సంవత్సరం ఇంటర్నల్ పరీక్షలు ఈనెల 8న ఐహెచ్‌సీ మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం 9న ఎన్విరాన్ మెంటల్ స్టడీస్ మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు, తృతీయ సంవత్సరం 10న సైన్స్ సివిలిజేషన్ మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఉంటాయని ధర్మారం లోని ఎస్ఎస్ డిగ్రీ కళాశాల కే యూ దూర విద్యా కేంద్రం కో ఆర్డినేటర్ కొక్కొండ శ్రీకాంత్ తెలిపారు.

ఘనంగా బోనాల పండుగ వేడుకలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో బోనాల పండుగ సందర్భంగా బుధవారం పర్వతగిరి సర్పంచ్ చింతపట్ల మాలతి బోనం ఎత్తి అమ్మవారికి బోనం సమర్పించారు. అలాగే మండలం లోని చింత నెక్కొండ లో బోనాల పండుగ వేడుకలు కనులపండుగగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని నడుస్తూ, డప్పు చప్పుళ్లతో నత్యాలు చేస్తూ అమ్మవారి ప్రాంగణానికి చేరుకుని బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం వారు మాట్లాడారు. తెలంగాణ లో అత్యంత వైభవంగా జరుపుకుంటారనీ,ప్రపంచ దేశాలలోకూడా ఈ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నారని అన్నారు.

చిన్ననాటి మిత్రుల ఆర్థిక చేయూత

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన మల్లదెళ్ళి చార్లెస్‌తో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు బుధవారం ఆయన చిత్రపటానికి పూలమాలవేసి వారి ప్రగాఢ సానుభూతి తెలిపి 2 క్వింటాళ్ల బియ్యం, రూ.20వేలనగదు ఆర్థిక సహాయంగా అందజేసి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గురిజాల తిరుపతి, రుషగాని శంకర్ రావు, కుసుమ పట్టాభి రామయ్య, మేకల చిరంజీవి, మేకల ముగ్గేందర్, ఎండి పాషా, చౌళ్ల వెంకటేష్, పీర్యాల శ్యాం రావు, జన్నారపు శంకరీ, మేకల నుమాన్, చుక్క మహేందర్, పూరెళ్ల రమేష్, తిరుపతి, జన్నారపు రఘుపతి, చుక్క విజేందర్, మోరె పూర్ణచందర్, మోరె తిరుపతి, రామారావు, మారబోయిన పవన్, మేకల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

గద్దర్ సంస్మరణ సభను విజయవంతం చేయండి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రజా ఉద్యమ యుద్ధ నౌక గద్దర్ భౌతికంగా మన మధ్య లేకపోయినా సూర్యచంద్రులు ఉన్నంత వరకు ప్రజల గొంతుకలలో గద్దర్ పాట బతికే ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఎఐటియుసి, తెలంగాణ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు దామెర కృష్ణ అధ్యక్షతన బుధవారం గద్దర్ సంస్కరణ సభ కరపత్రాన్ని వరంగల్ లోని శివనగర్ తమ్మెర భవన్ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గద్దర్ త్యాగం మహెూన్నతమైనదనీ అనేక ప్రజా పోరాటాలు చేసిన గద్దర్ మన మధ్య లేకపోయినా తను పాడిన పాట తొలి, దశ మలిదశ ఉద్యమంలో నీ పాటనై వస్తున్నానమ్మ అంటూ తన కాలి గజ్జలతో గల్లు గల్లున ఆడుకుంటూ పల్లె పల్లె చుట్టినాడనీ ఆ పాట ప్రజల గొంతుకలో ఎప్పుడు బ్రతికే ఉంటుందని అన్నారు. పాలపిట్ట మట్టి పాటలతో సీమాంధ్ర దోపిడీని ప్రశ్నించాడనీ, గద్దర్ మరణం తీరని లోటని ఆయన భౌతికంగా మన మధ్యన లేకున్నా ఆయన పాటలతో ఉద్యమానికి ఊపిరిలు ఊదుతూనే ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి, సహకార దర్శి బాష్మియా, పనస ప్రసాద్, ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా నిర్మాణ బాధ్యతలు గన్నారం రమేష్, దండు లక్ష్మణ్ తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా అధ్యక్షులు దామెర కృష్ణ, బోళ్ల వసంత, కుంట శాంతి, లక్ష్మి శారద ,సరోజన, మంజుల, నాలిక రజిత, నవ్య,ఎల్లమ్మ నిహారిక ,రవళి, సరోజన ,బిక్షపతి ,ఆరోగ్యం , జన్ను రాజు, లలిత, స్వప్న ఇంకా తదితరులు పాల్గొన్నారు.

సేవ, క్రమశిక్షణతోనే గుర్తింపు

నవతెలంగాణ-మట్టెవాడ

క్రమశిక్షణతో కూడిన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజ హితం కోసం సమాజ సేవలో తరిస్తూ సేవ క్రమశిక్షణతో గుర్తింపు తెచ్చుకునే వారే ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు అని ఏవివి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాజీ సీనియర్ మోస్ట్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ భుజంగ రెడ్డి అన్నారు. ఏ వి వి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూతన వాలంటీర్లకు ఎన్ఎస్ఎస్ పై అవగాహన సదస్సును బుధవారం కళాశాలలో నిర్వహించరూ. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఈ యాంత్రిక జీవితంలో విద్యార్థులకు సేవతో సమాజంతో మమేకం చేసే ఒక గొప్ప ప్రయత్నమే ఎన్ఎస్ఎస్ అని ఇది మహాత్మాగాంధీ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు సేవ చేయడం ద్వారా అక్కడున్న సమస్యలపై అవగాహన కలిగించి ,సమస్యల పరిష్కారంలో పాలుపంచుకోవడం తద్వారా యువత వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడం జరుగుతుందని అన్నారు.

కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజ సేవ, స్వీయ క్రమశిక్షణతోనే విద్యార్థి వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందని సేవ చేసే భాగ్యము విద్యార్థి దశ నుండే కలిగే అవకాశం ఎన్ఎస్ఎస్ ద్వారా లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు సంజీవ, బి.గోపి, అధ్యాపకులు డాక్టర్ ఎస్ అనిత, డాక్టర్ శ్రీధర్ వాలంటీర్లు సీనియర్ వాలంటీర్లు పాల్గొన్నారు.

సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని దౌలత్ నగర్ పాత ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఉన్న టేకు చెట్లను అక్రమంగా నరికి తన అవసరాల నిమిత్తం వాడుకున్న సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లుపై చర్యలు తీసుకోవాలని బిజెపి మండల ఉపాధ్యక్షులు చీమల చంద్రయ్య స్థానిక పంచాయతీకార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అప్పయ్య తదితరులు ఉన్నారు.

మానవతను చాటుకున్న ఎస్ఐ మాధవ్

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో మంగళవారం రోజు కురిసిన వర్షానికి నర్సంపేట నుండి కొత్తగూడ వెళ్లే ప్రధాన రహదారి చిలకమ్మ నగర్ గ్రామ సమీపంలో చెట్టు రహదారికి అడ్డుగా కూలిపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. గమనించిన స్థానిక ఎస్సై మాధవ్‌గౌడ్ జెసిబి సహాయంతో చెట్టును తొలగించారు. అనంతరం రహదారి గుంతల మయంగా, ప్రయాణికులకు రహదారి ప్రమాదకరంగా ఉండడంతో ట్రాక్టర్ సహాయంతో రోడ్డుపై మొరం పోసి మరమ్మత్తులు చేయించారు. ఎస్సై మానవతా దక్పథానికి ప్రయాణికులు, ప్రజలు అభినందించారు.



షైన్ స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ హంటర్‌రోడ్లోని షైన్ స్కూల్లోఘనంగా శ్రీ కష్టాష్టమీ వేడుకలు షైన్ గ్రూప్ చైర్మన్ కుమార్‌యాదవ్, ప్రిన్సిపాల్ విశాల్ ఆధ్వర్యంలో ఆ పాఠశాల పిల్లలతో గోపికమ్మలు కృష్ణుడి వేషాలతో అట పాటలతో నిర్వహించారు. కష్ణిడి వేషధారణలోని 3 వతరగతి విద్యార్థి సదిరం విన్నర్ చూపరులను ఆకర్శించారు. షైన్ గ్రూప్ చైర్మన్ కుమార్ యాదవ్, ప్రిన్సిపల్ విశాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం జరపడం వల్ల పిల్లలకు మన సంప్రదాయ పద్ధతులు తెలుస్తాయని తెలిపారు. విద్యార్థులకు సంస్కతి సాంప్రదాయ విలువలతో కూడిన విద్య అందిచడంతోపాటు అన్నిరంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించడమే లక్ష్యంగా షైన్ గ్రూప్ విద్యాసంస్థ పనిచేస్తుందని తెలిపారు. కృష్ణ జన్మాష్టమిని లేదా జ న్మాష్టమి లేదా గోకులాష్టమి లేదా అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారన్నారు. కా ర్యక్రమంలో విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



సదిరం విన్నర్

శ్రీ రత్నలో ఘనంగా వేడుకలు

సంగెం :మొంద్రాయిలోని శ్రీరత్న పాఠశాలలో శ్రీకష్ణ జయంతి వేడుకలు శ్రీ కష్ణాష్టమి రోజైనా బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకష్ణుని వేషధారణలో విద్యార్థినిలు గోపికల వేషధారణలో పాఠశాల ఆవరణలో ఉట్టిని కొడుతూ సందడి చేస్తూ, ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మచ్చిక వెంకటేశ్వర్లు విద్యార్థుల కోసమై ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వనజలు, ఉపాధ్యాయునిలు మంజుల, స్రవంతి, సునీత, అనిత, ఉమా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
హనుమకొండ
గురువారం || సెప్టెంబర్ 07, 2023 || www.navatelangana.com

న్యూ లయోలా హైస్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

న్యూ లయోలా హై స్కూల్ కుమార్ పల్లి మార్కెట్ హనంకొండ నందు కృ ష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కృష్ణుడు, రాధ, గోపిక, బలరాము డు, యశోద, కంసుడు, ధర్మరాజు, భీము డు, అర్జునుడు , నకాలసహదేవుడు వివి ధ వేషధారణలో ఆకట్టుకున్నారు ఉట్టి కొట్టే కార్యక్రమంలో కూడా విద్యార్థులంద రూ ఆసక్తిగా పాల్గొన్నారు ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి క్రాంతి కుమార్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన బాసాని రాజమణి, బత్తుల రమేష్ అనారో గ్యాలతో బాధపడుతూ ఇటీవల మరణించారు. బుధవారం బాధిత కుటుంబాలను ఎంపీటీసీ ధైనంపల్లి జమున, ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్ సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఒక్కొక్క కుటుంబానికి క్వింటా ల్ బియ్యం అందజేశారు. వారి వెంట నాయకులు మారపల్లి మోహన్, బత్తుల కా ర్తీక్, గట్టుశ్రీనివాస్, తల్లసాయి, అనిల్, పాపయ్య, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం నిరసన



నవతెలంగాణ-దామెర

దేశంలో బీజేపీ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదల తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ మాత్రం ధరలబారని పెంచుతూ పోతున్నాయని 2014 సంవత్సరం నుంచి ఇప్పటివరకు రెండువందలశాతం ధరలు పెరిగాయని వాటిని ఎందుకు అదుపు చేయడం లేదని ప్రశ్నించారు. పెట్రోలు డీజిల్ పప్పులు నూనెలు బియ్యం ధరలు పెరుగుదల ఆకాశాన్ని అంటుతున్నాయని పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను అదుపు లేకుండా పోయిందని అన్నారు. ఎనిమిది వందల రూపాయల గ్యాస్ ధరలు పెంచి 200 రూపాయలు తగ్గించి ప్రజలకు మేలు చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని దేశంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు లేక అనేక ఇబ్బందులు పడుతుంటే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నమ్మ పలికిన బిజెపి ప్రభుత్వం ఇవ్వలేకపోతుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ ఉద్యోగాలు లేకుండా కుట్ర పన్నుతున్నదని విమర్శించారు. అతనికంటే ఘనుడు ఆచంట మల్లన్న అనే విధంగా రాష్ట్రంలోని బిఆర్ఎస్ పరిపాలన ఉందని విద్యుత్ బస్ చార్జీలు రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపడం లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు.

సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు నిరుద్యోగ భతి డబుల్ బెడ్రూంలు అని చెప్పి వాటిఊసే లేకుండా చేశారు. బిజెపి బీఆర్ఎస్ ను ఓడిస్తేనే యువతకు ఉద్యోగాలు వస్తాయని రానున్న ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక బిజెపి, బిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొగ్గల తిరుపతి, సిపిఎం నాయకులు గోవిందు ప్రతాప్, జి.రవికుమార్, దండు సారంగ పాణి,నల్లసూర్యనారాయణ, జి.కవిత, జి ప్రభాకర్,సుభాష్, రాజులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

హనుమకొండ : గత ఎన్నికల్లో అధికారంలోకి రావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఎం హన్మకొండ జిల్లా కమిటీ సభ్యులు, సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం గ్రేటర్ వరంగల్ 31 వ డివిజన్ జ్యోతిరావు పూలేనగర్‌లో ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర సరుకుల ధరలను పెంచుతూ పేద ప్రజలపై అధికంగా భారాలు మోపుతూ ప్రజలను మోసం చేశాయని ఆరోపించారు. అధికారంలోకి రావడానికి ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలం చెందాయని దశ సంపదనంత కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తూ, పేదల పొట్ట కొడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పేద వాని పొట్టకొట్టి ఉన్నవాని కడుపు నింపుతున్నారని అన్నారు. రాష్ట్రంలోను, దేశంలోను పెరుగుతున్న నిరుద్యోగం, విద్యుత్ చార్జీల పెంపు, అధిక ధరలను పెంచుతూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రధానంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్ముతూ ఉన్న ఉద్యోగాలను కూడ ఊడకొడుతుందని ఎద్దేవా చేశారు.

నోట్ల రద్దుచేసి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి ప్రతి ఒక్కరి అకౌంట్లో లక్షల రూపాయలు వేస్తామని మోసం చేశాడని అన్నారు. మళ్లీ ఈసారి కూడా మతం పేరుతో చిచ్చు పెట్టి అధికారంలోకి రావడానికి కుటిల పయత్నాలు చేస్తున్నారని అన్నారు.రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దూడపాక రాజేందర్, నోముల కిషోర్, కంచర్ల కుమరస్వామి, అలకుంట్ల మల్లయ్య, పల్లకొండ శ్రీకాంత్, సాంబరాజు శ్వేతా, పోట్లపెల్లి రాజు, రమేష్, సంపత్, దుర్గ, కావ్య శ్రీ, స్రవంతి, రాజియా, సుకర్ణ, తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

కాజీపేట : కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి ప్రజలందరూ ఏకం కావాలని సిపిఎం మండల నాయకులు తొట్టె మల్లేశం అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు కాజీపేట లేబర్ అడ్డ, బాబుజి నగర్ చేపల మార్కెట్, మడికొండ లేబర్ అడ్డ, మడికొండ చౌరస్తా లో నాయకులు బుధవారం పర్యటించి కరపత్రాలు పంచి నిరసన కార్యక్రమాలు నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల నాయకులు తోట్టే మల్లేశం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అధిక ధరలు, నిరుద్యోగం, ఉపాధి కుదింపు వ్యతిరేకంగా సెంబర్ 1 నుండి 7 వరకు కేంద్ర కమిటీ ఇచ్చిన నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర సరుకుల ధరలు పెంచుతూ, ఉద్యోగ నియామకాలు జరపకుండా, ఉపాధి పథకానికి కేటాయింపులు కుదింపు, మత ఘర్షణలు రేపుతు దేశాన్ని అతలాకుతనం చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే రానున్న రోజులలో ప్రజా పోరాటాలతో తిప్పికొడతామని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం అశోక్, సీనియర్ నాయకులు వరుసు రాజు, ప్రజా సంఘాల నాయకులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు దెబ్బతీస్తున్న ప్రభుత్వాలు

కమలాపూర్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తూ కార్పోరేట్లకు లాభాలు కట్టబెడుతున్నారని కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజుల రాములు అన్నారు. బుధవారం మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కార్మికుల సంఘం ఆధ్వర్యంలో అధిక ధరలను తగ్గించాలని కోరుతూ వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి అవకాశాలను దెబ్బతీస్తూ కార్పొరేటర్లకు లాభాలు కట్టబెడుతున్నారని విమర్శించారు. పన్నులభారాన్ని పేదలపై పెద్దవిత్తువ పెంచారు. పరోక్ష పన్నులు అనగా జీవించి, నిత్యావసర సరుకులపై పన్నులు వేస్తున్నారు. దీని ద్వారా కేంద్ర ప్రభుత్వానికి 20022-23లో రూ. 10. 116 లక్షల కోట్ల ఆదాయం రాగా, 2023-24కు రూ.211.30 లక్షల కోట్లకు పెరిగింది. పరోక్ష పన్నులు 39 శాతం నుండి 42.74 శాతానికి పెంచారు. ధనికులపై వేసే ప్రత్యక్ష పన్నులు మాత్రం ఇతర దేశాలలో 35శాతం ఉండగా మన దేశంలో 25-28శాతం మాత్రమే విధిస్తున్నారు. ఇది ప్రత్యక్షంగా కార్పోరేట్లకు లాభాలు కుట్టబెట్టడమే. అంతేకాక ఉపాధి కల్పించే ప్రభుత్వరంగ సంస్థలను తక్కువ ధరలకు కార్పోరేట్లకు అమ్మేసి లక్షల కోట్లు ఖజానాలో వేసుకుంటున్నారని మండిపడ్డారు. 2006 అటవీహక్కుల చట్టం ప్రకారం 11. 5 లక్షల ఎకరాలకు హక్కుపత్రాలు ఇస్తామని, కేవలం 4లక్షల ఎకరాలకు మాత్రమే ఇచ్చారు. దళితులు, గిరిజనులకు 3ఎకరాల భూమి ఇవ్వలేదు. కార్మికులకు కనీస వేతనాలు సవరించలేదు. రాష్ట్రంలో 16లక్షల మంది కౌలురైతులకు 2011 చట్టం ప్రకారం రుణార్హత కార్డులు ఇచ్చి.నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.3016ల నిరుద్యోగభతిని తుంగలో తొక్కా రని అన్నారు.అందువల్ల పేదలు, సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితుల నేపథ్యంలో తక్షణమే క్రింది కోర్కెలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాము. నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలి. మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టపరిచి, బ్లాక్ మార్కెట్ను అరికట్టాలి. పేదలపై వేసిన పన్నుల భారాన్ని పూర్తిగా తగ్గించాలి. కార్పోరేట్ సంస్థలపై ఆదా యపు పన్నును 50శాతానికి పెంచాలి. ఉపాధిహామీ పనులకు కేటాయింపులను 3 రెట్లు పెంచాలి. ప్రభుత్వ విద్య, వైద్య సౌకర్యాలను పటిష్టపర్చాలి. పేదలందరికీ పక్కా ఇండ్లు, గుడిసెవాసులకు పట్టాలు ఇవ్వాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలి. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్మిక సంఘం మండల నాయకులు లతా, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమ్మయ్య నగర్‌లో....

ఎన్‌జీవోస్ కాలనీ : సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కమిటీ



ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కేంద్ర రాష్ట్ర కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా సెప్టెంబర్ 1 నుండి 7 వరకు జరగబోయే నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున 57వ డివిజన్ సమ్మయ్య నగర్ ఏరియాలో నిరుద్యోగ భతి అందించాలని పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేయాలని ఉపాధి హామీ పథకానికి కేటాయించవలసిన నిధులు తక్కువగా కేటాయించడం ఉపాధి హామీ పథకాన్ని తీసేయడానికి కుట్ర పన్నుతున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టినారు ఈ కార్యక్రమంలో సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కార్యదర్శి వాంకుడోత్ వీరన్న ఏరియా శాఖ కార్యదర్శులు ఎం ఉమా ఎస్ మురళీధర్ రాధిక సమ్మయ్య నగర్ ఏరియా సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జవహర్ కాలనీలో...

సిపిఎం పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 56వ డివిజన్ జవహర్ కాలనీలో బుధవారం రోజున పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలని మనదేశంలో 65% మంది యువతకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల లో భాగంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హెూదా కల్పించాలని నిజామాబాదులో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని చేనేత పై జిఎస్టి తొలగింపు వంటివి హామీలను అమలు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టినారు ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్ దీప మండల కమిటీ సభ్యులు ఎన్టీఆర్ శాఖ కార్యదర్శిలు ఈ భాగ్యలక్ష్మి డీజే లాలు జోహార్ కాలనీ ఏరియా ప్రజలు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ కాలనీలో...

సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా 2023 సెప్టెంబర్ 1 నుండి 7 వరకు జరిగే నిరసనలు భాగంగా బుధవారం రోజున 56వ డివిజన్ టీఎన్జీఎస్ కాలనీలో అత్యధిక ధరలు తగ్గించాలని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనీ బిజెపి ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధర రూ 800 పెంచి రూ 200 తగ్గించి గొప్పగా చాటింగ్ చేసుకుంటున్నారు కానీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎల్.దీప ఏరియా శాఖ కార్యదర్శులు రాచమల్ల వెంకటేష్ రవీంద్ర చారి మంజుల టీఎన్జీవోస్ కాలనీ ప్రజలు పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

గోపాలపురం జీపీలో...

సీపీఎం హనుమకొండ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఎం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం 56వ డివిజన్ గోపాలపురం గ్రామపంచాయతీ ముందు నిత్యావసర సరుకులధరలు తగ్గించాలనీ, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేయాలని, బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో బయ్యారంకు ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వాలని నిరసన కార్యక్రమం చేపట్టినారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు వల్లపు రాజు, ఎన్టీఆర్ ఏరియా శాఖ కార్యదర్శి సుధాకర్, కవిత, విజయ, సౌందర్య, సుదర్శన్, సుజాత, గోపాలపురం ఏరియా ప్రజలు పాల్గొన్నారు.

వడ్డెపల్లి ఏరియాలో....

సిపిఎం హనుమకొండ పశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వడ్డేపల్లి ఏరియాలో నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని నిరుద్యోగ భతి అమలు చేయాలని పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం అమలు చేయాలని బిజెపి ప్రభుత్వం ఇచ్చిన హామీ లలో భాగంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక కోటి 50 లక్షల ఉద్యోగాలను తీసివేయడం జరిగింది అన్నారు మనదేశంలో బిజెపి ని షేధించాలని బుధవారం రోజున వడ్డేపల్లి లో నిరసన కార్యక్రమం చేపట్టినారు ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జయశ్రీ శాఖా కార్యదర్శులు ఎస్ రజిత,











గణేష్ వడ్డపెల్లి ఏరియా సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

రాంనగర్ ఏరియాలో...

సిపిఎంపశ్చిమ మండల కమిటీ ఆధ్వర్యంలో రాంనగర్ ఏరియా శాఖ కమిటీలు బుధవారంకేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మనదేశంలో 65శాతం మంది యువత ఉంది అని డిగ్రీలు చదివిన నిరుద్యోగులందరికీ నిరుద్యోగ భృతి అమలు చేయాలని, ములుగు జిల్లాలో గిరిజన యూనివర్సిటీ ఇస్తామన్న హామీ ఇంకా మొదలగు హామీలను అమలు చేయాలని నిరసన కార్యక్రమం చేపట్టినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యులు టి ఉప్పలయ్య, శాఖ కార్యదర్శి యం రమాదేవి, ఎండి హసీనా, జి సంపూర్ణ రామ్ నగర్ ఏరియా కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొని నిరసన తెలిపారు.

పోషకాహార ఆవశ్యకతను తెలుసుకోవాలి

నవతెలంగాణ- భీమదేవరపల్లి

అంగన్వాడీ టీచర్లు ఆయాలు పోషకాహార ఆవశ్యకతను తెలుసుకోవాలని భీమ దేవరపల్లి సిడిపిఓ స్వరూప అన్నారు మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో సెప్టెంబర్ పోషణ మాస ఉత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం బుధవారం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు తల్లిపాలు అనుబంధ పోషకాహారం చదువు లా పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత టీచర్లపై ఉన్నదన్నారు చిరుధాన్యాల వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు అంగన్వాడి ఆవరణలో నీటి సంరక్షణ నిర్వాణ చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుశీల అనితా దేవి అంగన్వాడి టీచర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఈనెల 18 నుండి 22 వరకు జరిగే ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో ఈనెల 20, 21 తేదీలలో జరిగే చలో ఢిల్లీ ధర్నా కార్యక్రమం కరపత్రాలను బుధవారం హనుమకొండలో రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల నాగేందర్ మాదిగ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ ఎబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. ఎస్సి ఏ బి సి డి వర్గీకరణతోనే ఎస్సీ జాబితాలోని అన్ని కులాలకు సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం రాష్ట్ర కార్యదర్శి సుక్క అశోక్, రాష్ట్ర కోశాధికారి మాంకాల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గూడూరు కరుణాకర్, పెండేల సుమన్ , బాలకష్ణ, ఉపేందర్, రమేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గండ్ర దంపతుల ఫ్లెక్సీకి పాలాభిషేకం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామం నుండి మూలతాళ్ల మీదుగా పరకాల పట్టణానికి వెళ్లడానికి బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన గండ్ర దంపతులకు కొప్పుల గ్రామస్తులు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. కొప్పుల గ్రామపంచాయతీ కార్యాలయం ముందు స్థానిక సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి గండ్ర దంపతుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణంతో 12 గ్రామాల ప్రజలకు, రైతులకు ఎంతో సౌకర్యం ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మేకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తోట కుమారస్వామి, నాయకులు సామల మధుసూదన్, ఉప సర్పంచ్ అట్ల తిరుపతి, నాయకులు సుధాకర్, భద్రయ్య, ఆదిరెడ్డి, రాజయ్య, వెంకన్న, భాస్కర్, సమ్మయ్య, కొమురెల్లి పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలివ్వాలి

చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కే.లింగయ్య



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాష్ట్ర ప్రభుత్వం 15 బీసీ కులాలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఇస్తామని చెప్పి కొద్ది మందికి ఇచ్చి మిగతా వారికి ఇవ్వకుండా మోసం చేసిందని వెంటనే బీసీ లోన్ కు దరఖాస్తు చేసుకున్న వారందరికీ ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున లోను మంజూరు చేయాలనిచేతి వత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కే లింగయ్య ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.చేతి వత్తిదారుల జిల్లా సమన్వయ కమిటీ సమావేశం రజక సంఘం జిల్లా కార్యదర్శి కంచర్ల కుమారస్వామి అధ్యక్షతన రాంనగర్ లో బుధవారం జరిగింది. ఈసమావేశంలో లింగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ వత్తిదారులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు ఇస్తామని చెప్పడంతో జిల్లాలో 7423 మంది దరఖాస్తులు చేసుకున్నారు ఇందులో ప్రభుత్వం కొద్దిమందికి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుందని లింగయ్య అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి దరఖాస్తు చేసుకున్న వాళ్లందరికీ రుణాలు అందజేయాలని లేకుంటే వత్తి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో రజక వత్తి దారులసంఘం జిల్లా కార్యదర్శి కుమారస్వామి కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మెరుగు వీరస్వామి క్షవర వత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ జంపాల రమేష్ వడ్డెర వత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ బొంత కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

స్వీప్ స్విమ్మింగ్ పోటీల్లో భద్రునాయక్ కు ప్రథమస్థానం

నవతెలంగాణ-హన్మకొండ

18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన ఈత పోటీలలో హనుమకొండ మెప్మా ప్రాజెక్టు అధికారి భద్రునాయక్ మొదటిస్థానంలో నిలిచాడు. బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని స్విమ్మింగ్ పూల్‌లో జిల్లా అధికారులకు డిఆర్డిఒ శ్రీనివాస్ కుమార్, స్వీప్ నోడల్ అధికారి హరి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈత పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఓటు నమోదు చేసుకున్న ప్రతి పౌరుడు రాబోయే ఎన్నికలలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ఈతల పోటీలలో గెలిచిన విజేతలకు మెమెంటోలు, కోచ్ లను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో డీపీఓ జగదీశ్వర్, మెప్మా ప్రాజెక్ట్ అధికారి భద్రు నాయక్, కోచ్‌లు నవీన్, నరేందర్, ఏపీడి పుల్లూరు శ్రీనివాస్, డిఆర్డిఎ ఏవో శ్రీనివాస్ రెడ్డి, నాయక్ తహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'ఏకశిల'లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు







నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హన్మకొండ కేయూసీ రోడ్‌లోని ఏకశిల హైస్కూల్‌లో ఆబాల గోపాలాన్ని అలరించే చిన్ని కృష్ణయ్య జన్మదిన వేడుకలు బుధవారం జరిగాయి. ప్రతి సంవత్సరం శ్రావణమాసం కృష్ణపక్షం అష్టమితిథి రోజు వచ్చే ఈ కష్ణాష్టమి వేడుకల్లో విద్యార్థినీ, విద్యార్థులు కష్ణుడు, గోపికల వేషధారణ తో చాలా అందంగా ముస్తాబై వచ్చి, గోకులాన్ని తలపించే విధంగా పాటలు, నత్యాలు చేస్తూ అలరించారు. ముఖ్యంగా 'ఉట్టికొట్టడం కార్యక్రమం ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ వేడు కలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరు పతి రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ రాబోయే తరాలకు భారతీయ సంస్కతీ, సంప్రదాయాలు, వేడుకలు, పర్వదినాలు వారసత్వంగా అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కష్ణుడు ఉపదేశించిన గీతా సారం జీవితానికి సరిపడే విలువలెన్నో అందిస్తుందని పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి ప్రిన్సిపాల్ బేతి శైలజారెడ్డి ఉపాధ్యాయని ఉపాధ్యా యులు స్వప్న, కల్పన, స్వాతి, లిల్లీ, జ్యోతి, సుమలత, వేణుగోపాల స్వామిలు పాల్గొన్నారు.

నవోదయలో....

శాయంపేట : మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాలలో బుధవారం కష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు కష్ణుడు గోపికల వేషధారణతో అందరిని ఆలరించారు. విద్యార్థులు చేసిన నత్యాలు, సాంస్కతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మామిడి అనురాధ, ప్రిన్సిపాల్ మామిడి పద్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏకశిలా ప్రేమ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

దామెర : ఏకశిలాప్రేమ్ పాఠశాలలో కష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు కష్ణుడి వేషధారణ లో విద్యార్థినులు గోపికల వేషధారణలో వచ్చారు. పాఠశాల ప్రిన్సిపాల్ చిదురాల దినేష్ రెడ్డి పాల్గొని ఉట్టిగొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు .అనంతరం కష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మణికుమార్, పాఠశాల ఇంచార్జ్ నవీన్‌ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఏకశిల కాన్సెప్ట్ స్కూల్‌లో శ్రీ కష్ణ జన్మాష్టమి వేడుకలు

హసన్‌పర్తి : రెడ్డికాలనీలోని ఏకశిల కాన్సెప్ట్ స్కూల్‌లో బుధవారం శ్రీ కష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్విహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీ కష్ణ, గోపికల వేషధారణలో ప్రత్యేకంగా అలరించారు. ఈ వేడుకలకు ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వప్నారెడ్డి, ఉపాధ్యాయులు శోభ, పావని, సుమాంజలి, పవన్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో మృతి చెందిన దుక్కిటెద్దు

రూ.80 వేల నష్టం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని బైరాన్‌పల్లికి చెందిన పిడుగు దేవేందర్‌రెడ్డికి సిద్దాపూర్ రెవెన్యూ శివారులో వ్యవసాయ భూమి ఉంది. ఎప్పటిలాగే వ్యవసాయ భూమిలో పని కోసం తన దుక్కిటెద్దులను తీసుకెళ్లాడు. ఈ క్రమంలో వ్యవసాయ భూమిలో మేత మేస్తున్న దుక్కిటెద్దు ఒక్కసారిగా విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందినది. దుక్కిటెద్దు మృతితో రైతు కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపించడం



స్థానికులను కలిచివేసింది. దుక్కిటెద్దు మృతి వల్ల రైతు కుటుంబానికి రూ.80వేల నష్టం వాటిల్లిందని వెంటనే ప్రభుత్వం రైతుకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఎంపీటీసీ జట్టి మంజుల ప్రభుత్వాన్ని కోరింది. రైతుకు జరిగిన నష్టానికి ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందించేందుకు కృషి చేస్తానని సర్పంచ్ కుందూరు సాంబరెడ్డి రైతు కుటుంబానికి హామీ ఇచ్చారు.